1
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
ఆదివారం | సెప్టెంబర్ 17, 2023 | www.navatelangana.com

మట్టి విగ్రహాలతో పర్యావరణాన్ని కాపాడుదాం



- ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్

మట్టి విగ్రహాలను ప్రతిష్టించి పర్యావరణాన్ని కాపాడుకుందామని నల్లగొండ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన జిల్లా కేంద్రంలోని గడియారం సెంటర్లో జిల్లా కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో దివిస్ ల్యాబోటరీస్, వై ఆర్ పి ఫౌండేషన్ సౌజన్యంతో ఉచితంగా మట్టి విగ్రహాలను జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్ చేతుల మీదుగా పంపిణీ చేసి మాట్లాడారు. జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్ మాట్లాడుతూ, పర్యావరణ సంరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. అందులో భాగంగా మట్టి విగ్రహాలనే పూజిద్దాం.. పర్యావరణాన్ని రక్షిద్దాం అన్నారు. ఈ కార్యక్రమంలో నేతి రఘుపతి, యమా దయాకర్, తదితరులు పాల్గొన్నారు

ఓరుగంటి రాములు సేవలు వెలకట్టలేనివి

- హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

భారతీయ జనతా పార్టీకి ఓరుగంటి రాముల చేసిన సేవలు వెనకట్టలేనివని హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ కొనియాడారు. ఓరుగంటి రాములు సంతాప సభ కార్యక్రమాన్ని బిజెపి జిల్లా అధ్యక్షులు కంకణాల శ్రీధర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు పేరాల చంద్రశేఖర్, జి. చింత సాంబమూర్తి, శ్రీనివాస్ గౌడ్, గోలి మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంతాప సభకు హాజరైన మంత్రి, ఎమ్మెల్యే: ఓరుగంటి రాములు సంతాప సభకు విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి, నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఆయన భౌతికంగా దూరం అయినప్పటికీ వారి స్మృతులు ఎప్పటికీ చిరస్మరణీయమని అన్నారు.

ఉచిత విద్య, వైద్యం మేనిఫెస్టోలో పొందుపర్చాలి



- సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు

నవతెలంగాణ-చిట్యాలటౌన్

అభివృద్ధికి సూచికలైన ఉచిత విద్యా ఉచిత వైద్యం అమలు చేస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో ప్రతి పార్టీ పొందుపరచాలని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు డిమాండ్ చేశారు. సంక్షేమ పథకాలను అమలు పరచడంతో పాటు ఈ రెండు అంశాల పట్ల రాజకీయ పక్షాలు దృష్టి సారించాలన్నారు. చిట్యాలలో స్థానిక మేకల లింగయ్య స్మారక భవనంలో శనివారం విలేకరులతో మాట్లాడారు. అలాగే చిట్యాల అభివృద్ధి విషయంలో పాలక పక్షం చిన్న చూపు చూస్తోందని అన్నారు. సరైన వైద్య సౌకర్యం లభించక పేదలు ఇబ్బంది పడుతున్నందున స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏరియా ఆస్పత్రిగా అభివృద్ధి పరచాలన్నారు. చిట్యాల కూడలిలో జరిగే రోడ్డు ప్రమాదాలకు ప్రభుత్వ యంత్రాంగమే పూర్తి బాధ్యత వహించాలన్నారు. శాశ్వత ప్రాతిపదికన కూడలిలో ట్రాఫిక్ నియంత్రణకు కానిస్టేబుల్స్ ను నియమించాలని డిమాండ్ చేశారు. రెండు పడక గదుల ఇండ్ల నిర్మాణం పూర్తి అయినప్పటికీ వాటిని పేదలకు పంచడంలో తస్తరం చేయడం తగదని అన్నారు. జూనియర్ కళాశాలకు అనుమతులు తీసుకు వచ్చినప్పటికీ ఇప్పటివరకు ఏర్పాటు చేయకపోవడం పట్ల సీతారాములు విస్మయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నాగేష్ ,జిట్ట సరోజన, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు నారబోయిన శ్రీనివాసులు, సిపిఎం పట్టణ నాయకులు శీల రాజయ్య, ఐతరాజు నరసింహ తదితరులు పాల్గొన్నారు.

తాడో పేడో తేల్చుకోవాలి



పోరాడితేనే సమస్యల పరిష్కారం
నాటకలతోనే ప్రజలకు మోసం చేస్తున్న ప్రభుత్వం
మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ

భయపడొద్దు..ఆందోళన చెందొద్దు... పోరాడితేనే సమస్యలు పరిష్కారం అవుతాయి. తాడోపేడో తేల్చుకునేంతవరకు సమ్మెను కొనసాగించాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి కోరారు. సమస్యలు పరిష్కరించాలని అంగన్వాడీలు చేపట్టిన నిరవధిక సమ్మె శనివారం ఆరో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడుతూ ఓట్లు వేసుకొని గద్దెనెక్కిన ప్రభుత్వాలు ప్రజాప్రతినిధులు అధికారం ఉందని అహంకారంతో ప్రజలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపించారు. అంగన్వాడీలను నాటకాలు చేయొద్దని ఎమ్మెల్యే వ్యాఖ్యానించడం సరైంది కాదన్నారు. తెలంగాణ కోసం కెసిఆర్ ఆనాడు చేసిన ఉద్యమం కూడా నాటకమేనేనని ప్రశ్నించారు. ప్రజల ఓట్లతో గద్దెనెక్కిన తర్వాత ప్రభుత్వాలు ప్రజాప్రతినిధులు ప్రజలతో నాటకాలు ఆడుతున్నారని విమర్శించారు. ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలు వారికే వర్తిస్తాయని చెప్పారు. అంగన్వాడీల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర జాతీయ నాయకత్వం కృషి చేస్తుందని తెలిపారు. అంగన్వాడీల న్యాయమైన డిమాండ్ ను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు అంగన్వాడీలను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం 26వేలు ఇవ్వాలని, పీఎఫ్ ఈఎస్ఐ ఉద్యోగ భద్రత కల్పించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచాలని డిమాండ్ చేశారు. హక్కులు సాధించుకునేంతవరకు పోరాటాలు చేయాలని దానికి తమ మద్దతు పూర్తిగా ఉంటుందని చెప్పారు అంగన్వాడీలు అధైర్య పడకుండా బలమైన ఉద్యమాలు చేసి సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. అదేవిధంగా టీఎస్ యుటిఎఫ్ నాయకులు నాగమణి ,మధుసూదన్, రిటైర్డ్ ఉద్యోగులు రామయ్య మద్దతు తెలిపారు. అంత ముందు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నుండి రాజీవ్ చౌక్ మీదుగా ఆర్డీవో కార్యాలయం వరకు అంగన్వాడీలు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి జిల్లా నాయకులు తిరుపతి రామ్మూర్తి, దయానంద్, సిపిఐ జిల్లా నాయకులు బంటు ,వెంకటేశ్వర్లు, ఎండి సయ్యిద్, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు బొందు పార్వతి, మల్లేశ్వరి, నిర్మల, ప్రమీల, వజ్రమ్మ అరుణ, రాధభాయ్, సైదమ్మ, కవిత, లక్ష్మీ నాగమణి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులే

- మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-వేములపల్లి



వేములపల్లి

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులేనని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని రావులపట్ట గ్రామంలో వీరతెలంగాణ రైతంగ సాయుధ పోరాట వారోత్సవాల్లో పాల్గొన్నారు. సందర్భంగా గ్రామంలో కోలాటాలతో, డబ్బులతో ర్యాలీ నిర్వహించి జెండా ఆవిష్కరించారు. అనంతరం సాయుధ పోరాట వీరుల కుటుంబాలను సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిజం నిరంకుశ పాలనలో మగ్గుతున్న తెలంగాణను కమ్యూనిస్టులు పోరాడి సాధించుకున్నారన్నారు. సాయుధ పోరాటయోధుల ఆశయ సాధనకు కృషి చేయాలని అన్నారు .ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, మండల పార్టీ కార్యదర్శి పాదూరి శశిధర్ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులురొండి శ్రీనివాస్, ఐద్వరాష్ట్ర కమిటీ సభ్యులు పోలే బోయిన వరలక్ష్మి వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధన, రిమిడాల బిక్షం, శీలం చిన్న సైదులు, నాగిరెడ్డి ,శ్రీనివాస్ రెడ్డి,ధర్మయ్య, రాధిక ,తదితరులు పాల్గొన్నారు.

నల్గొండ కలెక్టరేట్: బాంచన్ కాల్మొక్త అన్న పేదవారిని బందుకు పట్టించిన ఘన చరిత్ర కలిగిన వీర తెలంగాణ సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులేనని సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి అన్నారు. శనివారం సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వీర తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా దొడ్డి కొమరయ్య భవన్లో సభ నిర్వహించారు. దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ప్రత్యక్షంగా పాల్గొన్న సిపిఎం సీనియర్ నాయకులు పెన్నా అనంతరామ శర్మ ను శాలువాతో సన్మానించారు. కార్మికుల రక్తంతో నిర్మించుకున్న ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా అమ్ముతున్న కేంద్ర ప్రభుత్వ విధానాలపై ,రాష్ట్రంలో దళితులకు మూడెకరాలు ,డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిరుద్యోగ భృతి పేదలకు ఇచ్చి విస్మరించిన బిఆర్ఎస్ ప్రభుత్వం పై తిరగబడాలని పిలుపునిచ్చారు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం, అధ్యక్షతన జరిగిన ఈ సభలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండా శ్రీశైలం, పాలడుగు నాగార్జున, పాలడుగు ప్రభావతి, ఐలు రాష్ట్ర నాయకులు అనంతుల శంకరయ్య పట్టణ కార్యదర్శి ఎండి సలీం, జిల్లా కమిటీ సభ్యులు దండెంపల్లి సత్తయ్య, తుమ్మల పద్మ, పుచ్చకాయల నర్సిరెడ్డి, మండల కార్యదర్శి నలుపురాజు సైదులు, కందుల సైదులు , కుంభం కృష్ణారెడ్డి, అద్దంకి నరసింహ, దండెంపల్లి సరోజ, భూతం అరుణ ,పోలే సత్యనారాయణ బ్రహ్మానంద రెడ్డి, బోడ ఇస్తారి, బాత్కో సత్తయ్య గంజి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

వెట్టిచాకిరిని రద్దు చేయాలని, దున్నేవాడికే భూమి దక్కాలని కోరుతూ రజాకారులు భూస్వాములకు వ్యతిరేకంగా జరిగిన పోరాటమే తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటమని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు నన్నూరి వెంకటరమణారెడ్డి అన్నారు. శనివారం తిప్పర్తి లో మార్కెట్ యార్డులో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవ సభల సందర్భంగా సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో సభ నిర్వహించారు. సాయుధ పోరాట యోధులకు జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన మహోత్తమైనా పోరాటంలో ఆయుధాన్ని ధరించి గెరిల్లా దళములో మండలంలోని వారుకూడా పనిచేసిన నాయకులు ఉన్నారు. సాయుధ పోరాటానికి ఎలాంటి సంబంధం లేని బిజెపి నేడు అది ఒక ముస్లిం పై హిందువులు పోరాడి విమోచన కలిగించారని చెప్పుకోవడం సిగ్గుచేటని విమర్శించారు. భారత సైన్యాలు కమ్యూనిస్టులను ఊచకోత కోశారని రజాకారులతో చేతులు కలిపి అధికార మార్పిడి చేసుకొని రాజభరణాలు చెల్లిస్తూ గవర్నర్ గా ప్రకటించుకున్నారని అన్నారు. ఆనాడు తెలంగాణ ప్రజలకు తీవ్ర అన్యాయం చేస్తూ భారత సైన్యం దొరలకు భూస్వాములకు అండగా నిలిచిందని ఆరోపించారు. నాటి పోరాట స్ఫూర్తితో నేడు కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు అమ్ముతూ కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను మార్పులు చేస్తూ కార్మికులను కట్టు బానిసలుగా చేయడానికి చేస్తున్న కుట్రలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కార్పొరేట్ వ్యవసాయం తీసుకువచ్చి రైతులను కూలీలుగా చేయాలని బిజెపి కుట్రలను సంవత్సరం పాటు సంఘటితంగా పోరాడి వెనక్కి కొట్టగలిగారని అన్నారు. అదే స్ఫూర్తితో రైతాంగానికి మద్దతు ధర, ఉపాధి హామీ చట్టం రక్షణ కోసం సంఘటితంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి మన్నెం బిక్షం, మండల నాయకులు జంజిరాల ఉమా, కంచర్ల జానయ్య, పాలడుగు చంద్రయ్య, కన్నెబోయిన శంకర్, సైదులు, చిట్టిమళ్ళ బిక్షం, అంజయ్య, నాగరాజు, ఖలీల్, యాదయ్య, నర్సింహ, లింగయ్య, లచ్చయ్య, ఆనందం, పరశురాములు, వెంకన్న, లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.



నల్లగొండలో...

మిర్యాలగూడ: వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట ముగింపు సభను విజయవంతం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ముడవత్ రవి నాయక్ పిలుపునిచ్చారు. శనివారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ భూమి, భుక్తి వెట్టి చాకిరి విముక్తి కోసం ఆనాడు సాగిన మహోన్నత పోరాటం చరిత్రలో నిలిచిపోయిందన్నారు. ఈ సమావేశంలో సిపిఎం నాయకులు అప్పారావు, వెంకటరెడ్డి, మహమ్మద్ బాషా తదితరులు పాల్గొన్నారు.

వైఆర్కే రెడ్డి జీవితం నేటి తరానికి ఆదర్శం



మాజీ ఎమ్మెల్యే నంద్యాల నరసింహారెడ్డి

నవతెలంగాణ నల్గొండ కలెక్టరేట్

ఆర్టీసీ కార్మికుడిగా జీవితం ప్రారంభించి కార్మిక నాయకుడిగా ఎదిగిన కామ్రేడ్ వై ఆర్ కె రెడ్డి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కంకణ బద్దులు కావాలని సిపిఎం రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే నంద్యాల నరసింహారెడ్డి అన్నారు. పట్టణంలోని ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగి, సిఐటియు మాజీ జిల్లా కోశాధికారి వై ఆర్ కె రెడ్డి సంతాప సభ వసుంధర కాలనీ పక్కన వారి కుమారుడి ఇంటి వద్ద శనివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన నరసింహ రెడ్డి మాట్లాడారు.సంతాప సభ ప్రారంభానికి ముందు కవి గాయకుడు అంబటి వెంకన్న రచించిన కామ్రేడ్ వై ఆర్ కె రెడ్డి పోరాటాల పాటల సిడిని నంద్యాల నరసింహారెడ్డి ఆవిష్కరించారు. సిపిఎం పట్టణ కార్యదర్శి ఎండి. సలీం అధ్యక్షతన జరిగిన ఈ సంతాప సభలో జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం, పాలడుగు నాగార్జున, ప్రభావతి, దండంపల్లి సత్తయ్య, తుమ్మల పద్మ, పుచ్చకాయల నర్సిరెడ్డి, ఊట్కూరి మధుసూదన్ రెడ్డి, ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగులు పి.ఎల్. రెడ్డి స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ అధ్యక్షులు కందుల నరసింహ, సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు మధుసూదన్ రెడ్డి, ఊర్మిల,బీమార్జున్ రెడ్డి, వై ఆర్ కె రెడ్డి కుమారులు యానాల ప్రభాకర్ రెడ్డి, యానాల కరుణాకర్ రెడ్డి, కూతురు మమత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

అంగన్వాడీలకు అన్యాయం చేస్తే ప్రభుత్వానికి మనుగడ ఉండదు

- సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ

నవతెలంగాణ-దేవరకొండ



దేవరకొండ

అంగన్వాడీలను పర్మినెంట్ చేయాలని,కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని పోరాటం చేస్తుంటే ప్రభుత్వం పట్టించుకోకపోవడం విచారకరమని, అంగన్వాడీలకు అన్యాయం చేస్తే ప్రభుత్వం మనగడ కొనసాగించలేదని సీపీఐ జాతీయ కార్యదర్శి కే. నారాయణ పేర్కొన్నారు. శనివారం దేవరకొండ లో జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన అంగన్వాడీ ల ఆరవ రోజు సమ్మె కు సంఘీభావంగా పాల్గొని మాట్లాడారు. ఆరు రోజులుగా రాష్ట్రంలో అంగన్వాడి లు సమ్మె చేస్తున్న చర్చలు జరపకుండా, సమస్య పరిష్కరించకుండా చోద్యం చూస్తున్నారని విమర్శించారు. ముఖ్యమంత్రికి కూతురు మీద ఉన్న ప్రేమ అంగన్వాడి ఆడపడుచులపై లేకపోవడం విచారకరమని అన్నారు. ఈ కార్యక్రమం లో ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామి అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్ అసోసియేషన్ల జిల్లా అధ్యక్షురాలు వనం రాధిక,ఉపాధ్యక్షురాలు ఐ అరుణ, మమత,సుజాత, శాంతా బాయి,మనెమ్మా, ప్రభావతి, లక్ష్మి, రెడ్డి బాయి,కళావతి, లావణ్య,స్వప్న,గోపిక, మహిత,మంగా,సువార్త, విజయ లక్ష్మి,,పద్మ, సవిత,కవిత,ప్రమీల, జ్యోతి,నారమ్మ, ఏ. మల్లయ్య,వెంకట్ రాములు,తదితరులు పాల్గొన్నారు.

హాలియా: బాలికా శిశు మరణాలు తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తున్న అంగన్వాడీలకి ఈసన్నర జీతమిచ్చి జామున్నర కష్టం చేయించుకుంటున్నారని బీజేపీ మహిళా రాష్ట్ర నాయకులు సాగర్ ఇన్చార్జి కంకణాల నివేదిత ఆవేదన వ్యక్తపరిచారు. హాలియాలో అంగన్వాడీ టీచర్లు ఆయాలు చేస్తున్న నిరవధిక సమ్మె ఆరో రోజుకి ముఖ్య అతిథిగా హాజరై మోకాళ్లపై నిలబడి నిరసన వ్యక్తపరిచారు. వీరి సమస్యలు పరిష్కారం అయ్యేవరకు మీరు పోరాటాలకు మద్దతుగా ఉంటామని సెంట్రల్ గవర్నమెంట్ తో మాట్లాడి వీళ్ళ న్యాయమైన డిమాండ్స్ పరిష్కారం అయ్యేవరకు కృషి చేస్తానని వారు హామీ ఇచ్చి సంపూర్ణ మద్దతు తెలియజేశారు. అనంతరం అంగన్వాడీల సమస్యలపై ర్యాలీ నిర్వహించి హాలియా బస్టాండ్ దగ్గర మానవహారం చేపట్టడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అవుతా సైదులు అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా నాయకులు అంబటి మనమ్మ యాదమ్మ వసుంధర సుగుణమ్మ అరుణ ఎల్లమ్మ ప్రేమలత శాంతమ్మ శ్రీదేవి నీలా రజిత తదితరులు ఉన్నారు.

పెద్దవూర: అంగన్వాడీ సమస్యలను పరిష్కారిష్కరిం చాలంటూ హాలియాలో గత ఆరు రోజులుగా అంగన్వాడీ టీచర్లు సమ్మె చేస్తున్నారు. ఇట్టి సమ్మెశిబిరాన్ని బీజేపీ కాంటెస్టెంట్ ఎమ్మెల్యే కంకణాల నివేదితరెడ్డి చేరుకొని వారికి మద్దతు తెలిపి వారి సమస్యలపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో హాలియా టౌన్ ప్రెసిడెంట్ నంద్యాల ప్రవీణ్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు,

నల్గొండ కలెక్టరేట్: అంగన్వాడీ జాయింట్ యాక్షన్ కమిటీ (సీఐటీయు) ఆధ్వర్యంలో శనివారం ఆరవ రోజు సమ్మె కొనసాగింది. సమ్మెలో భాగంగా సిడిపిఓ ఆఫీసు నుండి నల్లగొండ నియోజకవర్గం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ వరకు ర్యాలీ తీసి, నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం, జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య లు మాట్లాడారు. అంగన్వాడీ సమ్మె పై ప్రభుత్వం స్పందించి, సమ్మెలో ఉన్న సంఘాలతో చర్చలు జరిపి సమస్యలు పరిస్కారం కోసం చూసి సమ్మె విరమణకు చర్యలు తీసుకోవాలన్నారు.

అంతే కానీ సమ్మెలో ఉన్న అంగన్వాడీలను భయభ్రాంతులకు గురిచేస్తూ, బెదిరింపులకు పాల్పడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు అద్దంకి నరసింహ, తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కె. విజయలక్ష్మి, ప్రమీల, పాదూరి లక్ష్మి, జ్యోతి, యాదమ్మ, కళ్యాణి, అంగన్వాడీ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

సమ్మెకు కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ మద్దతు: అంగన్వాడీలు చేస్తున్న సమ్మెకు బిఎస్ఎన్ఎల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాణాల పరిపూర్ణాచారి సమ్మె శిబిరానికి హాజరై మద్దతు ప్రకటించారు.

నకిరేకల్: అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శనివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని అంగన్వాడీ ఉద్యోగులు ముట్టడించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఒంటెపాక వెంకటేశ్వర్లు, అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు పొడిచేటి నాగమణి మాట్లాడి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ ప్రతినిధులు సుభాషిని, జయమ్మ చంద్రమ్మ, జ్యోతి, సైదమ్మ, అన్నపూర్ణ, లలిత పాల్గొన్నారు.

స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉంటా

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



తెలంగాణలో త్వరలో జరిగే శాసనసభ ఎన్నికలలో నల్లగొండ శాసనసభ స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నికల బరిలో ఉంటానని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు చింతకింది స్వామి కుమార్ గౌడ్ తెలిపారు. శనివారం నల్గొండ పట్టణంలోని తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో స్వామి కుమార్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా సామాజిక కార్యక్రమాలతో లిఖిత్ ఫౌండేషన్ స్థాపించి పేద ప్రజలకు సేవ చేయడం జరుగుతుందని, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం అనగారిన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా చట్టసభల్లో అన్ని కులాల నుండి ఎమ్మెల్యేలుగా అసెంబ్లీలో అడుగు పెట్టడమే తన లక్ష్యమని అన్నారు.ఈ సమావేశంలో పాలకురి కిరణ్, మాదగాని కృష్ణ, బొడిగ లింగస్వామి,అనంత సైదులు, తల్ల మల్ల కిరణ్, నర్సింగ్ సతీష్, చెనగోని మహేష్, సాయి తేజ, గుంటి కాడి మల్లయ్య, సుధీర్, శ్రీధర్, గణేష్, శ్రీను, వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

పొరపాట్లకు తావు లేకుండా ఓటరు జాబితా సిద్ధం చేయాలి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



సాధారణ ఎన్నికలకు ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా ఓటర్ జాబితాను పారదర్శకంగా సిద్ధం చేయాలని ఓటర్ జాబితా పరిశీలకురాలు కె. నిర్మల (ఐఏఎస్) తెలిపారు. శనివారం జిల్లా కలెక్టర్ చాంబర్లో నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. 2023 ఓటరు జాబితాను సిద్ధం చేయడానికి ఓటరు నమోదు, మార్పులు, చేర్పులకు ఎన్నికల సంఘం సూచించిన షెడ్యూల్ ప్రకారం అన్ని పక్కాగా నిర్వహించాలన్నారు. కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియ ఈనెల 19వ తేదీ వరకు మాత్రమే సమయం ఉన్నందున అర్హత ఉన్నవారు ఏ ఒక్కరూ మిగిలి పోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. **కలెక్టర్ వివరణ:** జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్ మాట్లాడుతూ జిల్లాలో ఆరు నియోజకవర్గాలు ఉన్నట్లు, ఆయా నియోజకవర్గాలకు మొత్తం 1766 పోలింగ్ స్టేషన్ లు, 1384525 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. 1766 మంది బిఎల్వోలు, 177 సూపర్వైజర్లు, 179 సెక్టర్ అధికారులు, 179 పోలీస్ సెక్టోరల్ అధికారులు కలిసి క్షేత్రస్థాయిలో విధులు నిర్వహిస్తున్నారని ఆయన వివరించారు. ఈ సమావేశంలో ఓటర్ నమోదు అధికారులు జె. శ్రీనివాస్, హేమంత్ కేశవ పాటిల్, రవి, చెన్నయ్య, శ్రీరాములు, దామోదర్ రావు, రాజకీయ పార్టీల ప్రతినిధులు నర్సిరెడ్డి (సిపిఎం), పిచ్చయ్య (బి ఆర్ ఎస్), లింగస్వామి (బిజెపి), అశోక్ (కాంగ్రెస్), యాదగిరి (బి ఎస్ పి), శేఖర్ రెడ్డి (టిడిపి), కుతుబుద్దీన్ (ఆప్), మోయిన్ (ఎంఐఎం) తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలను వెంటనే విడుదల చేయాలి

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్



పెండింగులో ఉన్న వేతనాలను వెంటనే విడుదల చేయాలని మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నన్నూరి వెంకటరమణారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మన్నెం బిక్షం డిమాండ్ చేశారు. శనివారం తిప్పర్తిలో గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని పెండింగ్ లో ఉన్న వేతనాలను విడుదల చేయాలని గ్రామపంచాయతీ కార్మికులు తిప్పర్తి ఎంపీడీవో ఆఫీస్ ముందు దర్నా నిర్వహించి మాట్లాడారు. గ్రామపంచాయతీ కార్మికులకు మూడు నెలల నుంచి పది నెలల వరకు పెండింగ్ లో వేతనాలు ఉన్నాయన్నారు. వాటిని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వెంటనే సమస్యలు పరిష్కరించకపోతే దశలవారీగా పోరాటం నిర్వహిస్తామని, అక్టోబర్ 2 నుంచి కార్మికులు సమ్మె లోకి వెళ్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామ పంచాయతీఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు కంచర్ల జానయ్య, పాలడుగు చంద్రయ్య, యాదయ్య ఖలీల్, శేషగిరిరావు, నర్సింహ, మరియమ్మ, పల్లే మహేందర్, బిక్షం, మట్టయ్య, రమేష్, అంజయ్య, ఏసు, వెంకన్న, లచ్చయ్య, హిమామ్, తదితరులు పాల్గొన్నారు.

చండూరు: గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలను వెంటనే విడుదల చేయాలని సీఐటీయూ చండూరు మండల కన్వీనర్ జెర్రిపోతుల ధనుంజయ గౌడ్, తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలంటూ చండూరు ఎంపీడీవో ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండలనాయకులు,వెంకటాచారి, పుష్పలత,ముంత వెంకటేశ్వర్లు, కృష్ణయ్య, లక్ష్మణ్, భాస్కర్ పాల్గొన్నారు...

ప్రభుత్వ న్యాయవాదిగా వెంకటేశ్వర్‌రావు నియామకం కావడం హర్షణీయం

నవతెలంగాణ-సూర్యాపేట

సీనియర్ న్యాయవాది, అన్నీ సామాజిక వర్గాల మన్ననలు పొందిన వ్యక్తి , గత 36 సంవత్సరాలనుండి ప్రజలకు సేవలందించిన గుడిపూరి వెంకటేశ్వర్ రావు ప్రభుత్వ న్యాయవాది గా నియామకం కావడం హర్షణీయమని జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బిషప్ దుర్గం ప్రభాకర్ పేర్కొన్నారు.శనివారం స్థానిక విద్యా నగర్ లో ఆయనను నివాసంలో కలిసి శాలువా, పూలమాల తో, స్వీట్స్ అందించి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా చార్లెట్ హెూం వ్యవస్థాపకులు జాటోత్ డేవిడ్ రాజు ప్రత్యేక ప్రార్థన చేశారు, ఈ కార్యక్రమంలో చివ్వేంల మండలం పాస్టర్స్ అధ్యక్షులు గుగులోత్ బాలాజీ నాయక్, సూర్యాపేట రూరల్ అధ్యక్షులు యల్క ప్రభాకర్, ఆత్మకూర్ యస్ సీనియర్ పాస్టర్ జలగం జేమ్స్, పంది మార్క్,చెట్టుపల్లి దేవయ్య,బానోత్ సుధాకర్, దారావత్ సాంసన్ నాయక్, శ్యాగ యాకోబు, కొమ్ము హెూసన్నా తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ బదిలీలు, ప్రమోషన్ల ప్రక్రియ ప్రభుత్వం ప్రారంభించడం ఎంతో సంతోషకరం

అర్వపల్లి: రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో ఏండ్ల నుండి ఎదురుచూస్తున్న ఉపాధ్యాయ బదిలీలు ప్రమోషన్ల ప్రక్రియను ఆన్లైన్లో ప్రారంభించడం ఎంతో సంతోషకరమని పీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్షులు పింగళి శ్రీపాల్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ పూలరవీందర్ అన్నారు మండలకేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న బదిలీలు, ప్రమోషన్‌ల ప్రక్రియ నిన్నటి నుండి ప్రారంభించారన్నారు.దీనిపై కొంతమంది కోర్టు వెళ్లినప్పటికీ ప్రభుత్వం కృతనిశ్చయంతో ముందుకెళుతుందన్నారు. ఈరోజు ఉదయం విద్యామంత్రి గారిని కలిసి కోర్టు తీర్పు వచ్చేవిధంగా చేసిఈ షెడ్యూల్ లోనే పండిట్, పీఇటీలకు కూడా ప్రమోషన్స్ ఇచ్చేవిధంగా చేయాలని కోరారు.అనంతరం గురువారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సైరెడ్డి మల్లారెడ్డి చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఎల్లయ్య, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, సీహెచ్.రామలింగారెడ్డి,జిల్లా ప్రసాద్,రాష్ట్ర ,జిల్లా,మండల బాధ్యులు జి.చంద్రారెడ్డి, జె.పురుషోత్తం, వి.మధుకర్, వై.వెంకటేశ్వరావు,ఎం.రాము తదితరులు పాల్గొన్నారు.

అమరవీరుల స్ఫూర్తితో పోరాడుతాం



• మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-చింతలపాలెం

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుల స్ఫూర్తితో పోరాడుతామనీ సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో అమరవీరుల స్తూపం వద్ద తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుల వారోత్సవాలలో భాగంగా అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ నాడు భూమి, భుక్తి, విముక్తి కోసం సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ఎటువంటి పాత్ర లేని బీజేపీ వాళ్ళు తెలంగాణ పోరాటాన్ని వక్రీకరిస్తున్నారన్నారు.నాడు జరిగింది హిందూ ముస్లిం పోరాటం కాదని, భూమి, భుక్తి, విముక్తి కోసం సాగిన పోరాటమని గుర్తించుకోవాలన్నారు.నాటి నుండి నేటి వరకు ఎర్రజెండా నీడలో పేద ప్రజల పక్షాన నిరంతరం పోరాటం చేస్తున్నామని, నాడు సాయుధ పోరాటంలో పది లక్షల ఎకరాల భూమిని పంచి, నాలుగు వేల మందిని బలిదానం మూడు వేల గ్రామాలలో గ్రామ స్వరాజ్యం స్థాపించిన చరిత్ర కమ్యూనిస్టులదన్నారు. నేడు కేంద్ర రాష్ట్ర పాలకులు పెరుగుతున్న ధరలను అదుపు చేయలేక, నిరుద్యోగ సమస్య పరిష్కారం చేయలేదన్నారు.దేశంలో కొంత మంది కార్పొరేట్ శక్తులకు దోచి పెడుతున్నారన్నారు.రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని గద్దెదించాలని అన్నారు. అంతకు ముందు గ్రామంలో బారీ బైక్ ర్యాలీ నిర్వహించి అమరవీరుల స్థూపం వద్ద జెండా ఆవిష్కరించారు.ఈ సభలో ఆపార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నాగారపు పాండు, జిల్లా కమిటీ సభ్యులు పల్లెవెంకట్‌రెడ్డి, వట్టెపు సైదులు, దగ్గి బ్రహ్మం, పాండు నాయక్, చింతల పాలెం మండల కార్యదర్శి కందుల సుందరమౌలేశ్వరరెడ్డి, మోహన్‌రెడ్డి, హుజూర్‌నగర్ మండల కార్యదర్శి పి.హుస్సేన్, శీలం శ్రీను, రాంరెడ్డి,మురళి, వీరమల్లు, వెంకటరెడ్డి, షేక్ మస్తాన్, గ్రామ శాఖా కార్యదర్శి పుల్లయ్య, వీరబాబు, విజయ్, తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ సాయుధ పోరాట వారసత్వాన్ని కొనసాగిస్తాం

కమ్యూనిస్టుల పోరాట ఫలితంగానే తెలంగాణ విముక్తి అయింది

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి

తుంగతుర్తి:తెలంగాణ సాయుధ పోరాట వారసత్వాన్ని కొనసాగిస్తామని సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి అన్నారు.శనివారం తుంగతుర్తి మండలకేంద్రంలోని పద్మశాలి భవన్‌లో జరిగిన తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సభకు ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడారు.కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో సాగిన పోరాటం మూలంగానే ప్రజలకు దోపిడీ, పీడనల నుండి విముక్తి కలిగిందన్నారు.నిజాం పాలనలో భూములన్నీ దొరలు,జాగీర్దార్లు, జమీందార్ల చేతుల్లో ఉండేవని,వారికి వ్యతిరేకంగా భూమి,భుక్తి,వెట్టిచాకిరీ విముక్తి కోసం కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో సాయుధ పోరాటం సాగించి లక్షలాది ఎకరాలను పేదలకు పంపిణీ చేసిందన్నారు.సాయుధ పోరాటానికి ఎలాంటి సంబంధంలేని బీజేపీ వాస్తవ చరిత్రను వక్రీకరిస్తోందని విమర్శించారు. పుచ్చలపల్లి సుందరయ్య,రావి నారాయణ రెడ్డి,భీంరెడ్డి నర్సింహ్మా రెడ్డి, మల్లు స్వరాజ్యం లాంటి కమ్యూనిస్టుల యోధులు సాయుధ పోరాటానికి నాయకత్వం వహించారన్నారు. సాయుధ పోరాటానికి సంబంధం లేని బీజేపీ ఆ పోరాటాన్ని హిందూ, ముస్లింల పోరాటంగా చిత్రీకరించడం దుర్మార్గమన్నారు. ఆనాడు పల్లెల్లో దొరలు జమిందార్లు చేస్తున్న ఆగడాలను ఎదిరించి పోరాటాలు చేసిన చరిత్ర కమ్యూనిస్టులదేనని అన్నారు.ఎన్నికల్లో ఓట్ల కోసం హిందూ మతాన్ని రెచ్చగొట్టడం బీజేపీకి అలవాటుగా మారిందన్నారు. ప్రజలు నిత్యవసర వస్తువుల ధరలకు వ్యతిరేకంగా, నిరుద్యోగం,రైతులకు మద్దతు ధర,రాజ్యాంగ పరిరక్షణ,మహిళా రిజర్వేషన్లు,విద్య,వైద్యం,ఉపాధి అవకాశాలపై పోరాటాలు సాగించాలని ప్రజలను కోరారు.వెట్టిచాకిరీ నుండి విముక్తి కల్పించడం కోసం ఆనాడు నిజాం నవాబును తరిమికొట్టిన స్ఫూర్తితో దేశంలో నియంతృత్వ పాలన సాగిస్తున్న మోడీని గద్దె దించేందుకు పోరాడాలని పిలుపునిచ్చారు.తెలంగాణ సాయుధ పోరాట అమరవీరుల స్ఫూర్తితో పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజలంతా ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.పార్టీ మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోలిశెట్టి యాదగిరిరావు, మట్టిపెళ్లి సైదులు, కోట గోపి, జిల్లా కమిటీ సభ్యులు క%శీ%దాల శంకర్ రెడ్డి, పులుసు సత్యం, తిరుమలగిరి, అర్వపల్లి, మద్దిరాల, మండలాల కార్యదర్శులు ఉప్పలయ్య, శ్రీనివాస్,కల్లేపల్లి భాస్కర్, రైతు సంఘం జిల్లా నాయకులు పల్లా సుదర్శన్ ,ఓరుగంటి అంతయ్య,ఎల్లయ్య ,ముత్తయ్య,బాలయ్య ,సావిత్ర ,విష్ణుమూర్తి తదితరులు పాల్గొన్నారు.



వెట్టిని తుంచిన జెండా, భూమిని పంచిన జెండా

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు

పెన్‌పహాడ్:తెలంగాణ సాయుధ పోరాటంలో దొరల భూస్వాములకు వ్యతిరేకంగా, నైజాం నడ్డి విరిచి వెట్టి చాకిరికి వ్యతిరేకంగా ఉద్యమం నడిపి పది లక్షల ఎకరాల భూమిని పంచి విముక్తి కల్పించిన జెండా నాలుగు వేల మంది అమరుల గావించిన సాయుధ రైతాంగ పోరాటానికి న్యాయకత్వం వహించిన జెండా ఎర్రజెండా అదే సీపీఐ(ఎం) జెండా అని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు. సాయుధ పోరాట వారోత్సవాలలో భాగంగా పార్టీ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాల్లో అమరవీరుల స్థూపాలకు శ్రద్ధాంజలి ఘటిస్తూ శనివారం ముగింపు సభను చీదేళ్ల గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోరాట కాలంలో, ఆ తర్వాత పార్టీ చేసిన ప్రజా ఉద్యమాలలో సజీవంగా ఉన్న కామ్రేడ్‌లకు శాలువా కప్పి గౌరవ వందనం సమర్పించారు. 40 ఏండ్ల క్రితం కాంగ్రెస్ చేతిలో హత్య చేయబడ్డ అమరుని సతీమణి లింగమ్మతో జెండావిష్కరణ చేయగా నెమ్మాది మాట్లాడుతూ మండలం నుండి సాయుధ దళములో పనిచేసిన చినపంగి గోపయ్య, ఇంద్రపెళ్లి గోపయ్య, జూలకంటి మట్టారెడ్డి, సింగం దేవయ్య, ధనియాకుల గురవయ్య, పోలగాని లక్ష్మయ్య, సురభి అబ్బులు లాంటి ఎందరో నిరంతరం పేద ప్రజల కోసం పోరాటం చేసి అమరులైన వారి కుటుంబాలు కూడా ఎర్రజెండాను వీడలేదన్నారు. ఎర్రజెండా ఒకపక్క తుపాకీ మరోపక్క ఎత్తుకొని తరిమికొట్టి లక్ష ఎకరాల భూమిని పంచిన చరిత్ర నాటి చరిత్రను స్మరించుకుని, నేడు స్వార్ధ రాజకీయ ప్రయోజనాల కోసం హిందూ, ముస్లిం అంటూ బిజెపి రాజకీయం చేస్తుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు చినపంగి నరసయ్య, వీరబోయిన రవి, మండల కమిటీ సభ్యుడు మడ్డి అంజిబాబు, బొమ్మిరెడ్డి గోపిరెడ్డి, గుర్రం గోపాలరెడ్డి, కొండమీది రాములు, నలబోలు గోపిరెడ్డి, నెమ్మది పీరయ్య, చిన్నపంగి వెంకన్న, కొండమీది గోపయ్య, గుడుపూరి వీరయ్య, సురభి వెంకటేశం, సింగం నాగేశ్వర్‌రావు, లింగమ్మ, భిక్షం, తిరపయ్య గోపి, సైదులు తదితరులు పాల్గొన్నారు.



చిలుకూరు : తెలంగాణ సాయుధ పోరాటానికి,బీఆర్ఎస్‌కు సంబంధం లేదని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జే నరసింహారావు అన్నారు.మండలంలోని కొండాపురం గ్రామంలో అమరవీరుల స్థూపాలకు ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి నాగాటి రాములు,సీఐటీయూ జిల్లా అధ్యక్షులు రాంబాబు, రైతు సంఘం మండల అధ్యక్షులు బుడిగం రామారావు, కొండాపురం గ్రామ ఉపసర్పంచ్ యాదాల వీరస్వామి, లింగమల్లయ్య, గద్దపాటి కిరణ్ ,శ్రీకాంత్, కాశయ్య,అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

సాయుధ పోరాట వారసత్వం కమ్యూనిస్టులదే

మద్దిరాల:తెలంగాణ సాయుధ పోరాట వారసత్వాన్ని కొనసాగించేది కమ్యూనిస్టులేనని ఆ పోరాట స్ఫూర్తితో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోటగోపి పిలుపునిచ్చారు.శనివారం ఆ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో సాయుధ పోరాట యోధులు మద్దిరాల మండల కేంద్రానికి చెందిన ముత్తినేని కొండయ్య, కాటి వీరయ్యలను ఘనంగా సన్మానించారు. తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా మండలంలోని మామిండ్ల మడవ, జి కొత్తపల్లి, గోరంట్ల, మద్దిరాల గ్రామాలలో పోరాటంలో పాల్గొని అమరులైన వారి స్తూపాల వద్ద పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు.ఈ సందర్భంగా గోపి మాట్లాడుతూ మండలంలోని మామిండ్ల మడవ గ్రామానికి



చెందిన సిరిపంగి మస్తాన్, చౌల తండాకు చెందిన బానోతు లచ్చిరాం నాయక్, గోరంట్ల గ్రామానికి చెందిన దీకొండ వెంకన్న లాంటి అనేక మంది యోధాను యోధులు నైజాం నవాబుకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించారన్నారు. నైజాం నవాబుకు వ్యతిరేకంగా భూమి, భుక్తి విముక్తి కోసం సాగిన మహత్తర వీర తెలంగాణ విప్లవ సాయుధ పోరాటంలో అమరులైన వీరుల స్ఫూర్తి ఎప్పటికీ మరువలేనిదన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు గొలుసు సత్యం, మండల కార్యదర్శి కల్లేపల్లి భాస్కర్, మండల నాయకులు పోలోజు సైదులు, కొంపెల్లి నాగయ్య, బొబ్బిలి వీరయ్య రామ్మూర్తి, సిరపంగి పున్నమ్మ దీకొండ ఉపేందర్, జంపాల సైదమ్మ, వెంపటి మల్లయ్య, దేవయ్య, ఆశాలు, గజ్జెల్లి సత్తయ్య గంధసిరి ఎల్లయ్య, గంధసిరి నరసయ్య, కన్య వీరయ్య, పులుసు లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా బందోబస్తు ఏర్పాటు

•డీఎస్పీ నాగభూషణం

నవతెలంగాణ-సూర్యాపేట

గణేష్ ఉత్సవాలు సందర్భంగా ప్రజలకు ఉత్సవాలకు భద్రత కల్పించడం కోసం పోలీస్ శాఖ పనిచేస్తుందని డీఎస్పీ నాగభూషణం అన్నారు.ఎస్పీ రాజేంద్రప్రసాద్ ఆదేశాల మేరకు శనివారం స్థానిక పబ్లిక్ క్లబ్ ఫంక్షన్‌హాల్‌లో ఉత్సవ కమిటీలు, మతపెద్దలు, యువత, ఆర్డీఓ, మున్సిపల్ చైర్మెన్లతో కలిసి నిర్వహించిన శాంతి కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు.గణేష్ మండపాల ఏర్పాటు కోసం తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ఏర్పాటు చేసిన అంతర్జాలం నందు దరఖాస్తు చేసుకొని అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు. గణేష్ పండుగ మొదలుకొని నిమర్జనం అయ్యేవరకు పోలీసు అత్యంత అప్రమత్తంగా పనిచేస్తుందని పేర్కొన్నారు. ఉత్సవ కమిటీలు, భక్తులు ,ప్రజలు అందరూ పోలీస్ శాఖ తో సహకరించాలని కోరారు. పోలీస్ శాఖ చూసిస్తున్న సూచనలను నిబంధనలను సలహాలను పాటించాలన్నారు. మండపాల వద్ద ఖచ్చితమైన రక్షణ జాగ్రత్తలు చేపట్టాలని రోడ్లపై వాహనదారులకు, కాలనీలో ఇతరులకు ఇబ్బంది కలగకుండా మండపాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. రోడ్లపై గణేష్ మండపాలు ఏర్పాటు చేయడం మంచి పద్ధతి కాదని హెచ్చరించారు.మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలు నిర్వహించుకునే ప్రజలకు మున్సిపాలిటీ తరపున అన్ని సౌకర్యాలను కలగజేస్తామని పేర్కొన్నారు. నిమర్జనం కోసం మినీ ట్యాంక్ బండ్ వద్ద సుందరమైన ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు కృపాకర్, మత పెద్దలు, పట్టణ సీఐ సిబ్బంది పాల్గొన్నారు.



చంద్రబాబుకు మద్దతుగా అఖిలపక్షాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

నవతెలంగాణ- కోదాడరూరల్

టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టులను నిరసిస్తూ మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు ఆధ్వర్యంలో అఖిలపక్ష నాయకులు, చంద్రబాబు అభిమానులు, సానుభూతిపరులు పెద్ద ఎత్తున నేను సైతం బాబు కోసం పేరుతో నిరసన ర్యాలీలో శనివారం పాల్గొన్నారు. చంద్రబాబుకు మద్దతుగా పట్టణంలోని ఖమ్మం క్రాస్ రోడ్డు నుండి ర్యాలీగా బయలుదేరి నల్ల వస్త్రాలు ధరించి రంగా థియేటర్ వరకు నిరసన ప్రదర్శన చేపట్టారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినత పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా పలువురు అఖిల పక్ష నాయకులు మాట్లాడుతూ రాజకీయంగా చంద్రబాబును ఎదుర్కొనే దమ్ము లేక రాజకీయ కక్షతో వేధింపులో భాగంగానే అక్రమంగా అరెస్టు చేశారని ధ్వజమెత్తారు. ప్రజాస్వామ్య విలువలు మచ్చుకైన కనిపించని ఆంధ్రప్రదేశ్లో ఐటీ దర్శనికుడు అభివృద్ధిని కాంక్షించే నేతను అక్రమంగా అరెస్టు చేయడాన్ని జీర్ణించుకో లేకపోతున్నాం ఆయనను విడుదల చేసేంతవరకు ఆందోళనలు కొనసాగిస్తూనే ఉంటామన్నారు.ఈ కార్యక్రమంలో కోదాడ మాజీ ఎమ్మెల్యే భారస రాష్ట్ర నాయకులు వేనేపల్లి చందర్ రావు, మాజీ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి, సిపిఐ మేకల శ్రీను, బత్తినేని హనుమంతరావు, చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, వంగవీటి రామారావు, పార సీతయ్య లంబాడి హక్కుల పోరాట సమితి నాయకులు కొట్యా నాయక్, సైదా నాయక్, ఎమ్మార్పీఎస్ నాయకులు ఏపూరి రాజు, టిడిపి నాయకులు, ముత్తినేని సైదేశ్వర రావు, ఓరుగంటి ప్రభాకర్, నంబూరి సూర్యం, బిజెపి నాయకులు కనగాల వెంకటరామయ్య, నూనె సులోచనరావెళ్ల సీతారామయ్య,పెద్దనాటి వెంకటేశ్వరరావు,జనపనేని కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం వారోత్సవాలు

నవతెలంగాణ-సూర్యాపేటరూరల్

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం వారోత్సవాల సందర్భంగా సూర్యాపేట మండల పరిధిలోని రామచంద్రపురం గ్రామంలో సీపీఐ(ఎం) శాఖ ఆధ్వర్యంలో శనివారం గ్రామంలో సభ నిర్వహించారు.బీరవోలు సంజీవరెడ్డి, అనంతల శ్రీరాములు ,బోడ మైసయ్య స్థూపాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.జెండాలు ఆవిష్కరించి అమరులకు విప్లవ జోహార్లు అర్పించారు.ఈ సందర్భంగా పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మేకనబోయిన శేఖర్ హాజరై ప్రసంగించారు.అమరుల త్యాగాలను, వారి పోరాటపటమను వివరించారు.ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి మేకనబోయిన సైదమ్మ,సీపీఐ(ఎం) సూర్యాపేట మండల కార్యదర్శి మారం చంద్రారెడ్డి,ఎమ్మార్పీఎస్ నాయకులు బోడ శ్రీరాములు, గ్రామ శాఖ కార్యదర్శి జనగం సత్తయ్య,మండల కమిటీ సభ్యులు పొదిల అంజయ్య, నర్రా అంజయ్య, కుంభం వెంకన్న, మాలి బుచ్చిరాంరెడ్డి,అనంతుల అంజయ్య, అనంతుల ఎల్లయ్య పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయిన మేడి అనూష

నవతెలంగాణ-ఆత్మకూరుఎస్

మండలకేంద్రానికి చెందిన మేడి అనూష రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ విభాగంలో 100మీటర్ల పరుగుపందెం పోటీలకు ఎంపికైంది.నడిగూడెం మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన సూర్యాపేట జిల్లాస్థాయి అండర్-16 బాలికల విభాగంలో 100మీటర్ల పరుగుపందెం పోటీలలో అనూష ప్రథమస్థానంలో నిలిచింది. దీంతో ఈ నెల 21న హనుమకొండలో నిర్వహించే ఖేలే ఇండియా సెలక్షన్ ట్రయల్స్కు, ఈ నెల 30, అక్టోబర్ 1న కరీంనగర్ జరిగే 9వ తెలంగాణ రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు అనూష ఎంపికయినట్లు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి గడ్డం వెంకటేశ్వర్లు తెలిపారు. కాగా ఆత్మకూర్(ఎస్) మండల కేంద్రానికి చెందిన మేడి నాగయ్య కుమార్తెయిన అనూష హైదరాబాద్ క్రీడా పాఠశాలలో పదో తరగతి చదువుతుంది. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయిన అనూషను ఉపాధ్యాయులు, గ్రామపెద్దలు అభినందించారు.

వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్సే అఖండ మెజార్టీతో గెలుస్తుంది

• ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

నవతెలంగాణ-కోదాడరూరల్

వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ అఖండ మెజార్టీతో గెలుస్తుందని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు.శనివారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో ఆయన ఇష్టాగోష్టిలో మాట్లాడారు.ఐదు సంవత్సరాలుగా నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని వివరించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను నియోజకవర్గంలోని గ్రామాల్లో లబ్ది చేకూర్చిన తీరును వివరించారు. ఐదేండ్లలో నియోజకవర్గాన్ని అని రంగాల్లో అభివృద్ధి చేశానన్నారు.ప్రజల ఆశీస్సులతోనే అధిష్టానం ఆశీస్సులు తనపై ఉన్నాయని చెప్పార.ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కోదాడలో కాంగ్రెస్‌కు 50 వేల మెజార్టీ వస్తుందని ప్రకటనలు చేస్తున్నారని విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఆయన బీఆర్ఎస్‌లోకి వస్తే అది సాధ్యమవుతుందన్నారు.ఉత్తమ్ చెబుతున్నవన్ని ఉత్తరకుమార ప్రగల్భాలన్నారు.మునగాల పరగణాలు హత్య రాజకీయాల వెనుక ఉన్నది ఎవరో నియోజకవర్గ ప్రజలకు తెలుసన్నారు.కాంగ్రెస్ పరిపాలనలో గల్లీకో క్లబ్ నడిపించిన నాయకుడెవరో ప్రజలందరికీ తెలుసు అన్నారు. చెరువులను లూటీ చేయించి కేసులు పెట్టించిన చరిత్ర ఉత్తమ్ దే అన్నారు. 2018 కంటే ముందు నియోజకవర్గాల్లోని పోలీస్ స్టేషన్లో నమోదైన కేసులు 2018 తర్వాత నేటి వరకు నమోదైన కేసులు చూస్తే ఎవరిది శాంతియుతమైన పాలన అర్థమవుతుందన్నారు. పోలీస్ స్టేషన్కు వచ్చి కేసులను చూసుకోవాలని సవాల్ చేశారు. బిజెపి మతోన్మాదం తో ప్రచారం చేసుకునే మాదిరిగా ఉత్తంకుమార్ రెడ్డి కులాన్ని అడ్డం పెట్టుకొని కుల రాజకీయాలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు . 2018 లో నియోజకవర్గం చెప్పా పెట్టకుండా ఎందుకు పారిపోయాడో ప్రజలందరికీ తెలుసు అన్నారు. బిఆర్ఎస్ లో చేరడానికి బేరసారాలు ఆడారని ఇంకా



ఆడుతూనే ఉన్నారని ఎద్దేవా చేశారు .నేటికైనా ఇంకా ఏనాటికైనా తమ గూటికి చేరే పక్షులేనని హాస్యాస్పదంగా చెప్పారు. తమ పార్టీలో చేరేందుకు ఆ దంపతులకు రెడ్ కార్పెట్ పరుస్తామన్నారు. రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అఖండ విజయం సాధిస్తుందన్నారు.



అమరవీరులను గుర్తించింది బీజేపే

తిరుమలగిరి:తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ తెలంగాణ సాయుధలను గుర్తించిందని ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు అన్నారు.శనివారం తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలోని గుట్ట వద్ద తెలంగాణ స్వాతంత్ర్య సమరయోధులు పోరెల్ల దాసు స్థూపవిష్కరణ చేసిన అనంతరం ఆయన మాట్లాడారు.నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేసిన యోధులను గుర్తించింది తమ పార్టీయేనన్నారు.గతంలో బండి యాదగిరి, నేడు పోరెల్ల దాసు స్థూపవిష్కరణ చేసిన ఘనత మాదేనన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడకముందు కెసిఆర్ 17 సెప్టెంబర్ ను తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా చేస్తామని హామీ ఇచ్చి విస్మరించాడని, ఇప్పటికైనా ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు.బీజేపీ రాష్ట్రంలో అధికారంలోకి వస్తే సెప్టెంబర్ 17 ను తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా చేస్తామన్నారు. రానున్న ఎన్నికల్లో తుంగతుర్తి తో పాటు రాష్ట్రంలో బీఆర్ఎస్‌ను ఓడించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో దాసు కుటుంబ సభ్యులు లక్ష్మయ్య, సోమయ్య, సత్తమ్మలను సంకినేని వారిని ఘనంగా శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కడియం రామచంద్రయ్య, నియోజకవర్గ కన్వీనర్ కాప రవికుమార్, తిరుమలగిరి మున్సిపాలిటీ అధ్యక్షులు హనుమంతు యాదవ్, పేరాల పూలమ్మ, దీనదయాల్, బిజెపి మండలాల అధ్యక్షులు బంగారురాజు, చిరంజీవి, సోమన్న, మహేందర్, సాగర్, శోభారాణి, నాగు వెంకన్న మూల వెంకట్ రెడ్డి, సోమయ్య, సుజాత, వెంకటేశ్వర్లు, చిలుక అశోక్, శుభాష్ రెడ్డి, ఎల్లయ్య, జ్యోతి, మంజుల, విష్ణు, సురేష్, ఉమ, సంగీత, మల్లయ్య, దయాకర్, నరేష్,తదితర నాయకులు పాల్గొన్నారు.

అర్హులకు సంక్షేమపథకాలు అమలు చేయాలి

నవతెలంగాణ-నూతనకల్

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు బీఆర్ఎస్ నాయకులకే కాకుండా అర్హులైన నిరుపేదలందరికీ అందజేయాలని సీపీఐ(ఎం)మండల కార్యదర్శి కందాల శంకర్‌రెడ్డి అన్నారు.శనివారం మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు .డిప్యూటీ తహసీల్దార్ శ్రీధర్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.దళితబంధు, బీసీబంధు, మైనార్టీ బంధు, గృహలక్ష్మి,డబుల్ బెడ్ రూమ్ పథకాలను బీఆర్ఎస్ కార్యకర్తలకే ఇవ్వడం సరికాదన్నారు.అర్హులైన పేద, బడుగు,బలహీన వర్గాల ప్రజలకు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు.గతంలో ప్రభుత్వాలు సంక్షేమ పథకాలు వస్తే గ్రామంలోని అన్ని పార్టీల పెద్దలందరూ కూర్చొని అర్హులైన నిరుపేదలను గుర్తించి వారికి ప్రభుత్వ సంక్షేమపథకాలను వర్తింపజేసే వారిని, కానీ నేడుబీఆర్ఎస్ ప్రభుత్వం



అధికారంలోకి వచ్చిన తరువాత ఒంటెద్దు పోకడతో వ్యవహరిస్తున్నారని విమర్శించారు.బీఆర్ఎస్‌లో ఆర్థికంగా స్థిరపడిన వారికే సంక్షేమ పథకాలు ఇస్తున్నారన్నారు.నిజమైన లబ్దిదారులకు అన్యాయం చేస్తున్నారని విమర్శించారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు అలిపురం సంజీవరెడ్డి, బొజ్జ శ్రీను,గజ్జెల శ్రీనివాస్‌రెడ్డి, కుసుసైదులు, గజవెలికృష్ణారెడ్డి, జటంగా లింగయ్య, ఇరుగు రమేష్, సామవెంకటరెడ్డి, బాణాలవిజయ్,గజవెల్లి సాయిరెడ్డి, సామదామోదర్‌రెడ్డి, నరేష్, అలిపురం శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తా



• మున్సిపల్ చైర్‌పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ

నవతెలంగాణ-కోదాడరూరల్

మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తానని మున్సిపల్ చైర్‌పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ అన్నారు. శనివారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో పాలకమండలి సాధారణ సమావేశంలో పాల్గొని ఆమె మాట్లాడారు.జిల్లా కేంద్రం లో గత ఆగస్ట్ 20న జరిగిన ప్రగతి నివేదిక సభలో ముఖ్యమంత్రి కెసిఆర్ మున్సిపాలిటీకి 25 కోట్ల రూపాయలను వివిధ అభివృద్ధి పనులు కోసం ప్రత్యేక గ్రాంట్‌గా ప్రకటించిన సందర్భంగా, ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ పాలకమండలి తీర్మానం చేశారు. ప్రకటించిన 25 కోట్ల రూపాయలను పాలకమండలి నిర్ణయం మేరకు పట్టణం లోని వివిధ అభివృద్ధి పనులకు వినియోగించాలని నిర్ణయించారు. అలాగే పాలక మండలి సమావేశంలో 8.25 కోట్ల రూపాయల తో వివిధ పట్టణ అభివృద్ధి పనుల కోసం తీర్మానం చేశామన్నారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి, ఇతర అన్ని విభాగాల అధికారులు, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

టీడీపీ నిరసన దీక్ష
నవతెలంగాణ-చౌటుప్పల్



తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా శనివారం పట్టణకేంద్రంలోని టీడీపీ కార్యాలయం నుండి 65వ నెంబర్ జాతీయ రహదారిపై ఆ పార్టీ మండల అధ్యక్షులు ఎమ్‌డి. హన్నూబాయి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు నల్లబ్యాడ్జీలు ధరించి పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు.ఏపీ సీఎం గన్మోహన్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ సందర్భంగా స్వర్గీయ ఎలిమినేటి మాధవరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.నిరసన దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు బడుగు లక్ష్మయ్య, సిలివేరు నర్సింహా,నల్ల పర్వతాలుయాదవ్, మారగోని అశోక్‌గౌడ్, బొమ్మిరెడ్డి మల్లారెడ్డి, ఎస్‌డి.వహీద్, సుంకరి జంగయ్యగౌడ్, తొర్పునూరి శ్రీనివాస్‌గౌడ్, కంచర్ల మారయ్య, తడక కోటేశ్వర్, కందాల జంగారెడ్డి, బత్తుల శ్రీను, తీగుళ్ల అయిలయ్య, ప్రభాకర్, సత్తయ్య కిష్టయ్య, రామదాసు, రంగయ్య, వెంకటేశం పాల్గొన్నారు.

హర్షవర్థన్‌రెడ్డికి సన్మానం
నవతెలంగాణ-చౌటుప్పల్



రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మున్సిపల్ పరిధిలోని తాళ్లసింగారం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కంచర్ల హర్షవర్ధన్‌రెడ్డిని శనివారం పాఠశాల ఆవరణలో భోజన విరామ సమయంలో మండలంలోని వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రేగట్టె రాజిరెడ్డి, పీఆర్‌టీయు జిల్లా సమన్వయకమిటీ ఛైర్మన్ మోటె సత్తయ్య, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు భీమిడి ఉపేందర్‌జీ, మాధవరెడ్డి, టీయుటీఎఫ్ బాధ్యులు పల్లె మోహన్‌రెడ్డి, శ్రీరాములు, ఎస్‌టీయు నాయకులు ఐ.శ్రీనివాస్, ఎల్‌ఎఫ్‌ఎల్ ప్రధానోపాధ్యాయులు బల్ల బాలరాజు, మల్లేశం, టీపీయుఎస్ మండల ప్రధానకార్యదర్శి కృష్ణమూర్తి, ఎస్‌టీయు జిల్లా అధ్యక్షులు బత్తుల దశరథ, ఆర్‌యుపీపీ రాష్ట్ర నాయకులు కాసుల అంజనేయులు, రవీందర్‌రెడ్డి, కమలాకర్‌రెడ్డి, ప్రియాంక, సుర్వి కీర్తి, ఎంఆర్‌సీ సిబ్బంది వినోద, విజయలక్ష్మీ మహేశ్, సాలమ్మ ప్రసాద్, నాగయ్య పాల్గొన్నారు.

సాయుధ రైతాంగపోరాటంపై బీజేపీ దుష్ప్రచారాలను తిప్పికొట్టండి

నవతెలంగాణ-గుండాల

భూమికోసం,భుక్తి కోసం,వెట్టిచాకిరి విముక్తి కోసం,పీడిత ప్రజల హక్కుల కోసం సామాన్య ప్రజలతో బంధుకూలు పట్టించి పదిలక్షల ఎకరాల భూమిని భూమి లేని పేదలందరికీ పంచి,మూడు వేల గ్రామాలను విముక్తి చేసిన నాటి వీరతెలంగాణ సాయుధ పోరాట పోరాట చరిత్రతో బీజేపీకు సంబంధం లేదని చరిత్రను వక్రీకరిస్తూ చేస్తున్న దుష్ప్రచారాలను ప్రజలు తిప్పికొట్టాలని యాదాద్రి భువనగిరి సీపీఐ,సీపీఐ(ఎం) జిల్లాల కార్యదర్శులు గోద శ్రీరాములు, ఎండీ జహంగీర్ ప్రజలకు పిలుపునిచ్చారు.వీరతెలంగాణ రైతాంగ సాయుధ పోరాట 75వ వార్షికోత్సవాల సందర్భంగా శనివారం వామపక్షాల ఆధ్వర్యంలో గుండాల మండలంలోని అనంతారం,సుద్దాల,మరిపడిగ గ్రామాల్లో కంబాల యాదగిరి,సుద్దాల హన్మంతు,అనంతుల బాగయ్య,బోయిని రామచంద్రు,ఎండీ అబ్బాస్,సింగారం రాజయ్య,గజ్జెల్లి మల్లయ్య,గాదె రాజు,తాల్లపల్లి సత్తయ్య,పాల్వాయి రాంరెడ్డి,పాలడుగు కొండయ్య,కర్నాల వీరస్వామి అమరవీరుల స్మారక స్థూపాల వద్ద ఎర్రజెండాలు ఎగురవేసి అరుణాంజలి ఘటించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 4000 మంది ప్రాణాలు అర్పించి తెలంగాణ ప్రాంతాన్ని ఆనాడు జాగిర్దారులు,దొరలు, భూస్వాములు,నిజాం రాజు వెట్టిచాకిరీ నుండి విముక్తి చేసిన మహోజ్వలమైన చరిత్రను నేటి మతోన్మాద బీజేపీ హిందూ ప్రజలకు ముస్లిం రాజుకు మధ్య యుద్ధంగా చిత్రీకరిస్తూ వక్ర భాష్యాలు చెబుతున్నారని విమర్శించారు.కులం,మతం,భాషలకతీతంగా యావత్ తెలంగాణ ప్రజలు పోరాడి సాధించిన ఆ త్యాగాల చరిత్రకు బిజెపి మతం రంగు పూయడం చాలా దారుణమని అన్నారు.ఆనాడు తెలంగాణ ప్రాంతాన్ని ముస్లిం రాజు పరిపాలన కొనసాగించిన ఆయన కింద ఉన్న భూస్వాములు,దేశ్ముకులు,జాగిర్దారులు ఎవరని ప్రశ్నించారు.ఆ పోరాటంలో నిజాం విధానాలకు వ్యతిరేకంగా షేక్ బందగి,షోయబుల్లాఖాన్,మఖ్దూం మొహియుద్దీన్ పోరాడి ప్రాణాలు అర్పించడం తెలియదా అని ప్రశ్నించారు..ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి నాయకులు ఆది సాయిలు,జిల్లా కార్యవర్గ సభ్యులు కుసుమాని హరిశ్చంద్ర,సీపీఐ(ఎ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు గౌడ్,సీపీఐ,సీపీఐ(ఎం) మండల కార్యదర్శులు అనంతుల రామచంద్రయ్య,మద్దెపురం రాజు,ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు,డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్,పోతరబోయిన సత్యనారాయణ,యండి ఖలీల్,అంజయ్య,పడకంటి సత్యనారాయణ,బద్దుల శ్రీను,గూడెపు వెంకటయ్య,స్వామి,కృష్ణహరి,కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.



గుండాలలో..



ఆలేరులో...

ఆలేరుటౌన్: భూమికోసం గుత్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాటం చేసింది కమ్యూనిస్టు పార్టీలేనని, సీపీఐఎం మండల కార్యదర్శి దూపటి వెంకటేష్ అన్నారు. ఆలేరు మండలంలో ఆ పార్టీ ఆధ్వర్యంలో అమరులైన వీరులకు మండలంలోని పటేల్‌గూడెం, శ్రీనివాస్‌పురం గ్రామాల్లో జరిగిన సభలలో నివాళు లర్పించారు. పటేల్‌గూడెం, శ్రీనివాసపురం గ్రామాలకు చెందిన వీర తెలంగాణ సాయుధ పోరాట వీరులైన బొమ్మకంటి లక్ష్మీనరసయ్య, గ్యార బాలయ్య,ఎంటికా,రాములు కొండం నర్సిరెడ్డి, గ్యార .సిద్దయ్య, స్థూపాల కు పూల మాల వేసి, పుష్పాంజలి ఘటించారు. ఈకార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు, సూదగాని. సత్య రాజయ్య , జూకంటి. పౌల్, నల్లమాస. తులసయ్య, పిక్క. గణేష్, మండల సీఐటీయూ కన్వీనర్లు మోరిగాడి. రమేష్,సంగి. రాజు, చౌడబోయిన.యాదగిరి, నిడి గొండ.వాలి , భీమగాని.నర్సయ్య, పారుపల్లి.సత్తయ్య బండ. శ్రీనివాస్,గ్యార. భాస్కర్ , ఎల్లయ్య, మల్లయ్య,యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ సాయుధ పోరాటాన్ని వక్రీకరిస్తున్న బీజేపీ

రామన్నపేట: భూమి, భుక్తి, వెట్టి చాకిరి విముక్తి కోసం సామాన్యులను సాయుధులుగా చేసి నిజాం నిరంతసత్వాన్ని తరిమింది కమ్యూనిస్టులేనని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేక అశోక్‌రెడ్డి అన్నారు. ఆ పార్టీ ఆధ్వర్యంలో శనివారం మండలంలోని కక్కిరేణి గ్రామంలో నాయకులు వేముల సైదులు అధ్యక్షతన తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా బహిరంగసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించబడిన మహోజ్వల పోరాటం తెలంగాణ సాయుధ పోరాటమన్నారు.అనంతరం గ్రామంలో సాయుధ పోరాటంలో పనిచేసిన సాగర్ల ధర్మయ్య, పోషబోయిన లక్ష్మీనర్సు చిత్రపటాలకు పూలమాల వేసి జోహార్లు అర్పించారు. ప్రజానాట్యమండలి కళాకారులు ఆటా పాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, మండల నాయకులు బల్గూరి అంజయ్య, కందుల హనుమంతు, కల్లూరి నగేష్, మెడబోయిన శ్రీనివాస్, శాఖ కార్యదర్శి కన్నెబోయిన అంజయ్య, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు గంటెపాక శివ కుమార్, దేశపాక రవి, పండుగ రాజమల్లు, మండల అధ్యక్ష,కార్యదర్శులు నకిరేకంటి సురేష్, గంటెపాక శ్రీకృష్ణ, మెట్టు శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

సాయుధ పోరాట వారసత్వాన్ని కొనసాగిస్తున్న కమ్యూనిస్టులు

భూదాన్‌పోచంపల్లి: సాయుధ పోరాట వారసత్వాన్ని కొనసాగిస్తున్నది కమ్యూనిస్టులేనని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వర్గ సభ్యులు కోట రామచంద్రారెడ్డి ప్రసాదం విష్ణు అన్నారు.శనివారం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా పోచంపల్లి పట్టణ కేంద్రంలో ఆ పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి అనంతరం చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శివర్గ సభ్యులు మంచాల మధు, మండల కమిటీ సభ్యులు నేలకంటి జంగయ్య, కలుకూరి భిక్షపతి, సిలువేరు లాలయ్య, పట్టణ కమిటీ సభ్యులు గూడూరు కృష్ణారెడ్డి,బుగ్గ లక్ష్మయ్య, రాంరెడ్డి,సత్తిరెడ్డి, జగన్, నాయకులు కూసుకుంట్ల జంగారెడ్డి,సిద్ధగోని పరమేష్, కర్ణం నారాయణ పాల్గొన్నారు.



రామన్నపేటలో..

సోనియాగాంధీ మెడలు వంచి తెలంగాణ సాధించాం

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్



ఉద్యమ నాయకుడు కేసీఆర్ 14 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం చేసి, కేంద్ర ప్రభుత్వం, సోనియాగాంధీ మెడల్ గురించి తెలంగాణ రాష్ట్రం సాధించారని డీసీసీబీ ఛైర్మెన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. శనివారం యాదగిరిగుట్ట పట్టణంలోని బీఆర్‌ఎస్ ఆఫీస్‌లో యాదగిరిగుట్ట మండలం పెద్ద కందుకూరు గ్రామం నుండి 300 మంది కాంగ్రెస్‌కు చెందిన వారు గుండ్లపల్లి వెంకటేష్‌గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్‌లో చేశారు.వారికి మహేందర్‌రెడ్డి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోనియాగాంధీ కాంగ్రెస్ ఉత్తగనే తెలంగాణ రాష్ట్రం ఇవ్వలేదన్నారు. కొట్లాడు తెచ్చుకున్న తెలంగాణలో కేసీఆర్ మార్గదర్శకంలో అందరికీ సంక్షేమ ఫలాలు, రాష్ట్రమంతా అభివృద్ధిలో ప్రయాణిస్తుందని కొనియాడారు.పార్టీలో చేరిన వారిలో గుండ్లపల్లి స్వామి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కాంగ్రెస్ యువ నాయకులు గుండ్లపల్లి రంజిత్‌గౌడ్, నేమిల గోపి, శాస్త్రి కిరణ్ , బూడిది శ్రీనివాస్, గంధమల్ల రాములు, బుజ్జా నాగేష్, గుండ్లపల్లి భూపాల్ గౌడ్, బంధువుల స్వామి ఉన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండలఅధ్యక్షులు కర్రి వెంకటయ్య, జెడ్పీటీసీ తోటకూర అనురాధ, ఏఎంసీ మాజీ ఛైర్మెన్ గడ్డమీద రవీందర్‌గౌడ్, రైతుబంధు మండలఅధ్యక్షులు మచ్చ ముత్యాలు, పాల సంఘం ఛైర్మెన్ ఉపేందర్‌నాయక్, ఉపసర్పంచ్ మచ్చ లక్ష్మీనారాయణ, గ్రామ శాఖ అధ్యక్షుడు సీస రమేష్‌గౌడ్, గ్రామ శాఖ యూత్ అధ్యక్షులు లింగస్వామి, మాజీ అధ్యక్షులు రాజుగౌడ్, మండల కార్యదర్శి నర్సింహాగౌడ్, ప్రీమియం టీఆర్‌ఎస్‌కేవీ వర్కింగ్ ప్రెసిడెంట్ గవ్వల రమేష్, మాజీ వైస్‌ఎంపీపీ కందుల మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

పదవుల కోసం కాదు.., పేద ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తా

- టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

పదవుల కోసం కాదు.. పేద ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తానని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య అన్నారు. బొమ్మలరామారం మండల తెలంగాణ ఉద్యమకారుడు,మాజీ జెడ్పీటీసీ మర్రి కృష్ణారెడ్డి, తుర్కపల్లి మండలం ముల్కలపల్లి, మామిడికుంట తండా, జైతిరామ్ తండాల నుండి యాదగిరిగుట్ట కాంగ్రెస్ కార్యాలయంలో సుమారు 200 మంది కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధించి తెచ్చుకున్న తెలంగాణలో దొరల పాలన, గడిల పాలన నడుస్తుందన్నారు.ఉద్యోగాలు లేక యువత తల్లడిల్లుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే అన్ని విధాల ఆదుకుంటామన్నారు.తెలంగాణ ఇచ్చిన పార్టీ తెలంగాణ ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి పట్ల చిత్తశుద్ధితో పనిచేస్తుందని, కాంగ్రెస్ పార్టీని అక్కున చేర్చుకొని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ముల్కలపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడిగా మల్లబోయిన కుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో మండలఅధ్యక్షుడు కానుగు బాలరాజుగౌడ్, ఎంపీపీ చీర శ్రీశైలం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, బొమ్మలరామారం మండలం నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



సమాజ శ్రేయస్సు కోసమే సేవా కార్యక్రమాలు

నవతెలంగాణ-ఆలేరుటౌన్



సమాజ శ్రేయస్సు కోసమే సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం.ఉపేందర్ రెడ్డి అన్నారు. ఆలేరు మండలం కొల్లూరు గ్రామంలో శనివారం గ్రామ సచివాలయం ఆవరణలో, జనగాం. నరసింహారెడ్డి, సుశీలమ్మ ఫౌండేషన్ ఛైర్మెన్ ఉపేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంపు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద పీడిత ప్రజల కోసమే సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. విద్యా , వైద్యం , ఆరోగ్యం, ప్రజలందరికీ అందుబాటులోకి తేవాలనే తపనతో సేవలందిస్తున్నామన్నారు. పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు సుశీలమ్మ, నరసింహారెడ్డి ఫౌండేషన్ లో ఆధ్వర్యంలో రోడ్లు , బస్టాప్ భవనాలు, పాఠశాలలకు , కళాశాలలకు పుస్తకాల, మెటీరియల్ పంపిణీ, అదనపు గదుల ఏర్పాటు చేపట్టామన్నారు.క్యాంపుకు సహకరించిన ఓజోన్ ఆస్పత్రి యజమాన్యం మరియు, డాక్టర్లకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కొల్లూరు సర్పంచ్,కోటగిరి. జయమ్మ, నేత్రాల్ ఐ హాస్పిటల్,ఓ జోన్ ఫ్రీ హెల్త్ క్యాంప్, డాక్టర్లు జనరల్ ఫిజీషియన్, అరుణ,గైనకాలజిస్ట్,డాక్టర్ పూజిత రెడ్డి,డాక్టర్, మన్యశ్రీ, త్రినేత్రల హాస్పిటల్ వైద్యులు, ఆప్తం, ఆకాంక్ష, రాము,ఎంపీటీసీ గాజుల లావణ్య, మార్కెట్ డైరెక్టర్ కోరుకోప్పుల . కిష్టయ్యపిఏసిఎస్ డైరెక్టర్, మారుపెల్లి. బిక్షపతి,జనగాం శ్రీపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ పిల్లలమర్రి, శంకరయ్య,చిని.బిక్షపతి,కే. సురేష్,దీప,దార సురేష్ కొంతం సిద్ధార్థ తదితరులు పాల్గొన్నారు.

వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు

- నేడు జిల్లాలో సీపీఐ(ఎం),పీఎన్‌ఎం బృందం పర్యటన

నవతెలంగాణ-భువనగిరి

వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు భాగంగా సీపీఐ(ఎం) జిల్లా కమిటీ, ప్రజానాట్యమండలి జిల్లా బృందం జిల్లాలోని సాయుధ పోరాట వీరుల గ్రామాలలో ఆదివారం పర్యటించనుంది.పోచంపల్లి మండలం పిలాయిపల్లిలో పర్యటన ప్రారంభమై వెంకిర్యాల, బీబీనగర్ మండలం బ్రాహ్మణపల్లి, భువనగిరి మండలం నాగిరెడ్డిపల్లి, వలిగొండ మండలం సుంకిశాల, పులిగిల్ల, ఆలేరు పట్టణం, కొలనుపాక గ్రామం వరకు కొనసాగుతుంది.ఆయా గ్రామాలలో ఉన్న అమరవీరుల స్థూపాలకు పూలమాలలేసి నివాళులు అర్పించనున్నారు.ప్రజానాట్యమండలి కళాకారులు అమరవీరులను స్మరిస్తూ పాట, ఆట ప్రదర్శించనున్నారు.వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల పర్యటనను ప్రజలు, అభ్యుదయవాదులు, మేధావులు, కమ్యూనిస్టులు విజయవంతం చేయాలని కోరారు.



సంక్షేమ పథకాలే మళ్లీ గెలిపిస్తాయి

- ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నవతెలంగాణ-రామన్నపేట

సంక్షేమ పథకాలే బీఆర్‌ఎస్‌ను మళ్లీ అధికారంలోకి తీసుకువస్తాయని స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మండలంలోని బాచుప్పల గ్రామంలో శనివారం రూ.30 లక్షల రూపాయలతో నిర్మించనున్న పలు అభివృద్ధి పనులకు, మండలంలోని సూరారం గ్రామంలో రూ.20 లక్షలతో నూతన గ్రామ పంచాయతీ కార్యాలయ భవనానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ భవనా నిర్మాణానికి భూమిని దానం చేసిన బొడ్డుపల్లి కృష్ణ రావు ను సన్మానించారు. అనంతరం స్థానికులను ఆప్యాయంగా పలుకరిస్తూ ప్రభుత్వం అందిస్తున్న పలు సంక్షేమ పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కన్నెబోయిన జ్యోతి, సర్పంచ్ లు బొక్క కృష్ణవేణి పురుషోత్తం రెడ్డి, పోలేపోయిన అండాలు, ఎంపీటీసీ దోమల సతీష్, బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మందడి ఉదయ్ రెడ్డి, నాయకులు పున్న జగన్మోహన్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు మంజూరు చేయాలని వినతి

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

నేలపట్ల గ్రామం నుండి నక్కలగూడెం వరకు రోడ్డు మంజూరు చేయాలని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డికి శనివారం ఆయన నివాసంలో వినతి పత్రం అందజేశారు. నేలపట్ల ఎంపీటీసీ తడక పారిజాత మోహన్ మాట్లాడుతూ గతంలో మీరు నక్కలగూడెం నుండి సింగరాయచెరువు వరకు రోడ్డు మంజూరు చేశారు.అట్లనే మా గ్రామం పై నుండి రైతులు,గ్రామ ప్రజలు నక్కలగూడెం వరకు రోడ్డును మంజూరు చేయాలని ఎమ్మెల్యేను వినతి పత్రంలో కలిసి కోరారు.ఈ కార్యక్రమంలో నేలపట్ల సర్పంచి చౌట వేణుగోపాల్ గౌడ్,మాజీ సర్పంచి కప్పల శ్రీనివాస్ గౌడ్,బిఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నిరంజన్ గౌడ్,బిఆర్‌ఎస్ మండల ఉపాధ్యక్షులు చిన్నం బాలరాజు కురుమ,పబ్బతి వెంకటేష్ గౌడ్,కొండే రాములు తదితరులు పాల్గొన్నారు.

ఆలేరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కాకపోవడానికి స్థానిక ఎమ్మెల్యేనే కారణం

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

ఏడెనుకాల ఉన్న ప్రాంతాలు రెవెన్యూ డివిజలుగా ఏర్పడుతుంటే, ఎన్నో ఏళ్లుగా ఆలేరును రెవెన్యూ డివిజన్‌గా చూడాలని ఆకాంక్షిస్తున్నస్తున్న, అభివృద్ధిని కోరుకుంటున్న ఆలేరు ప్రజలకు, స్థానిక ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత అన్యాయం చేస్తుందని, ఆలేరును రెవెన్యూ డివిజన్ గా చేయాలనిగానీ, ఆలేరును అభివృద్ధి పర్చాలనిగానీ ఏనాడు లేదని, ఒకవేళ ఉంటే యుద్ధప్రాతిపదికన ఆలేరు ను రెవెన్యూ డివిజన్ గా, రాష్ట్ర ప్రభుత్వం నుండి ప్రకటించే విధంగా చర్యలు చేపట్టాలని ఆలేరు రెవెన్యూ డివిజన్ సాధన పోరాట కమిటీ డిమాండ్ చేసింది. శనివారం, ఆలేరు ను రెవెన్యూ డివిజన్ గా ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, ఎమ్మెల్యే సునీతను డిమాండ్ చేస్తూ, యాదగిరిగుట్ట తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టి, తాసిల్దార్ వెంకటేశ్వర్లకు మెమొరాండం అందచేశారు. 2021 లో ఆలేరు రహదారి బంగ్లాలో, ఎమ్మెల్యే ఆలేరు రెవెన్యూ డివిజన్ గా అయిందని, త్వరలో గెజిట్ నోటిఫికేషన్ వస్తుందని అఖిల పక్షం, ప్రజల సమక్షంలో ప్రకటించిందని, నేటికీ ఆ ప్రకటన కార్యరూపం దాల్చలేదని, ఇదో రకంగా ప్రజలను, ప్రజల ఆలోచనను తప్పుదోవ పట్టించడమేనని, మోసం చేయడమేనని ఆలేరు రెవెన్యూ డివిజన్ సాధన పోరాట కమిటీ విమర్శించింది. ఈ ధర్నా కార్యక్రమంలో యాదగిరిగుట్ట ఎంపీపీ చీర శ్రీశైలం, పెద్ద కందుకూరు సర్పంచ్ భీమగాని రాములు, ఆలేరు రెవెన్యూ డివిజన్ సాధన పోరాట కమిటీ కన్వీనర్ పసుపునూరి వీరేశం, కో కన్వీనర్ మెరిగాడు చంద్రశేఖర్, బేజాడి కుమార్, నీలం వెంకటస్వామి, ఎస్డి సలీం, కళ్లెపు అడవయ్య, తుంగ కుమార్, పద్మ సుదర్శన్, బాంబే రవి, మెరిగాడి శ్రీశైలం, కామిటికారి అశోక్, సముద్రాల సత్యం తదితరులు పాల్గొన్నారు.

మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించాలి

- దివిస్ జీఎం పెండ్యాల సుధాకర్‌రావు

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్



అంకిరెడ్డిగూడెం గ్రామంలో శనివారం రోజున దివిస్ లాబరేటరీ లిమిటెడ్, తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ప్రాంతీయ కార్యాలయం నల్గొండ వారి సంయుక్త ఆధ్వర్యంలో మట్టి విగ్రహాలను పంపిణీ చేయడం జరిగింది.దివిస్ జీఎం పెండ్యాల సుధాకర్‌రావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మట్టి విగ్రహాలను పూజించాలని రంగులతో చేసిన విగ్రహాలను కాలుష్య కారకాల వల్ల ఎంతో నష్టకరంగా ఉంటుందని ఆయన చెప్పారు.పర్యావరణ పరిరక్షణ సంరక్షణ కోసం అందరూ పాటుపడాలని వినాయక చవితి మట్టి విగ్రహాలతోనే జరుపుకోవాలని జీఎం పెండ్యాల సుధాకర్ రావు తెలిపారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మండల పరిషత్ ఉపాధ్యక్షులు ఉప్పు భద్రయ్య,స్థానిక సర్పంచి ముద్దం సుమిత్రసత్తయ్య గౌడ్,దివిస్ అధికారులు వీరయ్య, శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన జిట్టా బాలకృష్ణారెడ్డి

నవతెలంగాణ-భువనగిరిరూరల్



హైదరాబాద్ లో తెలంగాణ కాంగ్రెస్ స్టార్ క్యాంపెనర్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి నివాసంలో తెలంగాణ ఉద్యమ నాయకులు జిట్టా బాలకృష్ణారెడ్డి శనివారం కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు అండెం సంజీవ రెడ్డి, జెడ్పీ ఫ్లోర్‌లీడర్ కుడుదుల నగేష్, నాయకులు పంజాల రామాంజనేయులు గౌడ్,పచ్చిమట్ల శివరాజ్ గౌడ్, ఎల్లంల సంజీవరెడ్డి, బడుగు సత్యనారాయణ, తుమ్మల యుగేందర్‌రెడ్డి, పోటోళ్ల శ్యామ్‌గౌడ్, గోద శ్రీనివాస్ గౌడ్, బత్తి జహంగీర్, గడ్డం బాలకృష్ణ, పాక మల్లేష్‌యాదవ్, మర్రి నర్సింహారెడ్డి, సామ మోహన్‌రెడ్డి, బండారు ప్రకాష్‌రెడ్డి, ఎలిమినేటి కృష్ణ రెడ్డి, ఇరపాక నర్సింహ, గోద రాహుల్ గౌడ్, చింతల లక్ష్మీనారాయణ, సోమవారం శంకర్, వివిధ మండలాల అధ్యక్షులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

నవతెలంగాణ-బొమ్మలరామారం

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గ ఇన్‌చార్జి బీర్ల ఐలయ్య అన్నారు.శనివారం బొమ్మలరామారం మండల కేంద్రం నుండి బీఆర్‌ఎస్ మాజీ జెడ్పీటీసీ మర్రి కృష్ణారెడ్డి, నాయకులను బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు.కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.అనంతరం మాట్లాడుతూ.. నిరుపేద కుటుంబాలు కాంగ్రెస్ ప్రభుత్వం వస్తేనే అభివృద్ధికి సాధ్యమవుతుందని, బీఆర్‌ఎస్ పార్టీ కార్యకర్తలకు సంక్షేమ పథకాలు అందజేస్తున్నారని మండిపడ్డారు.అవకాశం ఇచ్చి చూడండి ఆలేరు నియోజకవర్గం అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ మల్లేష్, సర్పంచ్ మహేష్ గౌడ్, భగవంత్ రెడ్డి, మొకు మధుసూదన్ రెడ్డి,చీర సత్యనారాయణ, రాజేశ్,సురేందర్ రెడ్డి,రాజు, ప్రేమ్ రెడ్డి, శ్రీహరి,ఈశ్వర్, బాబు, తదితర నాయకులు పాల్గొన్నారు.

అదనపు బాధ్యతలు చేపట్టిన ఎంపీడీఓ సరిత

నవతెలంగాణ-తుర్కపల్లి

మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఉమాదేవి వ్యక్తిగత సెలవులపై వెళ్ళినందున. బొమ్మలరామారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి బానోత్ సరితకు తుర్కపల్లి ఎంపీడీఓగా పూర్తి అదనపు బాధ్యతలు శనివారం చేపట్టారు.ఈ సందర్భంగా ఎంపీపీ భూక్యా సుశీల రవీందర్ నాయక్ ఎంపీడీఓను సన్మానించారు.

నిరుపేద కుటుంబానికి నిత్యావసర సరుకులు అందజేత

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని తంగడపల్లి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన పులకరం కాటయ్య-కమలమ్మ వృద్ధ దంపతులకు శనివారం కేవీఎస్ సేవా ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు కొండమడుగు శ్రావణ్‌కుమార్ ఆధ్వర్యంలో బియ్యం, నిత్యావసర సరుకులు అందజేశారు. రానున్న రోజుల్లో వృద్ధ దంపతులకు కేవీఎస్ సేవా ట్రస్టు అండగా ఉంటుందని శ్రావణ్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు దాసరి శివ, ఊదరి రాజ్‌కుమార్, ప్రేమ్‌రాజ్, దాసరి ప్రవీణ్, ఊదరి విజయ్, దాసరి మనోహర్, సాయికుమార్, భాను, గణేశ్, వేదాన్ష్, గడ్డం వివేక్, నాగరాజు, ఉదయ్, శివ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ చైర్మెన్ గొంగిడి మహేందర్‌రెడ్డి సమక్షంలో మండలంలోని గొలనుకొండ గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ యువకులు , ఆయన నివాసం వద్ద బీఆర్‌ఎస్‌లో చేరారు.పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు.బీఆర్‌ఎస్‌లో చేరిన వారిలో బోడ.నరేష్ ,బాకి.రాజేష్, రాజశేఖర్, నాగార్జున ,సంజయ్, బైరపాక.వెంకటేష్, ముత్యాల సాయిలు ఉన్నారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ మారుపెల్లి.భిక్షపతి, బీఆర్‌ఎస్ గ్రామ శాఖ నాయకులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలకు సీఐటీయూ మద్దతు

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

స్థానిక ఎంపీడీవో కార్యాలయం ముందు అంగన్వాడీల నిరసన దీక్ష శనివారంతో ఆరో రోజుకు చేరుకుంది.ఈ సందర్భంగా సమ్మె శిబిరాన్ని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి,సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు మహ్మద్ పాష మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడి9 ఏండ్లు దాటుతున్నా ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కేసీఆర్ ప్రభుత్వం విఫలమైందని దుయ్యబట్టారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి పాషా,చిన్న కొండూరు ఎంపీటీసీ చిన్నబోయిన వెంకటేశం,సీఐటీయూ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆదిమూలం నందీశ్వర్,బత్తుల దాసు, గ్రామపంచాయతీ యూనియన్ నాయకులు మాంద్ర శీను,గుండెటి పాపయ్య అంగన్వాడి యూనియన్ నాయకురాలు సఫియా బేగం, జయప్రద,అరుణ,జ్యోతి,సునీత,రోహిస్, తదితరులు పాల్గొన్నారు.

అధికారుల వేధింపులు ఆపాలి

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

అత్రం రంబాబాయ్ మృతి ఐసిడిఎస్ అధికారుల హత్యాయేనని సీఐటీయూ జిల్లా కోశాధికారి దోనూర్ నర్సిరెడ్డి విమర్శించారు.ఐసీడీఎస్ అధికారులు వేధించడం వల్లే అంగన్వాడీ టీచర్ ఆత్మహత్యకు పాల్పడిందన్నారు.ఈమె మృతి ప్రభుత్వ హత్యగా అభివర్ణించారు.శనివారం అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమ్మెలో ఆయన మాట్లాడారు.సమ్మెను ఇచ్చిన్నం చేయాలని రాష్ట్ర ప్రభుత్వము నిర్బంధ విధానాన్ని అమలు చేస్తుందన్నారు. ఇందులో భాగంగానే అదిలాబాద్ జిల్లా ఉట్నూరు మండలం. ఉమ్రి కొల్లంగూడెం లో అంగన్వాడి ఆయా వేధింపులుభరించలేక పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుందన్నారు.ఆమె కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేయాలన్నారు.ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.వేధింపులకు గురిచేసిన అధికారులపై పోలీస్ కేసు నమోదు చేసి చట్టరీత్యా చర్య తీసుకోవాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు అత్యుత్సాహం ప్రదర్శిస్తే ప్రజాప్రతికఘటన తప్పదన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ సభ్యులు విజయలక్ష్మి బి వసంత కే మంజుల జి రాణమ్మ మధ్యాహ్న భోజన కార్మిక సంఘం నాయకురాలు నీళ్ల పుష్పలత సి హెచ్ మంజుల ఎర్రోళ్ల అమృత తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ రీజియన్
ఆదివారం | సెప్టెంబర్ 17,2023 | www.navatelangana.com

మృతురాలి కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-మోత్కూర్

మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డుకు చెందిన మొలకపురి నర్సమ్మ (55)కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మృతి చెందింది.ఈ సందర్భంగా బీఆర్ఎస్ మున్సిపాలిటీ నాయకుడు, సుశ్రిత గ్రామీణ వైద్యుల సంఘం యాదాద్రి జిల్లా ఈసీ మెంబర్ డా.కోక భిక్షం ఆమె భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబసభ్యులను పరామర్శించి రూ.5 వేల ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు పంజాల మహేందర్, ఆకుల కృష్ణయ్య, దుప్పెల్లి భిక్షం, కాసగాని సత్తయ్య, మొలకపురి సత్తయ్య, కాసగాని నరేష్, వేముల వెంకన్న, కన్నె వాసు, ఎన్నేపూసల సాయి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోగల అనంతారం మోడల్ స్కూల్, జూనియర్ కళాశాలలో శనివారం విద్యార్థులు ఫ్రెషర్సడే కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు.ఎంఈఓ శాంతయ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు కళాశాల స్థాయి లోనే ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని దానికి అనుగుణంగా పట్టుదలతో కష్టపడి చదివి అత్యున్నత స్థాయికి ఎదగాలని సూచించారు. ఈ సందర్భంగా మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ వేముల బాలరాజు గారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు మంచి నడవడిక అలవర్చుకోవాలని తెలిపారు. ఈ కళాశాలలో చదివిన పూర్వ విద్యార్థులు ఉన్నత స్థానంలో ఉన్న సందర్భాన్ని గుర్తుచేశారు. జూనియర్ విద్యార్థులకు స్వాగతం పలికే ఈ కార్యక్రమం ఆటపాటలతో ఆద్యాంతం ఉల్లాసంగా ఉత్సాహ భరితంగా సాగింది. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్, జూనియర్ కళాశాల ఉపాధ్యాయులు అందరూ పాల్గొన్నారు.

వీరులకు వందనం...!

- సామాన్యులే సాయుధులై....!!
- పోరాటాల ఖిల్లా నల్గొండ జిల్లా
- నైజాం సర్కార్‌ను ఎదిరించిన గడ్డ
- వెట్టి చాకిరికి వ్యతిరేకంగా సాగిన పోరాటం
- నేడు వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం దినోత్సవం



నవతెలంగాణ-మిర్యాలగూడ

వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం చరిత్రలో నిలిచిపోయింది. భూస్వాములకు నైజం నవాబులకు వ్యతిరేకంగా పోరాటం చేసిన గడ్డగా నల్లగొండ జిల్లా పేరుగాంచింది. నైజాం నవాబును పరుగులు పెట్టించిన ఎందరో వీరులు నల్లగొండ జిల్లాకు చెందిన వారు కావడం జిల్లాకే గర్వకరణం.ఆనాడు సాగిన సాయుధ పోరాటంలో ఎందరో వీరులు అమరులయ్యారు. వారు చేసిన సాయుధ పోరాటం నేటికి చిరస్మరణీయంగా నిలిచింది. ఆనాడు జరిగిన మహోత్తర పోరాటాన్ని స్మరించుకుంటూ సెప్టెంబర్ 17న వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట దినోత్సవం నిర్వహించు కుంటున్నాం. నాడు జరిగిన పోరాటాలను గుర్తు చేసుకుంటూ వీర తెలంగాణ రైతంగ సాయుధ పోరాటం దినోత్సవం సందర్భంగా నవతెలంగాణ ప్రత్యేక కథనం.

గ్రామాలలో సాయిధ దళాలుగా ఏర్పడి

ఉమ్మడి నల్గొండ జిల్లాలో వీర తెలంగాణ రైతంగ సాయుధ పోరాటం విస్తృతంగా సాగింది. జిల్లాలోని నాలుగు వైపులా ఉన్న ప్రధాన పట్టణాలతో పాటు గ్రామాలలో అన్ని గూడలలో వీరోచిత పోరాటం సాగింది. భూస్వామ్యులకు కొమ్ముకాస్తున్న నైజం నవాబులను పరుగులు పెట్టించిన గడ్డగా నల్గొండ జిల్లా పేరుగాంచింది. గ్రామాలలో కమ్యూనిస్టు పార్టీ నేతృత్వంలో సాయిధ దళాలుగా ఏర్పడి నిరుంకుశ పాలనకు చమరీగీతం పాడిన మట్టి మనుషులు ఎందరో జిల్లాలో అమరులయ్యారు. నిజాం రజాకాలను ఎదుర్కొని లేవీగల్లా, భూమి, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం రైతాంగ దళాలుగా ఏర్పడి నిజాం పై పోరు నడిపారు. ఉమ్మడి జిల్లాలో నల్గొండ, మిర్యాల గూడ, సూర్యాపేట, తోపు చర్ల, మొల్కపట్నం, నకిరేకల్, హాలియా, భువనగిరి ఆలేరు, వలిగొండ, ఆత్మకూర్, హుజూర్నగర్, కోదాడ, గరిడేపల్లి, చిలుకూరు, చండూరు మునగాల, మునుగోడు, నారాయణపురం, దేవరకొండ, డిండి, చందంపేట, చౌటుప్పల్, చిట్యాల, రామన్నపేట తో అనేక ప్రాంతాలను కేంద్రాలుగా ఏర్పాటు చేసికొని అనేక ఉద్యమాలు సాగించారు.

రావులపెంటలో తొలి సభ...

అప్పట్లో తోపుచర్ల పిర్క లోని రావులపెంట కేంద్రంగా చర్ల సీతారామరెడ్డి తోపాటు నారబోయిన నర్సయ్య గట్టిగొప్పుల రాంరెడ్డి కలిసి మొదటిసారిగా రావులపెంటలో సభ నిర్వహించారు. అనంతరం ధరణికోట సుబ్బయ్య గుంటి వెంకట నరసయ్య అవి రెండ్ల ఎల్లయ్య జిన్నే పెద్ద సత్తిరెడ్డి రాంనర్సయ్య, దొంతిరెడ్డి వెంకటరామిరెడ్డి, చిన్నారెడ్డి ,పాలగోని గోపయ్య, అవిరేండ్ల రామచంద్రయ్యతో కలిసి ఉద్యమ రూపకల్పన చేశారు. వేములపల్లి మండలంలోని పాములపాడు ఆమనగల్లు గ్రామాల్లో కూడా బహిరంగ సభలు జరిగాయి కాగా నిజం వారికి వ్యతిరేకంగా పోరాటం నిర్వహిస్తున్న చల్ల సీతారామరెడ్డిని పట్టుకోవడానికి ఒక రోజు మాట వేశారు కానీ ఆ గ్రామ ప్రజలందరూ కలిసి నిజాం కు వ్యతిరేకంగా వారి స్థావరంపై దాడి చేయడంతో నిజాం పోలీసులు పారిపోయారు నిజాం సైన్యాన్ని తరిమికొట్టిన చరిత్ర రావులపెంట గ్రామానికి దక్షిణంవైపు నేటికీ ఆ ఆనవాళ్ళు చెక్కుచెదరకుండా పోరాటానికి చిహ్నంగా చరిత్రకు నిలువెత్తు సాక్ష్యంగా నిలిచింది. రావులపెంటలోని భూస్వామ్య కుటుంబంలో పుట్టిన చల్లా సీతారాం రెడ్డి నిజాం నవాబులను ఎదిరించేందుకు ఎన్నో క్యాంపులు నిర్వహించి వారి స్థావరాలపై దాడులు చేశారు నంద్యాల శ్రీనివాస్ రెడ్డి భీమిరెడ్డి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో క్యాంపుల్లో ఎంతోమంది తలదాచుకునేవారు నిజాం పోలీసులు రావులపెంట, ఆగామోత్కూర్, తడకమల్ల గ్రామాల్లో చొరబడి దాడులు చేసేవారు.

ఆంధ్ర మహాసభ పిలుపునందుకొని...

అసువులు బాసినవారెందోరో....

దొరలు, పటేల్, పట్వారిలు దౌర్జన్య పాలనకు వ్యతిరేకంగా 1944లో భువనగిరిలో జరిగిన 12వ ఆంధ్ర మహాసభ పిలుపునందుకొని వ్యతిరేకంగా భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాటాలు నిర్వహించారు. లేవిధాన్యం తీసుకోపోకుండా నిజం ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం సాగించారు. 1946 జూలై 4న కడవెటండీలో దొడ్డి కొమరయ్య హత్య జరిగింది. 1948 ఏప్రిల్ 3 న నేటి కట్టంగూరు ప్రాంతంలోని కలిమిరా గ్రామం నుంచి ఎత్తందార్ల నాయకత్వంలో లేవీ ధాన్యం నకిరేకల్ కు తోలుకపోతున్న బండ్లను నకిరేకల్ కు తీసుకు రాకుండా ఆపిన సంఘటనలో దళ నాయకుడు పాదూరి జనార్దన్ రెడ్డి, ఆవునల్లి కృష్ణయ్య నేలకొరిగారు. అదే నెలలో నిజాం రజాకార్ల చేతిలో పసునూరి వెంకటరెడ్డి అసువులు బాసారు. అదే సంవత్సరం కడపర్తి గ్రామానికి చెందిన కాసర్ల కృష్ణారెడ్డి అనే కార్యకర్తను రజాకారులు కాల్చి చంపారు. మరోవైపు నకిరేకల్ కేతపల్లి మండలాల్లోని నోముల గుడివాడ గ్రామాలలో లేవిగేళ్లకు వ్యతిరేకంగా ఎలమంద నేతృత్వంలో ముసుకు శివారెడ్డి తో కలిసి నైజాం రజాకాలను తరిమివేశారు. ఆ దాడుల్లో కనపర్తి గ్రామానికి చెందిన కడారి సోమయ్య నోముల గ్రామానికి చెందిన పన్నాల పాపిరెడ్డి అసువులు బాసారు. 1954 నవంబర్లో నెమలిపురం గుట్టల మధ్యన వీరారెడ్డి, రామచంద్రారెడ్డి లను రజాకర్లు కాల్చిచంపారు. సాగర్ ప్రాంతంలో 1949 జనవరిలో తేప్పల మడుగులో జోనల్ కమాండర్ అల్వాల నరసింహారెడ్డి మృతి చెందారు. బీసం మట్టపల్లి వెంకటాది పాలెం దళ సభ్యుడు 1949లో చంపి వేయబడ్డాడు. నందికొండ గ్రామస్తుడు వెంకటయ్యను 1950 ఏప్రిల్ లో నెల్లికలు వద్ద కాల్చి చంపారు. మడుగుల పల్లి సమీపంలోని కుక్కడం గ్రామానికి చెందిన సైదులను 1950లో గ్రామంలోనే కాల్చి చంపారు. 1946 నవంబర్లో బాలెంల, డిసెంబర్లో పాత సూర్యాపేట, నకిరేకల్ ప్రాంతంలో ఆనాడు విద్యార్థులుగా ఉన్న కాసన గోడుకు చెందిన పసునూరి వెంకటరెడ్డి నోములకు చెందిన ముస్కు శివారెడ్డి నంద్యాల శ్రీనివాస్ రెడ్డి పాలవడపు లక్ష్మీనరసయ్య తోపాటు ఎందరో విద్యార్థులు ఆంధ్ర మహాసభ స్ఫూర్తితో ముందుకొచ్చి నకరికల్లు ప్రాంతంలో ప్రజలను చైతన్యపరిచారు.

ఉమ్మడి జిల్లాలో 12 మందికి ఉరిశిక్ష

ఉమ్మడి నల్గొండ జిల్లాకు చెందిన 12 మందికి ఉరిశిక్ష విధించగా అది తెలంగాణ 12 గా అంతర్జాతీయంగా సంచలనం రేపింది. ఉమ్మడి జిల్లాలోని అక్కినే పల్లి, షాబుల్లాపురం గ్రామాల్లో జరిగిన హత్య కేసుల్లో నంద్యాల శ్రీనివాస్ రెడ్డి(నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే) దోమల జనార్దన్ రెడ్డి, గార్లపాటి రఘుపతి రెడ్డి, దూదిపాల చిన్న సత్తిరెడ్డి, మేర హనుమంతు, మాగి వెంకులు, దాసరి నారాయణరెడ్డి, వడ్ల మల్లయ్య, ఎర్రబోతు రామిరెడ్డి, మిర్యాల లింగయ్య, కల్లూరు ఎల్లయ్య, గులాం దస్తగిరి లకు ఉరిశిక్ష విధించడం జరిగింది. హైదరాబాద్ గవర్నర్ ట్రిబ్యునల్ ను వీళ్ళ కేసుపై విచారించారు ఆ విధంగా సైనిక గవర్నర్ ఆదేశాల మేరకు నల్గొండలో ఏర్పాటుచేసిన ప్రత్యేక ట్రిబ్యునల్ లో 1949 ఏప్రిల్ 7న నమోదైన క్రిమినల్ కేసులో అదే సంవత్సరం ఆగస్టు 13, 14 న ఇచ్చిన తీర్పుతో వీరికి మరణ శిక్షలు విధించారు. 1950 జనవరి 26న భారత రాజ్యాంగం అమలులోకి రాకముందే ఉరిశిక్షలు అమలు చేయాలని ప్రయత్నం చేశారు ఈ నేపథ్యంలో తీర్పు వెలువడిన 12 రోజుల్లో వారిని ఉరి తీయబోతున్నారని వార్త జాతియ, అంతర్జాతీయగా ప్రచారమైంది. ఈ క్రమంలో లండన్ నుంచి ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఆఫ్ డెమోక్రటిక్ లాయర్స్ అధ్యక్షుడు డిఎన్ ప్రింట్, బొంబాయి నుంచి డేనియల్ లతీఫ్, గణేష్ షాన్బాగ్ వంటి న్యాయవాదులు హైదరాబాద్ కు వచ్చి అప్పటి స్థానిక న్యాయవాది మనోహర్ లాల్ సక్సేనాతో కలిసి మరణాన్ని శిక్షలు ఆపే ప్రయత్నం మొదలుపెట్టారు. అంతర్జాతీయంగా ఆ 12 మంది తెలంగాణ వీరుల మరణ శిక్షలు నిలిపివేయాలని టెలిగ్రాములు, విజ్ఞప్తులు, వెల్లువెత్తాయి. చేకోస్లేవికీయా,హంగేరియన్, స్వాతంత్ర యోధుల సమైక్య, ప్రజాతంత్రల న్యాయవాదుల ప్రపంచ సమైక్య ఇలా అనేక అంతర్జాతీయ సంస్థలు వారి మరణశిక్షలు రద్దు చేయాలని అప్పటి ప్రధానమంత్రి జవహర్లాల్ నెహ్రూ కు విజ్ఞప్తి చేశారు. 1950 జనవరి 26 కు ముందు హైదరాబాద్ స్టేట్ హైకోర్టు ఇచ్చిన ఈ మరణశిక్షల కేసును సుప్రీంకోర్టులో సవాలు చేసినప్పటికీ అది వీగిపోయింది. ప్రపంచ దృష్టిని ఆకర్షించిన ఈ 12 మంది ఉరిశిక్ష కేసులో అంతర్జాతీయ న్యాయవాది డీకే ప్రింట్ స్వయంగా చేపట్టడం వల్ల విదేశీ జర్నలిస్టులు, రాయబారుల దృష్టిని బాగా ఆకర్షించింది. ఈ క్రమంలో రాష్ట్రపతి బాబు రాజేంద్రప్రసాద్ తన అధికారాన్ని ఉపయోగించి వారి మరణ శిక్షలను యావజీవ శిక్షలు గా మారుస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఆ మేరకు ఒక్కొక్కరు 6 నుంచి 8 సంవత్సరాలు జైలు శిక్ష లు అనుభవించి 1956లో కొందరు, 1958లో మరికొందరు విడుదలయ్యారు. తెలంగాణ చరిత్రలో అతి ముఖ్యమైన ఈ ఉదాంతం తెలంగాణ 12 కు తగిన ప్రాముఖ్యత దక్కలేదు.



మట్టి వినాయకులను పూజిద్దాం

- కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి

నవతెలంగాణ-భువనగిరిరూరల్

మట్టి వినాయకులను పూజిద్దామని, పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యం అవుదామని కలెక్టర్ టి.వినయ్‌కృష్ణారెడ్డి అన్నారు.శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ, రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో మట్టి గణపతి విగ్రహాల ఉచిత పంపిణీ కార్యక్రమం చేపట్టగా ముఖ్యఅతిథిగా హాజరై, మట్టి గణపతి విగ్రహాలను పలువురికి అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక చవితి పండుగలో మట్టి గణపతి విగ్రహాలను పూజిద్దామని, పర్యావరణ పరిరక్షణలో అందరం పాలుపంచుకుందామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ భాస్కరరావు, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి యాదయ్య, ఉమ్మడి నల్గొండ జిల్లా పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఏఈ సాజీనా, కలెక్టరేట్ పరిపాలన అధికారి జగన్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మూడోసారి సీఎంగా కేసీఆర్ ఉంటేనే అభివృద్ధి,సంక్షేమం




- తుంగతుర్తి ఎమ్మెల్యే కిషోర్‌కుమార్

మోత్కూరు:పోరాడి సాధించుకున్న తెలంగాణలో ఎవరూ ఊహించనంతగా అభివృద్ధి జరుగుతుందని, ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని, మూడోసారి సీఎంగా కేసీఆర్ ఉంటేనే అభివృద్ధి, సంక్షేమ పథకాలు కొనసాగుతాయని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ అన్నారు. మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని అంబేద్కర్ నగర్‌లో రూ.9.50 లక్షలతో నిర్మించిన ఎస్సీ కమ్యూనిటీ హాల్ భవనాన్ని శనివారం ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు.ఏ కులాన్ని, మతాన్ని, వర్గాన్ని వదిలిపెట్టకుండా రాష్ట్రంలోని సకల జనుల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ పరిపాలన చేస్తున్నారన్నారు. ప్రజల ఆశీస్సులతో రెండుసార్లు సీఎంగా కేసీఆర్ ప్రజల అభివృద్ధి కోసం ఎలాంటి పైరవీలు, పంచాయతీలకు తావు లేకుండా ఆయన దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరించారన్నారు. ప్రజలు ఎవరు తమకు ఇది కావాలని అడగకముందే ప్రజల మనస్సెరిగి పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని తెలిపారు. మోత్కూర్ మున్సిపాలిటీకు రూ.10 కోట్ల చొప్పున నిధులు మంజూరు చేశారని, ఆ నిధులతో మున్సిపాలిటీలో మిగతా అభివృద్ధి పనులు జరుగుతాయని చెప్పారు. ఆసరా పింఛన్లు, కళ్యాణ లక్ష్మి, రైతుబంధు, రైతు బీమా, దంత బంధు, గృహ లక్ష్మీ లాంటి పథకాలు కుల మతాలకతీతంగా ప్రజలకు అందుతున్నాయని, ఈ పథకాలన్నీ కొనసాగాలన్నా, మోత్కూర్, అడ్డగూడూరు మండలాలు ఇంకా అభివృద్ధి చెందాలన్నా తుంగతుర్తిలో మూడోసారి బీఆర్ఎస్ ను గెలిపించి సీఎంగా మూడోసారి కేసీఆర్ ఉంటేనే ఇవన్నీ సాధ్యమవుతాయని, ప్రజలు మూడోసారి కేసీఆర్ ను గెలిపించడానికి కంకణబద్దులై ఉండాలని కోరారు. అనంతరం 12వ వార్డుకు చెందిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరగా వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తీపిరెడ్డి సావిత్రిమేఘారెడ్డి, వైస్ చైర్మన్ బొల్లేపల్లి వెంకటయ్య, మార్కెట్ మాజీ చైర్మన్ కొణతం యాకూబ్ రెడ్డి, ఓయూ జేఏసీ నాయకుడు మర్రి అనిల్‌కుమార్, బీఆర్ఎస్ మండల, మున్సిపాలిటీ అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్, బొడ్డుపల్లి కళ్యాణ్ చక్రవర్తి, కౌన్సిలర్లు కారుపోతుల శిరీష, మలిపెద్ది రజిత, లెంకల సుజాత, కూరేళ్ల కుమారస్వామి, వనం స్వామి, నాయకులు డా.గుర్రం లక్ష్మీనర్సింహా రెడ్డి, కందుల విక్రాంత్, దాసరి తిరుమలేష్, మర్రి ఆనందం, గుంటి దేవా, బోడ శ్రీను, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

నిజాం ప్రభుత్వాన్ని ఎదురొడ్డి పోరాడిన వీరశాలి దాసరి కోటయ్య

- గుర్తించని ప్రభుత్వాలు

నవతెలంగాణ-సూర్యాపేట



నిజాం ప్రభుత్వాన్ని రజాకార్లను గడగడలాడించి వారి గుండెల్లో నిద్రపోయిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు దాసరి కోటయ్య చివరి దశలో మట్టి గోడల మధ్యనే దీనావస్థలో తనువు చాలించారు.నిజాం ప్రభువు కబంధహస్తాల నుండి తెలంగాణ ప్రజల ధన, మాన ప్రాణాలను కాపాడిన ధీర శాలి.. అనర్హులు అందరికీ పెన్షన్ ఇచ్చిన ప్రభుత్వాలు పోరాట యోధుడికి మాత్రం ఫ్రీడమ్ ఫైటర్ పెన్షన్ ఇవ్వడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించాయి. జిల్లాలోని నూతనకల్ మండలం వెంకేపల్లి (ఎలకపల్లి) గ్రామానికి చెందిన దాసరి కోటయ్య యుక్త వయసు నుండే సాయుధ పోరాటానికి ఆకర్షితుడయ్యారు.ఈ నేపథ్యంలోనే తెలంగాణ పోరాట యోధుడు భీమిరెడ్డి నరసింహారెడ్డి దళంలో సెంట్రీ గా పనిచేస్తున్న బండెనక బండి కట్టి పదహా రేడ్ల బండి కట్టి ఏ బండిలో వస్తావు కొడకో నైజాం సర్కరోడా అనే పాట సృష్టికర్త నాగేల్లి యాదగిరి దళంలో కోటయ్య సభ్యుడిగా చేరారు. నాటి రజాకార్ల లాఠీ , తూటా దెబ్బలను ధైర్యంగాఎదుర్కొన్నారు.ప్రధానంగా నాటి పోరాటాలలో తుపాకీ పేల్చిన వారిలో కోటయ్య కీలకంగా పేరుగాంచాడు. పలుమార్లు జైలుకి వెళ్ళారు. నిజాం సర్కార్ పెట్టిన చిత్రహింసలకు గురయ్యారు.వాటిని పంటి పట్టున బిగబట్టి పోరాటాలు చేసిన వీర సైనికుడు కోటయ్య. నాడు గన్ పెట్టి నిజాం ప్రభువును ఎదురొడ్డి పోరాడిన సైనికుడు కోటయ్య చివరి దశలో మాత్రం సొంత గ్రామంలో దుర్భర జీవితం గడిపారు. భార్య అచ్చమ్మ యాభై ఏళ్ల కిందటే చనిపోయింది. కూతుళ్ళు ఎల్లమ్మ, సూరమ్మ లు అత్తారింటికి వెళ్లి పోయారు. కుమారులు రామస్వామి, ముత్తయ్య లు బతుకుదెరువు కోసం కుటుంబాలతో వలస వెళ్లారు. ఇక మిగిలిన కోటయ్య తనకు చెందిన మట్టి గోడల మధ్యనే కొన్నేండ్లుగా అర్ధాకలితో పరితపిస్తూ గడిపారు. ఈ క్రమంలోనే గ్రామస్తులు పూటకు ఒక్కరు చొప్పున కోటయ్య గ్రామస్తులు అన్నం పెడుతూ వచ్చారు.ఈ క్రమంలో అతనికి మాత్రం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి సహాయం అందలేదు.కొన్నేళ్ల కిందట ఫ్రీడమ్ ఫైటర్ పెన్షన్ కోసం కేంద్ర ప్రభుత్వానికి దరఖాస్తు కూడా చేసుకున్నారు.ఆ పెన్షన్ మంజూరు కాకపోవడంతో పాటు ఎందరో అనర్హులు తన కళ్ళ ఎదుట పెన్షన్లు ఎత్తు కుంటూ దర్జాగా జీవిస్తుంటే నిజమైన పోరాటం చేసిన తన పై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించకపోవడం పట్ల కోటయ్య మనోవేదనకు గురయ్యారు.ఈ క్రమంలోనే పెన్షన్ అందుకో కుండానే స్వగ్రామంలో కన్నుమూశాడు. తెలంగాణ సాయుధ పోరాటంలో ప్రాణాలొడ్డి పోరాడిన పోరాట యోధులకు రాష్ట్రం ఏర్పడిన తర్వాత వారి దుర్భర పరిస్థితి అగమ్యగోచరంగా గడిచింది. రాష్ట్ర ప్రభుత్వం అయినా కనీసం ఆ పోరాట యోధుల జ్ఞాపకాలను స్మరిస్తూ నేటి తరానికి దిక్సూచిగా నిలవాలని పలువురు కోరుతున్నారు.

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ఫలితమే వెట్టిచాకిరి విముక్తి



- కమ్యూనిస్టు సీనియర్ నాయకులు పారేపల్లి వెంకయ్య

నవతెలంగాణ-చివ్వెంల

భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం నాడు సాగిన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం కమ్యూనిస్టుల నాయకత్వంలో జరిగిందని, ఆ పోరాటానికి వారసులు ఎర్ర జెండా బిడ్డలేనని కమ్యూనిస్టు సీనియర్ నాయకులు పారేపల్లి వెంకయ్య అన్నారు.శనివారం బండమీది చందుపట్ల గ్రామంలో నవతెలంగాణ ప్రతినిధితో ఆనాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం గురించి తన అనుభవాలను పంచుకున్నారు.ఆంధ్రా మహాసభ, కమ్యూనిస్టులు ఆనాడు బ్రిటీషర్లు, నిజాం, దేశ్‌ముఖ్‌లకు వ్యతిరేకంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం చేశారన్నారు. దాని ఫలితంగానే హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనమైందన్నారు.కులమతాలతో సంబంధం లేకుండా భూమి కోసం, విముక్తి కోసం జరిగిన చారిత్రక తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం జరిగిందని తెలిపారు.దేవులపల్లి రంగారావు ఆధ్వర్యంలో బండమీద చందుపట్ల గ్రామంలో పశువులు కాసే పిల్లలకు రాత్రి వేళలో చదువు నేర్పించే వారమని తెలిపారు. కొరియర్ గా ఉంటూ దళ సభ్యులకు, నాయకులకు సమాచారాన్ని చేరవేసే వాడిని తెలిపారు. దళ సభ్యులు, పార్టీ నాయకులు వచ్చినప్పుడు గ్రామంలోని ప్రతి ఇంటికివెళ్లి అన్నం అడుక్కొని వచ్చి వారికి పెట్టేవారిమని, ఖమ్మంలో జరిగిన 12వ ఆంధ్ర మహాసభకు ఎన్నో అడ్డంకులు ఎదురైనా వాటన్నింటిని ఎదుర్కొని సభకు హాజరై సభలో నాయకులు చెప్పిన ప్రసంగాలను విని ప్రజలను చైతన్య పరచడం జీవితంలో మర్చిపోలేనని, నాటి కష్టాలను, అనుభవాలను గుర్తు చేసుకొన్నారు.

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు కొలిశెట్టి వెంకయ్య

నవతెలంగాణ-సూర్యాపేట



తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో కొలిశెట్టి వెంకయ్య భీమ్‌రెడ్డి నర్సింహారెడ్డి దళంలో కీలకమైన పాత్ర పోషించారు. ఆయన జాజిరెడ్డిగూడెం మండలం తిమ్మాపురం గ్రామంలో తల్లిదండ్రులు కొలిశెట్టి వెంకటనర్సయ్య రామనర్సమ్మలకు 1918లో జన్మించారు.వ్యవసాయ పనుల్లో తల్లిదండ్రులకు చేదోడుగా వెంకయ్య వెళ్లేవారు.ఈ క్రమంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం గ్రామాల్లో ఉవ్వెత్తున ఎగసిపడుతుంది.అప్పుడు తెలంగాణ పోరాట యోధుడు భీంరెడ్డి నర్సింహారెడ్డి గ్రామాల్లో దళాలు ఏర్పాటు చేసి భూస్వాములు,నిజాం నవాబుకు వ్యతిరేకంగా వీరోచిత పోరాటాలు చేస్తున్నారు.కాగా యుక్త వయస్సులో ఉండగానే వెంకయ్య భీంరెడ్డి నర్సింహారెడ్డి పోరాట పటిమకు ఆకర్షితులయ్యారు.దీంతో భీంరెడ్డి దళంలో ఆయన చేరారు.వెంకయ్య చేరికతో ఆయా గ్రామాల్లో రజాకార్ల కు వ్యతిరేకంగా పోరాటాలు తీవ్రంగా చేపట్టారు. ఇందులో భాగంగా రజాకార్లకు వ్యతిరేకంగా మొట్టమొదటిగా తిమ్మాపురంలో గ్రామ రక్షణ దళం ఏర్పాటు చేశారు.భీంరెడ్డి ఆదేశాలతో దళాన్ని బలోపేతం చేస్తూ రజాకార్ల చర్యలను ప్రతిఘటిస్తూ వారిని తరిమికొట్టారు. ఈ పోరాటాల్లో భాగంగానే భూస్వామి వ్యతిరేక పోరాటాన్ని ఉధృతం చేశారు. ఇందులో భాగంగా పాలకుర్తిలో విసునూరు రామచంద్రారెడ్డి, పాత సూర్యాపేట, కోటపాడు తదితర గ్రామాల్లో జరిగిన భూస్వామ్య వ్యతిరేక పోరాటాలలో ఆయన పాల్గొన్నారు.భూస్వామ్య వ్యవస్థకు రజాకార్ల కు వ్యతిరేకంగా పోరాటాలు తీవ్రంగా చేయడంతో వెంకయ్య ను ఎలాగైనా పట్టుకోవాలని ఆనాడు రజాకార్ల మూకలు ప్రయత్నాలు చేశాయి.దీంతో వెంకయ్య మూడు సంవత్సరాల అజ్ఞాతవాసం లోకి వెళ్లారు.అనంతరం వచ్చిన తర్వాత జరిగిన పోరాటాల్లో పాల్గొన్నారు.ఈ నేపథ్యంలో ఖమ్మం, ఔరంగాబాద్, జాల్నా జైళ్లలో ఆయన మూడేండ్లకు పైగా జైలుజీవితం గడిపారు. అనంతరం ఆయన ఉద్యమాల్లో పాల్గొంటూ ప్రజల పక్షాన నిలబడే వారు.కాగా 1964 సంవత్సరం లో పార్టీ చీలిక సమయంలో ఆయన సీపీఐ(ఎం) వైపు నిలబడి చివరిదాకా పార్టీలో సభ్యుడిగా కొనసాగారు.ఈయనకు ఇద్దరు కుమారులు, ఒక కూతురు ఉన్నారు.వీరిలో పెద్ద కుమారుడు కొలిశెట్టి యాదగిరిరావు విద్యార్థి దశ నుండి ఎస్ఎఫ్ఐ ఉమ్మడి నల్లగొండ జిల్లా కార్యదర్శిగా పని చేశారు.అనంతరం ఉమ్మడి నల్లగొండ జిల్లా సీఐటీయూ కార్యదర్శిగా పనిచేశారు.ప్రస్తుతం ఆయన సూర్యాపేట జిల్లా పార్టీ కార్యదర్శివర్గ సభ్యులుగా పనిచేస్తున్నారు.అదేవిధంగా వెంకయ్య మరో కుమారుడు ప్రజానాట్యమండలిలో పనిచేస్తున్నారు.కాగా 1996 వ సంవత్సరంలో వెంకయ్య అనారోగ్యంతో పరమపదించారు. ఆయన మృతితో ఫ్రీడమ్ ఫైటర్ పెన్షన్‌ను ఆయన భార్య వజ్రమ్మకు ప్రభుత్వం ఇవ్వడం జరిగింది.ఈ క్రమంలో వజ్రమ్మ అనారోగ్యంతో ఈ సంవత్సరం జనవరిలో కన్ను మూశారు.కాగా ఆమె పార్థివదేహాన్ని కుటుంబ సభ్యులు సూర్యాపేటలోని మెడికల్ కళాశాలకు అప్పజెప్పారు.

ప్రభుత్వ విఫ్ సునీతకు సన్మానం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు శాసన సభ్యురాలు , రాష్ట్ర ప్రభుత్వ విప్పు, గొంగిడి.సునీత మహేందర్‌రెడ్డికి ,ఆలేరు పట్టణంలో శనివారం, క్యాంపు కార్యాలయం ఆవరణలో పటేల్‌గూడెం మాజీ ఎంపీటీసీ పిక్క. శ్రీనివాస్ ఆధ్వర్యంలో శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. గ్రామంలో అసుర్‌ఖానాకు నిధులు కేటాయించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఎండి.కాసిం, బండ. జహంగీర్, వెంట్రుక. మధు, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.



ఓటుహక్కుపై అవగాహన కలిగి ఉండాలి

నవతెలంగాణ-నాగారం

ప్రతిఒక్కరూ ఓటుహక్కుపై అవగాహన కలిగి ఉండాలని తహసీల్దార్ బ్రహ్మయ్య అన్నారు.శనివారం నాగారం మండల పరిధిలోని నాగారం బంగ్లా మీసేవ వద్ద ప్రజలకు ఓటు హక్కు పై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు ఓటు హక్కును నమోదు చేసుకోవాలని సూచించారు. గతంలో ఓటు హక్కు కలిగి ఉన్నవారు ఓటర్ లిస్టులో తమ పేరును ఉందా లేదా అని నిర్ధారణ చేసుకోవాలన్నారు.అనివార్య కారణాలవల్ల ఓటర్ లిస్ట్ నుండి పేరు తొలగించబడితే తిరిగి ఓటు హక్కు నమోదు చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ షాహినాభేగం, శోభ,నాగయ్య తదితరులు పాల్గొన్నారు.



ఉద్యమాల ఖిల్లా... భువనగిరి జిల్లా..

- నేడు బ్రాహ్మణ పెల్లి మొదలుకొని కొలనుపాక వరకు కళాజాతా
- నేటి యువతరం తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను చదవాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్

నవతెలంగాణ-భువనగిరిరూరల్

యాదాద్రి భువనగిరి జిల్లా ఉద్యమాల ఖిల్లా అని, భువనగిరి జిల్లా కేంద్రంగా ఆంధ్ర సభ మొదలుకొని జరిగిన పోరాటం యావత్ తెలంగాణకి భువనగిరి సభ దిక్సూచిగా మారింది. భువనగిరి జిల్లా కేంద్రంలో కమ్యూనిస్టు పార్టీల నాయకులు భువనగిరి, ఆలేరు, రాజాపేట, గుండాల, మోత్కూరు, రామన్నపేట, బీబీనగర్, వలిగొండ పోచంపల్లి, నారాయణపురం, యాదగిరిగుట్ట ప్రాంతాలలో దళాలలో చురుకుగా పనిచేసి నాయకత్వం వహించిన వారు ఉన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో సభ్యులుగా, కొరియర్ గా పనిచేసిన వారు కోకోలలుగా ఉన్నారు. ఇప్పటికి ఇవాళ వారసులు జీవించి ఉన్నారు. భువనగిరి జిల్లాలో జరిగిన పోరాటం ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉన్నది ఆ



వారసత్వాన్ని పునికిపుచుకొని జిల్లాలో కమ్యూనిస్టు పార్టీలు ప్రధానంగా సిపిఎం ప్రజా ఉద్యమాలను నిర్మిస్తుంది. జిల్లాలో నాటి పోరాట ఘట్టానికి వాస్తవాలను ప్రజలకు వివరించేందుకు, అదే సందర్భంలో బిజెపి, మతోన్మాద శక్తులు వక్రీకరించి చరిత్రను ప్రచారం చేస్తున్నారని, ఈ ప్రచారాన్ని ఎండ గట్టి ఎందుకు ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా సిపిఎం శ్రేణులు గ్రామ గ్రామాన నాటి త్యాగాలను, వాటి ఫలితాలను ప్రజలకు వివరిస్తూ వారోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు.

నేడు కళాజాతా ఆధ్వర్యంలో సాయుధ పోరాట వారోత్సవాలు...

ఈనెల 17న అనగా ఆదివారం రోజున పోచంపల్లి మండలంలోని పిల్లాయిపల్లి , వెంకిర్యాల, బ్రాహ్మణ పల్లి, భువనగిరి మండలంలోని నాగిరెడ్డిపల్లి, వలిగొండ మండలంలోని సుంకిశాల పులిగిల్ల, ఆలేరు, కొలనుపాక వరకు కళాబృందంతో ఊరేగింపు నిర్వహించి, ఘనంగా వారోత్సవాలను నిర్వహిస్తున్నారు. నాటి వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు సిపిఎం పార్టీ కృషి చేస్తుంది. ఇప్పటికీ అధిక గ్రామాలలో సిపిఎం పార్టీ నాయకులు వెళ్లి అక్కడ అమరవీరుల చిహ్నాల వద్ద అరుణాంజలి ఘటించి, సభలు సమావేశాలు నిర్వహించారు.

జిల్లాలో చరిత్రత్మకా పోరాట ఘట్టాలు..

యాదాద్రి భువనగిరి జిల్లాలో గుండాల మండలంలోని రేణిగుంటలో చింతలపూడి రామిరెడ్డి విరోచిత పోరాటం చేసి వందల మంది నిజాముస్కరులను చంపి తను బలైనాడు ఆ వీరుని విజయ గాథలను ఇప్పటికీ బుర్రకతల రూపంలో యక్షగాన రూపంలో కళాకారులు ఆడుతూ, పాడుతూ ప్రచారం చేస్తుంటారు. గుండాల మండలం మర్రి పడగ గ్రామంలో గజ్జలి మల్లయ్య ను చెట్టుకు కట్టి చంపేశారు. ఆ చెట్టు ఇప్పటికి సజీవ సాక్ష్యంగాను మిగిలి ఉంది. సింగారం రాజయ్య, గాదే రాజును మోత్కూరు వాగులో రజాకార్లు చంపి, బొంద పెట్టారు. పులిగిల్ల చరిత్రత్మకా గ్రామంలో ఏడుగురు యోధులు నెలకొరిగారు. బ్రాహ్మణ పెల్లి లో కోదండరామిరెడ్డి పెద్దన్న పోరాటం చేసి, నిజాం సైన్యాన్ని మట్టు బెట్టడంలో విరోచితంగా పోరాటం చేశారు. రావి నారాయణరెడ్డి, కట్కూరి రామచంద్రారెడ్డి, కట్కూరి సుశీల, కాచం కృష్ణమూర్తి ,దుంపల మల్లారెడ్డి, మైసిరెడ్డి నరసింహారెడ్డి, గంప వెంకయ్య లాంటి ఎందరో వీరులకు జన్మనిచ్చింది ఈ భువనగిరి జిల్లా.

నేటి యువకులు తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను చదవాలి
సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్

నేటి యువత తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను చదవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ భువనగిరి జిల్లా ప్రజలకు తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా పిలుపునిచ్చారు. నాటి తెలంగాణ సాయుధ పోరాటం సామాన్యుల పోరాటమని అభివర్ణించారు. ఒకవైపు నిజాం సైన్యం, భారత సైన్యం, రజాకారులు, జమీందారులు ఉంటే, మరొకవైపు పేద రైతులు, కూలీలు, సామాన్యులు జరిపిన పోరాటమే తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం వలన కౌలుదారులకు రక్షణ చట్టం వచ్చిందన్నారు. దున్నేవాడికి భూమి వచ్చిందన్నారు. పేద ప్రజలకు వేట్టి చాకిరి నుంచి విముక్తి లభించిందనీ, సామాన్యులు సగర్వంగా నిలబడేలా ఎర్రజెండా పనిచేసి, నేటి యువతకు ఆదర్శంగా నిలిచిందన్నారు. మహెూత్తరమైన తెలంగాణ సాయుధ పోరాటంలో విరోచితంగా పోరాడిన అమరుల త్యాగాలను స్మరిస్తూ, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు సిపిఎం శ్రేణులతో పాటు సాయుధ పోరాట వారసులు వారోత్సవాలలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.



కలిమెర గ్రామ గడ్డపై జరిగిన బలిదానం

- రాచకాల్వను దారి మళ్ళించడంతో ప్రారంభమైన పోరాటం
- పోరాట యోధులను చంపిన గుర్రం జవానులు
- కమ్యూనిస్టులకు అవకాశమిస్తే మీ పని ఇంతే అని హెచ్చరించిన జావానులు
- గ్రామంలో పెద్ద విషాదంగా మిగిలిపోయిన సంఘటన
- సుదీర్ఘకాలం గ్రామపంచాయతీ అధికారాన్ని చేజిక్కించుకున్న కమ్యూనిస్టులు
- గ్రామానికి స్వేచ్ఛ వాయువులను అందించిన వీరయోధులు

నవతెలంగాణ-నల్లగొండకలెక్టరేట్

నల్లగొండ జిల్లా కట్టంగూరు మండల కేంద్రానికి మూడు కిలోమీటర్ల దూరంలో కలిమెర గ్రామం ఉంది. కలిమెరా చెట్లు అధికంగా ఉన్నందున కలిమెరుగ పేరు వచ్చిందని కొందరు అంటుంటారు. నేటికీ అక్కడ ఉన్న గుట్టపై కలిమర చెట్లు ఉండడం గమనార్హం. పేద, మధ్యతరగతి జనాలే ఇక్కడ ఎక్కువ. అయితే దొర మునుకుంట్ల గ్రామస్తుడు కావడం వల్ల పెద్దగా పెత్తనం కనిపించకపోయేది. గ్రామంలో సంపన్న రెడ్లు, పేద రెడ్లు, ఇతర చేతివృత్తుల వారు కలిసి సహజీవనం సాగించేవారు. ఈ గ్రామానికి కాకతీయ కాలంనాటి రాచకాలువ ఉత్తర, పశ్చిమంగా వెళ్ళేది. ఆ నీళ్ల కుంటలకు చెరువుకు ఉపయోగపడేవి. కాలక్రమంలో ఆ కాలువ దారి మళ్లించి వరడా, దుగునవెల్లి మీదుగా వెళ్ళేటట్లు నైజాం కాలంలో ఏర్పాటు చేశారు. దీంతో ఈ గ్రామానికి నీటి వనరు తగ్గింది. తుదకు పడమటి వైపు నుంచి వచ్చే వరద కుంటలోకి పోకుండా దుగునవెల్లి కి పోయే దారిలో గండిపడి ఊరిలో నుంచి వరద కట్టంగూరు చెరువులోకి పోయేది. కనీసం గండి పూడ్చి వరదను కుంటలోకి మళ్ళించే ప్రయత్నం జరగలేదు.

ఈ దశలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ప్రారంభమైంది. గ్రామంలోని యువకులు ఈదులూరు గ్రామస్తులతో కలిసి బూరుగు అంజయ్య, కల్లు రామచంద్రారెడ్డి వచ్చి ఎర్రజెండా ఎగరవేసి దళం ఏర్పాటు చేశారు. అప్పుడే రెండవ ప్రపంచ యుద్ధం ముగిసిన సందర్భంగా సైన్యం లోకి వెళ్లిన పాదూరు జానపారెడ్డి గ్రామంలోకి వచ్చి చేరాడు. ఆయనకు తోడు కౌంసలి కిష్టయ్య, సాకలి లింగయ్య, మొదలగువారు తోడై దళంలో చేరారు. వీరు చుట్టుప్రక్కల గ్రామాలలో ఉద్యమం సాగించారు. పోలీసు పటేల్ గోపాల్ రెడ్డి గ్రామం వదిలి కట్టంగూరులో మకాం పెట్టాడు. వెట్టిచాకిరీ లేకుండా చేసి, గీత కార్మికుల నుండి ఉచితంగా కల్లు అనుభవించే విధానాన్ని రద్దు చేశాడు. బాల సంఘం ఏర్పాటు చేసి చుట్టుపక్క గ్రామాలకు పంపి సమాచారం సేకరించేవారు. 1948 మార్చ్, ఏప్రిల్ నెలలో దళం ఊరేగింపు తీసి ఊరు బయట పడుకునేవారు. గ్రామానికి 100 మీటర్ల తేట్టకుంట తెగిపోయి గండిపడి ఉండేది. ఆ పక్కనే ఓ బండ ఉండేది. దానిపై పడుకునే వారు. అప్పుడే జిల్లాకు దిగుమతి అయిన గుర్రాల ఫౌజ్ నకిరేకల్ నుండి కట్టంగూరుకు వచ్చి అకస్మాత్తుగా కలిమెర గ్రామం ను చుట్టూ ముట్టింది. రెండు గుర్రాలు తెగిపోయిన గండిలోకి వచ్చి నిలిచాయి. అప్పుడే నిద్రలేచిన దళసభ్యులు చూసి హెచ్చరించగా మొత్తం దళ సభ్యులు కొందరు గ్రామంలోకి.. మరికొందరు తూర్పు వైపు పరిగెత్తారు. ఇది కనిపెట్టి గుర్రం సైన్యం తూర్పు వైపు కొన్ని, గ్రామాలకు మరికొన్ని వెళ్లి వెంబడించారు. గ్రామంలోకి చేరిన వారిలో కౌంసలి కిష్టయ్య పరిగెత్తుకు వచ్చి ఓ మిద్దెపై పడుకున్నాడు. గుర్రం జవాను అటువైపు రాగా బయటపడి మిద్ద నుండి ఇంకో మిద్దెకి దూకపోయి జారీ కిందపడ్డాడు. ఇది కనిపెట్టిన గుర్రం సైనికులు దగ్గరికి వచ్చి పట్టుకొని పోయి నిర్దాక్షిణ్యంగా కాల్చి చంపాడు. మిగతా దళ సభ్యులను దొరికిన వారిని రెక్కలు కట్టి ఊరు బయటకి తీసుకువెళ్లారు. క్రిష్టయ్యను నడుముకు తాడు కట్టి ఈడ్చుకుపోయారు. పాదురి జానపారెడ్డి వరి పొలంలో దాచుకొనగా ఎవరో చెప్పిన సమాచారం తీసుకుని ఆయన వద్దకు వెళ్లి గుర్రంతో తన్నించి లేపి, కాల్పులు జరిపి చంపారు.

ఓ గుర్రపు జవాను సాకలి లింగయ్య వెంబడి పడగా అతను అతివేగంగా ఊరికి దగ్గరలో ఉన్న చిన్న వర్రె దాటి అవతల పడ్డాడు. గుర్రం వర్రె లోకి దిగటానికి వెనుకాడింది. ఊబి భయానికి వర్రె దాటలేదు. ఆ విధంగా బ్రతికిపోయాడు. మిగతా వారిని పట్టుకుని ఊరికి పడమటి వైపు ఉన్న చేలకల లో రెండు శవాలను (కిష్టయ్య, జానపద రెడ్డి) పెట్టి గ్రామ ప్రజలను బలవంతంగా పిలిచి భయభ్రాంతులకు గురిచేశారు. ఇక్కడ కమ్యూనిస్టులకు అవకాశం ఇస్తే మీ పని కూడా ఇంతే అని హెచ్చరించారు. శవాలను వాహనాలలో తీసుకొని నకరికల్ కు పోయారు. కలిమేర గ్రామంలో ఇది ఓ పెద్ద విషాదం ఇది. ఆ తర్వాత కొద్ది రోజులకే చెరువు అన్నారంలో పసునూరు వెంకటరెడ్డి, ముసుకు వెంకటరెడ్డి మొదలైన వారిని కాల్చిచంపారు. కొద్ది రోజులకే నెహ్రూ సైన్యం సంస్థానంలోకి వచ్చి వీరి పీడ విరగడ చేసింది.

ఆనాడు తప్పించుకున్న సాకలి లింగయ్య గతంలో దాడికి కారణమైన పాలూరు గోపాల్ రెడ్డిని కట్టంగూరు గ్రామంలో తెల్లవారుజామున పొలం వైపు వెళ్లడానికి బయలుదేరగా గోపాల్ రెడ్డిని నరికి అమరవీరులకు రక్తం తర్పణం చేశాడు. కలిమిరా గ్రామం కొంతకాలం కమ్యూనిస్టు పార్టీ నాయకులతో.. మరి కొంతకాలం కాంగ్రెస్ నాయకత్వంలో గ్రామపంచాయతీ అధికారాన్ని చేజిక్కించుకుంది. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత పరడ నుండి దుగునవెల్లి (రాచకాలువ) ఆసిఫ్ మెహర్ నుండి కలిమిరా గ్రామానికి నీరు వచ్చే విధంగా కృషిచేసి తేట్టకుంట మొదలగు కుంట్లను నింపడానికి ప్రయత్నం జరిగి సఫలమయ్యారు. నేడు గ్రామం ఆర్థికంగా బలపడి ప్రజలు ఒక మేర స్వేచ్ఛ వాయువులను పీల్చున్నారు.

తడిసి మోపెడుకానున్న ఖర్చులు...!

- తట్టుకునేదేట్లా.!
- ఎన్నికలలో తోడు వరుస పండుగలు
- ఆందోళనలో అభ్యర్థులు

నవతెలంగాణ-బొమ్మలరామారం

ఒకవైపు వరుస పండుగలు.. మరోవైపు తాజాగా కేంద్ర జమిలి ఎన్నికల అంశం తెరపైకి తేవడం.. ఇంకోవైపు సొంత పార్టీలో అసమ్మతి రాగం బీఆర్ఎస్ సెట్టింగ్ ఎమ్మెల్యేలను కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది.జిల్లా పరిధిలో ఐదు నియోజకవర్గాలు ఉన్నాయి.ఆలేరు,భువనగిరి, తుంగతుర్తి, మునుగోడు, నకిరేకల్, నియోజకవర్గాలు విస్తరించి ఉన్నాయి.ఈనెల 18న గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం కాబోతున్నాయి. యువజన సంఘాలు, కాలనీ సంక్షేమసంఘాలు, అపార్ట్మెంట్ సంక్షేమ సంఘాలు,వర్తక, వ్యాపారులు ఇలా ప్రతి ఒక్కరూ ఏదో ఒకచోట గణేష్ మండపాన్ని ఏర్పాటు చేసి వినాయకుడికి ఘనంగా పూజలు నిర్వహిస్తుంటారు.మండపాలను అందంగా ముస్తాబు చేయడంతో పాటు భారీ విగ్రహాలను ఏర్పాటు చేస్తుంటారు. పూజలు,అన్నదానం, వంటి కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు.ఇందుకు నిర్వాహకులు ఖర్చులకోసం దాతలను ఆశ్రయిస్తుంటారు. చందాల రూపంలో సేకరిస్తుంటారు.వచ్చే ఎన్నికల్లో ప్రధాన పార్టీల నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయనున్న వారితో పాటు ఆశావహులను కలిసి చందాలు అడుగుతుంటారు. ఈ నేపథ్యంలో ముందుగా సెట్టింగ్ అభ్యర్థులు ఆందోళన ప్రారంభమైంది. ఎక్కడ వారు అడిగింది ఇవ్వకపోతే ఓటింగ్ పై ప్రభావం పడుతుందని గుబులు మొదలైంది..

యువత స్పోర్ట్స్ కిట్లు

షెడ్యూల్ ప్రకారం అసెంబ్లీ డిసెంబర్ ఎన్నికలు నిర్వహించాలి ఉంది. కేంద్రం తెరపైకి తెచ్చిన జమిలి అంశంతో ఎన్నికలు వాయిదా పడే అవకాశం లేకపోలేదు.ముందస్తు ప్రకటనతో ఇప్పటికే ప్రచార కార్యక్రమాలు,ఇతర పార్టీలు ఉన్న కార్యకర్తలను పార్టీలో చేర్చుకునేందుకు అభ్యర్థులు భారీగా ఖర్చు చేస్తున్నారు.దీనికి తోడు ఎన్నికలు వాయిదా పడితే



ఖర్చులు మరింత పెరిగే అవకాశం లేకపోలేదని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ప్రచారానికి జనాన్ని తరలించడం నేతలకు కష్టంగా మారింది. ప్రస్తుతం ఒక్కొక్కరికి రోజుకు రూ.300 నుంచి రూ.500 వరకు చెల్లిస్తుండగా ఆ తర్వాత వీరికి మరింత డిమాండ్ పెరిగే అవకాశం లేకపోలేదు. మరోవైపు యువతను ఆకర్షించేందుకు పెద్ద మొత్తంలో ఆట వస్తువులు, పరికరాలను, ఏక్కడ కనిపిస్తే అక్కడ యువతకు అందిస్తున్నారు.ఒక్కసారి అడిగినవంటే చాలు, ఊరంతా ఎక్కడెక్కడ ఉన్నారని వారి గ్యాంగులతో సమాచారం చేరవేస్తున్నారు.

జమిలి గుబులు

ఇక పార్లమెంటు పాటు అసెంబ్లీ నియోజవర్గాలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలనే కేంద్ర ప్రభుత్వం ఆలోచన బిఆర్ఎస్ సిట్టింగ్ అభ్యర్థులు తీవ్ర ఆందోళనకు కారణమవుతోంది. సాధారణ గడువుకు మూడు నెలల ముందే అధిష్టానం మళ్లీ సిట్టింగ్ లకే టికెట్ ప్రకటించింది.ఇది ఆశావాహులను తీవ్ర నిరాశకు గురిచేసింది. ఇప్పటికే వారంతా ఆయా నియోజకవర్గంలో సెట్టింగ్ వ్యతిరేకంగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఇప్పటికే క్షేత్రస్థాయిలో వస్తున్న వ్యతిరేకతను అసమ్మతి వర్గం తోడవుతుండడంతో ఏం చేయాలో అర్థం కాక తల పట్టుకుంటున్నారు. మొత్తంగా అన్ని విధాలు సెట్టింగుల్లో గుబులు మొదలైంది.

దసరా మామూళ్లు

గణేష్ నవరాత్రులు ముగిసిన కొద్ది రోజులకే బతుకమ్మ ఉత్సవాలు, దసరా నవరాత్రులు ప్రారంభ మవుతాయి. అభిమానులు, కార్యకర్తలు, నేతలను కలుసుకుంటారు. వీరికి ఎంతో కొంత ముట్టజెప్పాల్సిందే. లేదంటే వారు ఎక్కడ పార్టీ మారుతారరొనన్న దిగులు పట్టిపీడుస్తోంది. ఒకవైపు పండుగ మామూలు.మరోవైపు ప్రచార ఖర్చులు అభ్యర్థులకు తడిసి మోపెడుకానున్నాయి.

ఆశాలకు కనీసవేతనం రూ.18 వేలివ్వాలి

- జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి నన్నూరి వెంకటరమణారెడ్డి
- తిప్పర్తి ప్రాథమిక ఆరోగ్య అధికారికి సమ్మె నోటీసు

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

ఆశావర్కర్స్ కు కనీస వేతనం 18 వేలు నిర్ణయించి అర్హులైన వారికి సెకండ్ ఏఎన్ఎం లుగా ప్రమోషన్లు కల్పించాలని ఆశా వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు టి. పార్వతమ్మ, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి నన్నూరి వెంకటరమణారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) యూనియన్ ఆధ్వర్యంలో తిప్పర్తి మండల ఆశ వర్కర్లు డాక్టర్ ప్రదీప్ బాబు కు సమ్మె నోటీసు అందజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మన్నెం బిక్షం, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పుల్లెంల శ్రీకార్, ఆశ వర్కర్స్ యూనియన్ మండల నాయకులు పుల్లెంల పుష్ప, పులమ్మ, విజయ, మల్లీశ్వరి, రవేల, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ: తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో శనివారం మండలంలోని ప్రైమరీ హెల్త్ సెంటర్లో ఆశాల న్యాయమైన డిమాండ్ల కోసం సెప్టెంబర్ 25 నుండి చేపట్టే ఆశా వర్కర్ల సమ్మెలో మండలంలోని ఆశా వర్కర్లు పాల్గొంటున్నట్టు డాక్టర్ దీపక్ కు సమ్మె నోటీసు అందజేశారు. ఈ కార్యక్రమానికి సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు మట్టం భాగ్యమ్మ, జంపాల వసంత, లప్పంగి తబిత, అందుగుల యాదమ్మ ఆయిల్ కలమ్మ, బి యాదమ్మ, ఏ రోజా, పి బాలమణి, తదితరులు, పాల్గొన్నారు.


తిప్పర్తిలో...

నాంపల్లి: ఆశ వర్కర్స్ కు కనీస వేతనం 18 వేలు నిర్ణయించి అర్హులైన వారికి సెకండ్ ఏఎన్ఎం లుగా ప్రమోషన్లు కల్పించాలని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు రామావత్ కవిత, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు నాంపల్లి చంద్రమౌళి ప్రభుత్వాన్ని శనివారం డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నాంపల్లి మండల అధ్యక్షురాలు రామావత్ కవిత, ఉపాధ్యక్షురాలు ఏద్దుల కవిత, ప్రధాన కార్యదర్శి దేవవత్ సునీత, జిల్లా కమిటీ సభ్యురాలు కోరే లలిత ,మమత, సునీత, సి.హెచ్ సైదమ్మ ,లక్ష్మమ్మ, అనిత తదితరులు పాల్గొన్నారు.

చండూరు: ఆశ వర్కర్స్ కు కనీస వేతనం 18000 నిర్ణయించి అర్హులైన వారికి సెకండ్ ఏఎన్ఎం లుగా ప్రమోషన్లు కల్పించాలని సిఐటియు చండూరు మండల కన్వీనర్ జెర్రిపోతుల ధనంజయ గౌడ్, డిమాండ్ చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా సమ్మె నోటీసు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు నాయకులు నీల జ్యోతి, చోల్లేటి రోజా, స్వప్న, పద్మ, రాజేశ్వరి, రాణి, సునీత, లక్ష్మి ధనమ్మ భాగ్య, నాగమణి, వేదవతి, మాధవి, సుజాత, భవాని, దుర్గ,

ఆలేరు ఎమ్మెల్యే ఇంటిని ముట్టడించిన అంగన్వాడీ ఉద్యోగులు

- అంగన్వాడీ ఉద్యోగులపై వేధింపులు ఆపాలి
- మహిళలని కూడా చూడకుండా పోలీసుల అక్రమఅరెస్టులు
- పోలీస్‌స్టేషన్ ఎదుట అంగన్‌వాడీల ధర్నా

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

అంగన్వాడీ ఉద్యోగులపై ప్రభుత్వ అధికారుల వేధింపులను అరికట్టాలని,కనీస వేతనం రూ.26 వేలివ్వాలని ఎమ్మెల్యే గొంగిడి సునీతమహేందర్‌రెడ్డి ఇంటిని ముట్టడించారు.దీంతో పోలీసులు వారిని మహిళలు అని కూడా చూడకుండా అరెస్టు చేశారు.పోలీస్ స్టేషన్ ముందు ధర్నాతో నాయకులను పోలీసులు విడుదల చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం మాట్లడూతూ అంగన్వాడీ ఊగ్యోగులకు గతేడాది సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం గ్రాట్యూటీ అమలు చేయాలని డిమాండ్ చేశారు.కనీస వేతనం రూ.26 వేలివ్వాలని, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.సమ్మె సందర్భంగా ఐసీడీఎస్ అధికారులు అంగన్వాడీ సెంటర్స్ తాళాలు పగలగొట్టి సూపర్ వైజర్స్, సీపీడీఓలు బెదిరింపులకు పాల్పడుతున్నారని, తాళాలు పగలగొట్టిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. శాంతియుతంగా ఎమ్మెల్యే ఇంటి ఎదుట ధర్నా నిర్వహించి వినతిపత్రం ఇచ్చేందుకు వస్తే



పోలీసులు దారుణంగా మహిళలని కూడా చూడకుండా అక్రమంగా అరెస్టు చేయడం ఏంటని ప్రశ్నించారు. తనను కూడా అతి దారుణంగా ఈడ్చుకెళ్లారని విమర్శించారు.అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బూరుగు స్వప్నసీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు కొల్లూరు ఆంజనేయులు,అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ)నాయకురాలు పద్మ,రమ, లక్ష్మీ, మంజుల,ఉమ,సునీత, కల్యాణి,శ్యామల, జ్యోతి, రజిని,భూలక్ష్మి, పద్మశోభ,భాగ్యలక్ష్మి, కల్యాణి, కిష్టమ్మ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు దాసరి పాండు

నవతెలంగాణ-భువనగిరి

రాష్ట్ర ప్రభుత్వం అరెస్టులు చేసి కేసులు పెట్టి ఉద్యమాలను ఆపలేరని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు దాసరి పాండు అన్నారు.శనివారం ఆ సంఘం ఆధ్వర్యంలో అంగన్వాడీ ఉద్యోగుల ఉద్యోగుల సమ్మెలో భాగంగా ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసును ముట్టడి చేశారు.ఈ సందర్భంగా దాసరి పాండు మాట్లాడుతూ అంగన్వాడి ఉద్యోగులు తమ న్యాయమైన సమస్యలు పరిష్కారం చేయాలని ఆరు రోజులుగా సమ్మె చేస్తున్న పట్టించుకోకపోగా శాంతియుతంగా తమ సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు చేస్తున్నఅంగన్వాడీ ల ఉద్యమాలను అణచివేసే అరెస్టులు కేసులు పెట్టి ఉద్యమాలను ఆపడానికి ప్రయత్నం చేయడం సరైనది కాదన్నారు. ఆపడానికి చూస్తే ఉద్యమాలు ఇంకా తీవ్రతలమయితావని క్యాంప్ ఆఫీస్ ముందు శాంతియుతంగా కూర్చుని అంగన్వాడీ ఉద్యోగుల పట్ల పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి స్టేషన్కు తరలించడం జరిగింది అక్కడనే మళ్లీ వద్ద అంగన్వాడీలు పెద్ద ఎత్తున ధర్నా చస్రశారు.అనంతరం అరెస్టు చేసిన సీఐటీయూ నాయకులను అంగన్వాడి ఉద్యోగులను అరెస్టు చేశారు..ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి సీహెచ్ రామకుమారి, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ,జిల్లా కమిటీ సభ్యులు గాడి శ్రీనివాసు నాయకులు శ్యామల,సునంధ, పద్మ, శోభ, రుక్మిణి, లక్ష్మిఅంజమ్మ, జయమ్మ, భువనేశ్వరి, చిట్టెమ్మ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలలో రాణించాలి

నవతెలంగాణ-భువనగిరిరూరల్

విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ప్రోత్సహించాలని ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి, జెడ్పీ చైర్మెన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి అన్నారు.శనివారం భువనగిరి పట్టణ కేంద్రంలోని సువాలి ఎస్టేట్ అధినేత, చైర్మెన్ పులిమామిడి సుభాష్‌రెడ్డి సారధ్యంలో న్యూ డైమెన్షన్ పాఠశాలలో తెలంగాణ ఫస్ట్ ర్యాంకింగ్ రోలర్ స్పీడ్ స్కేటింగ్‌ను ప్రారంభించారు. రాష్ట్ర స్థాయిలో స్కేటింగ్ పోటీలకు 780 మంది విద్యార్థులు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్యమే మహా భాగ్యమని,విద్యార్థులు శారీరకంగా, మానసికంగా పరిపుష్టి సాధిస్తే చదువుపై ఆసక్తి పెరుగుతుందన్నారు.సుభాష్‌రెడ్డి సారధ్యంలో యాదాద్రి జిల్లాలో అంతర్జాతీయ స్థాయిలో స్కేటింగ్‌ను ఏర్పాటు చేయడంపై ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర స్థాయిలో రోలర్ స్పీడ్ స్కేటింగ్ ప్రథమస్థానంలో ఉండడం, రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పరంగా రానున్న కాలంలో ఏర్పటు చేసేందుకు కృషి చేస్తామని చెప్పారు. మొదటి రోజు సెమి ఫైనల్స్ పూర్తయినట్లు, నేడు ఫైనల్స్ నిర్వహిస్తున్నట్లు ఆర్గనైజర్స్ తెలిపారు. అంతకుముందు విద్యార్థుల గౌరవవందనాన్ని స్వీకరించి, స్కేటింగ్ గ్రౌండ్‌ను ప్రారంభించారు.అతిథులకు పుష్పగుచ్ఛాని అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సువాలి, న్యూ డైమెన్షన్ పాఠశాల డైరెక్టర్ శివాణి, ఇండియా స్కేటింగ్ ఫెడరేషన్ చీఫ్ భగీరథ, రాష్ట్ర అధ్యక్షుడు మదన్ మోహన్ రెడ్డి, ఆర్గనైజర్, కోచ్ రాజు, మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, గ్రంథాలయ చైర్మెన్ జడల



అమరేందర్‌గౌడ్, మార్కెట్ చైర్మెన్ ఎడ్ల రాజేందర్‌రెడ్డి, రైతు , నల్ల పర్వతాలుయాదవ్, మారగోని అశోక్‌గౌడ్, బొమ్మిరెడ్డి మల్లారెడ్డి, ఎస్‌డి.వహీద్, సుంకరి జంగయ్యగౌడ్, తొర్పునూరి శ్రీనివాస్‌గౌడ్, కంచర్ల మారయ్య, తడక కోటేశ్వర్, కందాల జంగారెడ్డి, బత్తుల శ్రీను, తీగుళ్ల అయిలయ్య, ప్రభాకర్, సత్తయ్య, కిష్టయ్య, రామదాసు, రంగయ్య, వెంకటేశం పాల్గొన్నారు.

24న రేషన్ డీలర్లు నియామకానికి అర్హత పరీక్ష

నవతెలంగాణ-హుజూర్‌నగర్

హుజూర్‌నగర్ రెవెన్యూ డివిజన్ పరిధిలో రేషన్ డీలర్ల నియామకానికి గతంలోనే నోటిఫికేషన్ జారీ చేయడం జరిగిందని ఆర్డీఓ జగదీశ్వర్‌రెడ్డి తెలిపారు.రెవెన్యూ డివిజన్ పరిధిలోని ఏడు మండలాల పరిధిలో వీటికి సంబంధించి దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులకు సెప్టెంబర్ 24 ఉదయం 11 నుండి 12:30 వరకు అర్హత పరీక్షను హుజూర్నగర్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.చింతల పాలెం మండలంలో 4 నేరేడుచర్ల మండలంలో 2 గరిడేపల్లి మండలంలో 8 హుజూర్ నగర్ మండలంలో 1 మఠంపల్లి మండలంలో 7 మేళ్లచెరువు మండలంలో 7 పాలకీడు మండలంలో 1 మొత్తం 30 ఖాళీలకు గాను 203 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు రిజర్వేషన్ మరియు అర్హత లేని దరఖాస్తులు 25 తొలగించగా 178 మంది అభ్యర్థులు అర్హులుగా నిర్ణయించామన్నారు.11 షాప్ నుండి రిజర్వేషన్ అర్హత గల అభ్యర్థుల దరఖాస్తులు అందలేదన్నారు. అభ్యర్థులు సకాలంలో పరీక్షకు హాజరు కావాలని తెలిపారు.

ఆపదలో అండగా ఆయుష్మాన్ భారత్

నవతెలంగాణ-పెన్‌పహాడ్

ఆపదలో అండగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆయుష్మాన్ భారత్ ఆదుకుంటుందని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వరరావు అన్నారు. మండల కేంద్రానికి చెందిన వివిధ పార్టీల నుండి మండల నాయకులు తూముల సాయిప్రసాద్ అధ్యక్షతన బీజేపీలో శనివారం చేరారు.పార్టీలో చేరిన వారిలో మారిన వారిలో ఒగ్గు వేణు, రాజు, రఘు, సంతోష్, చినరాజు, మామిడి మధు, సాయి, వేణు, మహేష్, మేడి రాజు, నీలకంఠం విజయ్, షేక్ పాషా ఉన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు పోకల రాములు, మండల ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి మధు, ఉపాధ్యక్షులు రాపర్తి వెంకన్న, నాయకులు ఆరే ప్రభాకర్, పిడమర్తి నాగయ్య, వార్డు సభ్యుడు వెంకటేష్, శీను, లింగయ్య, నాగయ్య, సంతోష్, మల్లేష్, నాగరాజ్ ,వినోద్, భాష, శ్రీను, రాములు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టాలి

నవతెలంగాణ-చింతలపాలెం

ఈనెల 18 నుండి జరిగే పార్లమెంట్ సమావేశంలో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టాలని ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ,ఎంఎస్పీ ఇన్‌చార్జి కొండపల్లి ఆంజనేయులు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో రిలే నిరాహార దీక్ష నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చింతలపాలెం మాజీ ఉపసర్పంచ్ షేక్ అమీర్‌సాహెబ్, హుజూర్‌నగర్ నియోజవర్గ మహాజన సోషలిస్ట్ పార్టీ ఇన్‌చార్జి బచ్చలపల్లి ప్రసాద్ మాదిగ, చింతలపాలెం మండల ఎమ్మార్పీఎస్ కన్వీనర్ రుద్రపంగ రమేష్‌మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు చింతిరాల బాలచంద్రు,చిలక నాగేశ్వరరావు, చిలక యేసు, కొమ్మురామయ్య పాల్గొన్నారు.

ఉస్తేల రాములమ్మ మూడో వర్ధంతి

నవతెలంగాణ-చింతలపాలెం

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు,సీపీఐ సీనియర్ నాయకుడు ఉస్తేల వీరారెడ్డి సతీమణి ఉస్తెల రాములమ్మ మూడోవర్ధంతి వేడుకలను మండలకేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఉస్తెల రాములమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా సమాఖ్య అధ్యక్షురాలు వి సృజన, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు కోటమ్మ, సిపిఐ మండల కార్యదర్శి రవి, మేళ్లచెరువు మండల కార్యదర్శి పాపిరెడ్డి, మాజీ సర్పంచ్ గోనె లక్ష్మీ అంకయ్య, గ్రామ కార్యదర్శి అంకరాజు, సీపీఐ మండల నాయకులు వీరబాబు, జియాఉద్దీన్, భీమిశెట్టి పద్మశ్రీను, రామారావు, క్రిష్ణా, యలమంద తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఓఎన్ఆర్ జన్మదిన వేడుకలు

పెన్‌పహాడ్:రాష్ట్ర ఉన్నత విద్యా మండలి కమిటీ సభ్యులు ఒంటెద్దు నరసింహారెడ్డి జన్మదిన వేడుకలను మండల పరిధిలోని అనంతారం ఎక్స్ రోడ్డు వద్ద జెడ్పీటీసీ మామిడి అనిత అంజయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు దొంగరి యుగందర్ తో కలిసి భారీ కేక్ కట్ చేశారు.ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ నాతాల జానకిరాంరెడ్డి, కోఆప్షన్ సభ్యుడు షేక్ రఫీ, మైనారిటీ మండల అధ్యక్షుడు షేక్ మస్తాన్, ఎంపీటీసీ గద్దల నాగరాజు, సర్పంచ్ షేక్ షరీఫుద్దీన్, బిట్టు నాగేశ్వరరావు, నాయకులు తూముల ఇంద్రసేనారావు, దంతాల వెంకన్న, ఒగ్గు దేవయ్య, చిట్టేపు నారాయణరెడ్డి పాల్గొన్నారు.

మొక్కలను సంరక్షించాలి

నవతెలంగాణ-నేరేడుచర్ల

మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డులో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరిత హారం కార్యక్రమంలో భాగంగా 10వ వార్డు కౌన్సిలర్ నూకల సుగుణ ఇంటింటికి ఐదు మొక్కలు చొప్పున అందజేశారు. వార్డులో పర్యటించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో వార్డుసభలు, కాలనీవాసులు, మున్సిపాలిటీ సభ్యులు పాల్గొన్నారు.

చరిత్రకు ఎక్కని యోధుడు

నవతెలంగాణ-సూర్యాపేట

సూర్యాపేట జిల్లా భక్తాళాపురం గ్రామంలో యాదవ కుటుంబంలో పుట్టి,నిజాంకు వ్యతిరేకంగా పోరాడుతున్న నాటి కమ్యూనిస్టు దళంలో యోధుడిగా చేరి,చివరి వరకూ ప్రజాపోరాటంలో కొనసాగుతూ సాహస జీవితం గడిపిన గౌని మట్టపల్లి జూన్ 7వ తేదీన కోవిడ్ కారణంగా తన తొంభయ్యవ ఏట కన్ను మూశారు.దళంలో చేరక ముందు గౌనిమట్టపల్లి జుట్టుకొండ వారి ఇంట్లో పాలేరుగా బువ్వ జీతం ఉండేవారు. సాయుధ పోరాటకాలంలో కమ్యూనిస్టు పార్టీవారు ప్రతి ఊర్లో ఉన్న మెరికెల్లాంటి కుర్రాళ్లను గుర్తించి సాయుధ శిక్షణ ఇచ్చి దళంలో చేర్చుకునే వాళ్ళు. ఆ విధంగానే ఆనాటి కమ్యూనిస్ట్ నాయకుడు దేవులపల్లి వెంకటేశ్వరరావు భక్తాళాపురం గ్రామం నుంచి గౌని మట్టపల్లిని,నెమ్మాది వెంకయ్యలను గుర్తించి దళంలోకి పంపమని వారి తల్లిదండ్రులను అడిగారు.అలా మట్టపల్లి తల్లిదండ్రులు గౌనివెంకయ్యతల్లి గురువమ్మ తమ పదిహేడేళ్ల కొడుకును దళంలోకి పంపించారు.శత్రువుకు దొరకకుండా వేగంగా పరిగెత్తగల సామర్థ్యం, పరిగెత్తుతూ తుపాకీతో శత్రువును కొట్టగల నేర్పరితనం,అన్నిటికీ మించి ధైర్యం అతడి స్వంతం.అదే ప్రభుత్వ కొలువు కాదు. ప్రాణం ఎప్పుడు ఉంటుందో ఎప్పుడు పోతుందో తెల్వదు.నిజాం నిరంకుశ పాలన,దొరల భూస్వాముల ఆగడాలు, స్వేచ్ఛలేని..వెట్టి బతుకులు..ఆనాటి పోరాటంలోకి మట్టపల్లిని ఉసిగొల్పాయి.ఆనాటి తెలంగాణ సాయుధ రైతాంగ సాయుధ పోరాటంలో కామ్రేడ్ బిఎన్ దళంలో సభ్యుడిగా ఉంటూ స్టెన్ గన్ పట్టి గురి తప్పకుండా శత్రువులను తుదముట్టించిన ధైర్యశాలి మట్టపల్లి.అనేకసార్లు శత్రువులకు చిక్కినట్లే చిక్కి చిరుత పులివలె పరిగెత్తి తప్పించుకునేవారు.మృత్యువును వెనక్కి వచ్చిన సందర్భాలలో ఒక సారి గాజుల మల్కాపురం గుట్టల్లో భీమిరెడ్డి నర్సింహారెడ్డి దళం ఉందని ఒక శత్రువు ఇచ్చిన సమాచారంతో నిజాం రజాకార్లు అక్కడ దాడి చేశారు.అంతా తప్పించుకుంది. నిజాం సైన్యం మట్టపల్లి వెంట పడింది.ఇక చనిపోతానని అనుకున్నాడు.శత్రువులపై ఒంటి చేత్తో తూటాలు పేల్చుకుంటూ రాయి రప్పను చాటు చేసుకొని తప్పించుకుండు.అట్లా రెండు మూడు కంట పడి తప్పించుకుండు. భీమిరెడ్డి తో కలిసి దొరల గడీ లపై దాడులు చేసినాడు.నెహ్రూ సైన్యాలు,రజాకార్లతో కలిసి చేసిన దాడుల్లో మహ్మదాపురం గుట్టల్లో ఒక ద్రోహి ఇచ్చిన సమాచారంతో కేతబోయిన ముత్తయ్య, నర్సిరెడ్డిలను చుట్టుముట్టి కాల్చి చంపారు.ఆ ద్రోహి సమాచారం తెలుసుకొని మట్టపల్లి అతడిని



పట్టుకుని పెద్ద శిక్ష వేశాడు.నిజాం నవాబు లొంగిపోయిన సందర్భంలో సైన్యం అనేకమందిని పట్టుకొని కాల్చివేసింది.కొంత మంది లొంగిపోయారు.మరికొంతమందిని జైలులో పెట్టారు మట్టపల్లిని పోలీసులు అరెస్ట్ చేసి.తుపాకులు తీసుకొని గుల్బర్గా జైల్లో పెట్టారు.అందరూ మట్టపల్లి చనిపోయాడనే అనుకున్నారు.నాలుగేండ్ల జైలు జీవితం తర్వాత మట్టపల్లి బయటకు వచ్చాడు.జైలునుండి వచ్చిన తరువాత గ్రామంలో పార్టీ నిర్మాణంలో చురుగ్గా పాల్గొన్నారు.ఆనాటి మా గ్రామ కమ్యూనిస్టు నాయకులు లక్ష్మీ నరసింహాచార్యులు,నీలాల పెద్ద చంద్రయ్య,గోపాల్ దాసు కనకయ్య పోతుగంటి వెంకటరత్నం,చింతం సోమయ్య,నల్లపు రామ కోటయ్యలతో కలిసి పనిచేశారు.అయితే చదువు లేకపోవడం వల్లనూ,కుటుంబ భారం వల్లనూ ప్రత్యక్ష రాజకీయాల్లో నాయకత్వ స్థానానికి రాలేకపోయారు.కానీ చనిపోయే వరకు ప్రతి ఉద్యమంలోనూ ప్రత్యక్షంగా పాల్గొన్నాడు.పార్టీ బలహీనపడటం చూసి బాధపడేవారు. వెళ్ళిపోతున్న ఒక తరానికి మట్టపల్లి ప్రతినిధి.అది త్యాగాల తరం, ప్రజారాజ్యం రావాలని కోరుకున్న తరం.ఆయుధం పట్టి పేద ప్రజలకు లక్షల ఎకరాల భూమిని పంచిన తరం.ఆ తరం వెళ్ళిపోతున్నది.వాళ్ళ స్వరం ఆగిపోతున్నది. ఇప్పుడు పాలకులు సంక్షేమ పథకాలు ఆశచూపి ప్రజాపోరాటాలను నీరు గారుస్తున్నారు.దోపిడీ పంథా కూడా మారింది.అభివృద్ధి మాటున కనిపించని దోపిడీ!: జరుగుతున్నది.ఈ పరిస్థితిలో కమ్యూనిస్టుల అవసరం నేడు మరింత ఉంది.

సీఐటీయూసూర్యాపేట. జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు

32 పోలీస్‌స్టేషన్లను గడగడలాడించిన కోటవెంకట్‌రెడ్డి (కేవీ)

నవతెలంగాణ-సూర్యాపేట

చుట్టుముట్టు సూర్యాపేట నట్ట నడుమ నల్లగొండ నువ్వు పోయేది హైదరాబాదు దాని పక్కన గోల్కొండ.. గోల్కొండ ఖిలా కింద గోరి కడతాం నా కొడుకు... నైజాం సర్కరోడా... అంటూ నైజాం గుండెల్లో దడ పుట్టించి 32 పోలీస్ స్టేషన్ లను గడగడలాడించిన తెలంగాణ సాయుధ పోరాట యోధులు కోటవెంకట్‌రెడ్డి. సూర్యాపేట జిల్లా మోతె మండలం బుర్కచర్ల గ్రామానికి చెందిన కోట వెంకట్‌రెడ్డి తల్లిదండ్రులు కోట లచ్చిరెడ్డి, సీతారావమ్మ లు. వీరికి ఒక సోదరుడు కోట చినసత్యనారాయణరెడ్డి, కోట వెంకట్‌రెడ్డి వున్నారు. సూర్యాపేట జెడ్పీ హైస్కూల్ నందు 1945 వ సంవత్సరంలో ఆరో తరగతి వరకు చదువుకున్నారు. రెడ్డి హాస్టల్ లో ఉంటూ చదువుకునేవారు. ఆ హాస్టల్లో మాజీ ఎంపీ తెలంగాణ సాయుధ పోరాట యోధులు బొమ్మగాని ధర్మ బిక్షం తో పరిచయం ఏర్పడింది. ఆ పరిచయంతో ప్రతిరోజు సాయంత్రం కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతాలను ధర్మము, నీతి, న్యాయము పేదల సమస్యల గురించి ధర్మ దీక్షతో చర్చించేవారు. ఆ రోజుల్లో దౌర్జన్యాలు చుట్టూ ముట్టు జాకీర్దారులు జమీందారుల అరాచకాలతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొనేవారు. ఆ రోజుల్లో సూర్యాపేట పట్టణంలోని ఉప్పల రామ్మూర్తి కొట్టులో అనా పైసలు (6 పైసలు) పెట్టి మూడు యక్సా బ్లేళను కొని సూర్యాపేట సభ్యుల్లో ఉండబడిన పందిరి లక్ష్మయ్య ఇంకా ఇద్దరు మనుషులను జైల్లో ఊచలు కోసి తప్పించారు కోట వెంకటరెడ్డి.ఆ తర్వాత ఆత్మకూరు (ఎస్)మండలం కోటపాడు గ్రామంలో ఆరుగురు పోలీసులను హతమార్చినారు. దీని తర్వాత అత్యాధునిక ఆయుధాల కోసం 32 పోలీస్ స్టేషన్ ల లో బాంబులు వేసి ఆయుధాలను ఎత్తుకు వచ్చి పార్టీ కార్యకర్తలకు ఇచ్చారు. గ్రెనేడ్లు విసర%శీ%డంలో దిట్టగా కోట వెంక రెడ్డి పేరు ప్రఖ్యాతులు సంపాదించారు. తుపాకిలో ఒక్క బుల్లెట్ ఉన్న గురి తప్పకుండా శత్రువులను చంపగలిగే నైపుణ్యం వారికే సొంతం. దళం అనే దానిని మొట్టమొదటగా నిర్మాణం చేసినది కోట వెంకట్ రెడ్డి.1945 నుండి 52 వరకు ఎత్తిన



తుపాకీ దించకుండా నైజాం నిజాం కు వ్యతిరేకంగా పోరాడిన దిశాలి కోట వెంకటరెడ్డి. ఆయన ఉద్యమ ప్రస్థానంలో నల్గొండ, ఖమ్మం, వరంగల్, కరీంనగర్ ,ఆదిలాబాద్, కృష్ణ జిల్లాలో పనిచేశారు. మోతె మండలం బురకచర్ల గ్రామంలో కోవర్టు చేసిన మోసం మూలంగా సిరికొండ క్యాంపు నుండి 100 మంది మిలటరీ వచ్చి కాల్పులు జరపడం జరిగింది. ఎంతమంది కాల్పులు చేసినప్పటికీ చాకచక్యంతో తప్పించుకున్నారు. రావి నారాయణరెడ్డి, బొమ్మగాని ధర్మ బిక్షం,భీమిరెడ్డి నరసింహారెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, ఆరుట్ల రామచంద్రారెడ్డి, దేవులపల్లి వెంకటేశ్వరరావు, కోదాటి నారాయణరావు వంటి నాయకులతో కలిసి పని చేశారు. వీరి సహచరులు మద్ది కాయల ఓంకార్, నంద్యాల శ్రీనివాస్ రెడ్డి, చల్ల సీతారామరెడ్డి, హరి బండి లక్ష్మీనారాయన, కొండవీటి గుర్నాథ్ రెడ్డి ,దొడ్డ నరసయ్య, కోలూరు మోహన్ రావు, పిండి పూలు వెంకటనారాయణ వంటి వారు వీరికి శిష్యులుగా ఉన్నారు.

కొనసాగుతున్న మండల దీక్ష

నవతెలంగాణ-రాజపేట

మండలం లోని రఘునాథపురం గ్రామాన్ని మండలం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం వెంటనే గెజిట్‌ను విడుదల చేయాలని కోరుతూ చేస్తున్న రిలే నిరాహార దీక్ష శనివారం నాటికి 403వ రోజుకు చేరింది. ఈ దీక్షకి గుర్రసిద్దిరాములు, చల్లూరిచిన్నపోశయ్య, కలకుంట్లకొమురయ్య, పీర్లపల్లిస్వామి, బల్లనరహరి, సామలభాస్కర్, మారబోయిన సోమయ్య, ఎలగందులశ్రీనివాస్, గణపురంనర్సింహులు, వడ్లకొండ మధు, మీసా ఐలయ్య, సత్యనారాయణ, కొన్నే రామచంద్రం, లెల్లెపటిపాపిరెడ్డి మద్దతు తెలిపి సంఘీభావం ప్రకటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గాడి పల్లి శ్రవణ్, ఎంపిటిసి బుడిగె రేణుకా పెంటయ్య, ఉపసర్పంచి ప్రవీణ్, మాజీ సర్పంచ్ నరేందర్ పాల్గొన్నారు.

వర్కట్‌పల్లి పాఠశాలకు కంప్యూటర్ బహూకరణ

నవతెలంగాణ-వలిగొండ రూరల్

మండలపరిధిలోని వర్కట్‌పల్లి గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలకు బాణాల వాసుదేవరెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారులు బాణాల శ్రీధర్ రెడ్డి, బాణాల గిరిధర్ రెడ్డి పాఠశాలకు రెండు కంప్యూటర్లు, ఒక ప్రింటర్ ను శనివారం బహూకరించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు హనీఫ్ మాట్లాడుతూ వారి కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కంప్యూటర్‌ను ఉపయోగించి విద్యార్థులకు దృశ్య, శ్రవణ ప్రసార మాధ్యమం ద్వారా విద్య అందించడం కోసం ఉపయోగపడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మీసాల శేఖర్, పాఠశాల కమిటీ చైర్మన్ మీసాల కృష్ణ, ఉపాధ్యాయులు మహేష్, స్వప్న, శ్రీనివాస్, సమీనా, తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

నవతెలంగాణ-సూర్యాపేట

పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకుని పాటుపడాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ, డీఎస్పీ నాగభూషణం పేర్కొన్నారు. అంతర్జాతీయ ఓజోన్ పొర పరిరక్షణ దినోత్సవం సందర్భంగా హోప్ స్వచ్ఛంద సేవా సమితి ,సింధు ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షులు దైద వెంకన్న ఆధ్వర్యంలో శనివారం స్థానిక పబ్లిక్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన పర్యావరణ పరిరక్షణ అవగాహన కార్యక్రమం లో వారు మాట్లాడారు. వినాయక చవితి పండుగ సందర్భంగా గణపతి నవరాత్రి ఉత్సవాలలో పూజించే ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో తయారుచేసిన విగ్రహాలను పూజించకూడదని మట్టితో చేసిన గణపతి విగ్రహాలను మాత్రమే పూజించాలని కోరారు.ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో తయారుచేసిన విగ్రహాల వలన ప్లాస్టిక్ పూల వలన జల కాలుష్యం, వాయు కాలుష్యం పర్యావరణం కలుషితమై,భూమి మీద ఉన్న జీవరాసులపై మానవులపై దుష్ప్రభావాలు చూపుతాయని తద్వారా మానవ మనుగడ దెబ్బతింటుందన్నారు. ఈ సందర్భంగా సామాజిక కార్యక్రమాలను నిర్వహిస్తున్న దైద వెంకన్నను అభినందించారు.ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ రాజశేఖర్, తెలంగాణ రాష్ట్ర మైనార్టీ నూర్‌భాషా, సంఘం కార్యదర్శి జానీబాయ్,సయ్యద్‌సలీం, హమీద్ పాల్గొన్నారు.

స్నేహితునికి అండగా నిలిచిన తోటి స్నేహితులు

మోత్కూర్:అనారోగ్యం బారినపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న స్నేహితునికి తోటి స్నేహితులు అండగా నిలిచారు.మోత్కూర్ ఉన్నత పాఠశాల 2002-03 ఎస్ఎస్‌సీ బ్యాచ్‌కు చెందిన స్నేహితుడు బోయిని హరీష్ కిడ్నీ సమస్యతో హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు.విషయం తెలిసి తోటి స్నేహితులు తలాకొంత వేసి రూ.55 వేలు సేకరించి శనివారం హరీష్‌కు అందజేశారు.ఈ కార్యక్రమంలో స్నేహితులు కూరెళ్ల కృష్ణ, బోయిని వెంకటేష్, తేరాల కృష్ణ, పానుగంటి సంతోష్, ఒర్సు గోపాల్, అవిశెట్టి యాదగిరి, బిళ్లకంటి శివశంకర్, కొల్లు పెద్ద రమేష్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నూతనకల్ :ఇటీవల మండలపరిధిలోని తాళ్ల సింగారం గ్రామానికి చెందిన మరికంటి లచ్చయ్య అనారోగ్యంతో మరణించారు. శనివారం తుంగతుర్తి శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ ఆదేశాల మేరకు వృత్తుని కుటుంబ సభ్యులను పరామర్శించిన సర్పంచ్ చూడి లింగారెడ్డి 50కేజీల బియ్యం పన్నాల సైదిరెడ్డి రూ.5 వేల ఆర్థికసాయం అందజేశారు.బీఅర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు తాడూరి సైదులుగౌడ్ 25 కేజీల బియ్యం అందజేశారు.ఈ కార్యక్రమంలో బీఅర్ఎస్ నాయకులు మరికంటి పరమేష్, సాలమ్మ, వెంకన్న మరికంటి సైదులు గుండు లింగయ్య,నెల్లూట్ల వీరాస్వామి, చౌగాని లింగయ్య, పల్సా శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్ర కమ్యూనిస్టులదే

నూతనకల్ :వీర తెలంగాణ సాయుధ పోరాట చరిత్ర కమ్యూనిస్టు పార్టీలదేనని సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు.సాయుధ పోరాట వారోత్సవాలో భాగంగా శనివారం మండల కేంద్రంలో తెలంగాణ సాయుధ పోరాట యోధులకు నివాళులర్పించారు అమరులైన తొట్ల మల్సూరు, పొన్నం శేషయ్య,సమ్మెటలాలు, ముగ్గుల సత్తయ్య, చిత్రపటాలకు పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ మహిళా సమైక్య నాయకురాలు అనంతుల మల్లేశ్వరి తెలంగాణ రైతు సంఘం నాయకులు మూరగుండ్ల లక్ష్మయ్య,పార్టీ జిల్లా నాయకులు యాదగిరి, సీపీఐ మండలకార్యదర్శి తొట్ల ప్రభాకర్‌గౌడ్, మండల నాయకులు రామ్మూర్తి, లింగయ్య, వెంకన్న, రవి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నృసింహుని నిత్యకల్యాణం

మఠంపల్లి:మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింస్వామి వారి నిత్య కళ్యాణం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ప్రత్యకపూజలు చేశారు. ఈకల్యాణం దేవాలయ అర్చకులు తూమాటిరామాచార్యులు, పద్మ నాభా చార్యులు,లక్ష్మీనరసింహ మూర్తి, ఆంజినేయచార్యులు శాస్త్రోత ముగా నిర్వహించారు.ఈకార్యక్రమంలో దేవాలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు మాక్ పోలింగ్

మఠంపల్లి: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శనివారం విద్యార్థులకు మాక్ పోలింగ్ నిర్వహించారు.ఈకార్యక్రమంలో మండల విద్యాధికారి పానుగోతు చత్రు మాట్లాడుతూ భవిష్యత్తులో బాధ్యత గల పౌరులుగా ఓటుకు వేసేందుకు విద్యార్థులకు ఎన్నికలపై అవగాహన కల్పించడం అభినందనీయమన్నారు. ఎన్నికల ప్రాముఖ్యత, ఎన్నికల విధానం, బ్యాలెట్ పత్రాలతో ఓటు వేసే విధానం తదితర విషయాలలో అవగాహనకు సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయుడు పిల్లుట్ల వీరస్వామి ఆధ్వర్యంలో విద్యార్థులచే గ్రామంలో ర్యాలీ చేయించి,నమూనా ఎన్నికలు నిర్వహించారు.ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వి రామకృష్ణ, ఎం.నరసింహారావు, వి.అమలారాణి, ఇ.నాగమణి, జే.విజయలక్ష్మి, ఎం.సీతారాంరెడ్డి,ఎన్. శంకర్,ఎస్ బ్రహ్మం పాల్గొన్నారు.

చంద్రబాబునాయుడు విడుదల కోసం ప్రత్యేక పూజలు

హుజూర్‌నగర్:పట్టణంలోనే అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో టీడీపీ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విడుదల కోసం ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆ పార్టీ నల్లగొండ పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి ,హుజూర్‌నగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి మండవ వెంకటేశ్వర్లుగౌడ్ మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్‌లో కుట్రపూరితమైన, మోసపూరితమైన పరిపాలన సాగుతుందన్నారు.వచ్చే ఎన్నికల్లో జగన్ అందుకు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు నాయుడు అని ఎటువంటి ఆధారాలు లేకున్నా అరెస్టు చేయడం అన్యాయమన్నారు. మేధావులు మౌనం విడి అన్యాయాలను ఖండించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు కొమ్ముగాని వెంకటేష్ ,గుండు వెంకటేశ్వర్లు, చల్లా వంశీ,తమ్మిశెట్టి రాములు,అంజయ్య,రాంబాబు పాల్గొన్నారు.

ఎరువులు అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు

కోదాడరూరల్:ఎరువులు అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ అధికారిని రజని అన్నారు. శనివారం పట్టణంలోని ఎరువులు విత్తనాల విక్రయించే దుకాణాలను రజని శనివారం తనిఖీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఈ పాస్ యంత్రం ద్వారానే ఎరువులను అమ్మవలసినదిగా, జాప్యం లేకుండా నిల్వలు ఈ పాస్ యంత్రంలో క్లియర్ చేయవలసినదిగా షాపు డీలర్లకు సూచించారు. రైతులకు అందుబాటులో ఎరువులను ఉంచవలసినదిగా, ఎరువులు అధిక ధరలకు అమ్మిన చట్ట రీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

230 వినాయక విగ్రహాలు పంపిణీ చేసిన అంజియాదవ్

కోదాడరూరల్:నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో ఉన్న ఆయా కమిటీలకు 230 వినాయక విగ్రహాలను జాతక వ్యవహరించి డాక్టర్ అంజయ్య శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక విగ్రహాలు పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉంది అన్నారు. ప్రజలంతా వినాయక చవితి పండుగను వాడవాడల ఘనంగా నిర్వహించాలి అని అన్నారు.

ఐక్యత- పోరాటం నినాదం నేడు కార్మికులందరి నినాదం

నవతెలంగాణ-సూర్యాపేట



ఆర్టీసీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాడకుండా కార్మిక సంఘాలు తమలో తామే కొట్లాడుకునే పరిస్థితిని అధిగమించి, కార్మికులను ఐక్యం చేయడం లక్ష్యంగా 1979 సెప్టెంబర్ 16 న ఆర్టీసీ స్టాఫ్, వర్కర్స్ ఫెడరేషన్ ఏర్పాటు అయింది.కాగా శనివారంతో 44 ఏండ్లు పూర్తి చేసుకొని 45వ సంవత్సరంలోకి అడుగు పెట్టినది.ఈ నేపథ్యంలో ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా డిపోలో ఎస్‌డబ్ల్యూఎస్ డిపో కార్యదర్శి ఉప్పు లక్ష్మయ్య పతాకావిష్కరణ చేశారు.సీఐటీయూ జిల్లా అధ్యక్షులు యం రాంబాబు ఈ సందర్భంగా మాట్లాడుతూ పుట్టిన సంవత్సరంలోపే 1980లోనే ఆర్టీసీ లోని అన్ని సంఘాలు కల్సి పోరాడే విధంగా ఎస్‌డబ్ల్యూఎఫ్ కృషి చేసిందన్నారు.ఐక్యంగా పోరాడటం కంటే ఇంత విషం తీసుకొని చావడమే మేలన్న వారిని కూడా, ఐక్యత లోకి తీసుకువచ్చేలా కార్మికులలో చైతన్యం తెచ్చినదని కొనియాడారు.నూతన ఆర్థిక విధానాలు అమలు చేయడానికి వ్యతిరేకంగా,ఆర్టీసీ పరి రక్షణ కోసం 2001 లో జరిగిన 24 రోజుల సమ్మె, 2005 లో జరిగిన 5 రోజుల సమ్మె, అంతకు ముందే జరిగిన రాయలసీమ సమ్మె, కరీంనగర్ జోన్ సమ్మె వంటివి జరగడంలో కీలక పాత్ర పోషించిందని వివరించారు.సంఘం చేసిన విశేష కృషి ఫలితంగానే 2019 లో చారిత్రాత్మక 55 రోజుల సమ్మె జరిగిందని గుర్తు చేశారు.రీజియన్ కార్యదర్శి బత్తుల సుధాకర్ మాట్లాడుతూ ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలు,ఆర్టీసీపై, కార్మికులపై ప్రభావాలను సరైన విధంగా విశ్లేషణ చేసి కార్మిక వర్గానికి తెలియ చేసే పనిని నిరంతరం చేస్తున్నదన్నారు. కార్మికులకు ఉద్యోగ భద్రత లేకపోవడానికి రెగ్యులేషన్సే కారణం అని చెప్పిన ఏకైక సంఘం తమదేనన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఇంద్రయ్య, పర్శరాములు, డేగల రవి, కొమరయ్య, సైదులు, శ్రీను, కర్ణాకర్, పర్శ, నరేష్, సైదులు, యాకమ్మ, ఎలేంద్ర, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

పత్తి పంటలను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి

నవతెలంగాణ-ఆత్మకూర్ఎస్



మండలంలోని ఆత్మకూర్ గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పత్తి పంటలను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి రామరావునాయక్,కృషి విజ్ఞాన కేంద్రం కంపాసాగర్ శాస్త్రవేత్త నరేష్ (ఆగ్రనామి). ప్రస్తుతం పత్తి పంటలో చేపట్టాల్సిన సస్యరక్షణ చర్యల గురించి రైతులకు వివరించారు.పత్తి పంట ప్రతికూల పరిస్థితులలో(తేమ/బెట్ట) మొక్కల జీవన ప్రక్రియలో వచ్చే మార్పుల వలన ప్రత్తిలో గూడ,పూత, పిందె రాలడం జరుగుతుందన్నారు.దీని నివారణకు ప్లానోఫిక్స్ 0.2 మిల్లి లిటర్లు ఒక లీటరు నీటికి 19.19.19 ద్రావణం 10 గ్రాములు ఒక లీటరు చొప్పున కలిపి 10-15 రోజుల వ్యవధిలో 2 సార్లు పిచికారీ చేయాలన్నారు. లేదా మల్టి-కె 10 గ్రాములు ం ఫిప్రొనిల్ 0.2 మిల్లి లిటర్లు లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలన్నారు.సూక్ష్మ పోషకాల లోపానికి సూక్ష్మ పోషకాలు అయినటువంటి ఆగ్రోమిన్ మ్యాక్స్ మరియు మల్టీ-కే (13.0.45) కలిపి పిచికారి చేసినచో పత్తి మొక్క యొక్క ఎదుగుదల మంచిగా ఉండి పంట దిగుబడి మంచిగా వస్తుందని తెలియజేశారు. అదేవిధంగా ప్రత్తి మొక్క ముదురు ఆకుల అంచులు పసుపు రంగులో మారి తర్వాత ఎర్రబడి రాలిపోతాయి, ఇది మెగ్నీషియం దాతులోపం, దీని నివారణకు లీటరునీటికి 10 గ్రాముల మెగ్నీషియం సల్ఫేట్ కలిపి పంటపై వారం పది రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారీ చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి దివ్య, వ్యవసాయ విస్తరణ అధికారులు శైలజ, రైతులు ముత్యాల పద్మ, మిర్యాల అమరేందర్ రెడ్డి, లింగారెడ్డి పాల్గొన్నారు.

ముదిరాజ్‌లను అణిచివేసేందుకు కుట్ర చేస్తున్న కేసీఆర్

- **ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోళ్ల కర్నాకర్‌ముదిరాజ్**

నవతెలంగాణ-సూర్యాపేట



తెలంగాణ రాష్ట్రంలో ముదిరాజ్‌లను అణిచివేసేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ కుట్ర చేస్తున్నారని ముదిరాజ్ మహా సభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోళ్ళ కరుణాకర్ ముదిరాజ్ అన్నారు.శనివారం స్థానిక గాంధీపార్కులో ఏర్పాటు చేసిన ముదిరాజ్‌ల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమ సమయంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే ఈటేల రాజేందర్ ఆధ్వర్యంలో కీలక పాత్ర పోషించినట్లు గుర్తు చేశారు. త్వరలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ముదిరాజ్ లకు ఎమ్మెల్యే టికెట్ లు కేటాయించకుండా ముదిరాజ్ లను విస్మరించిన సీఎం కేసీఆర్ కు తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి నేటి వరకు ముదిరాజ్ లను సీఎం కేసీఆర్ మోసం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఒక్క కేసీఆర్ తో రాలేదని 1200 మంది ఆత్మబలిదానం,సకల వర్గాలు కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ నేడు కొందరి చేతుల్లో బంది అయిందన్నారు. ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన బీసీలకు చట్ట సభలో సమాన ప్రాధాన్యత కల్పించడంలో బీఆర్ఎస్ పార్టీ, ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. తెలంగాణ ఉద్యమంలో ముందుంటి కోట్లాడిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలను నేడు కేసీఆర్ విస్మరిస్తున్నారని విమర్శించారు. అన్ని వర్గాలు కూడా కేసీఆర్ కు తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నాయన్నారు. ఇప్పటికైన సీఎం కేసీఆర్ ముదిరాజ్ లకు జనాభా దామాషా ప్రకారం 20 ఎమ్మెల్యే సీట్లు, 3 పార్లమెంట్ స్థానాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో గజ్వేల్, సిరిసిల్లా, సిద్దిపేటతో పాటు అన్ని నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలను ఐక్యం చేసి ఓడిస్తామన్నారు. ఈ సమావేశంలోముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కోల వనిత, పందిరి శ్రీనివాస్, మనముదిరాజ్ మహాసభ యువత రాష్ట్ర అధ్యక్షులు బొమ్మరగోని రాజు ముదిరాజ్, మేప జిల్లా అధ్యక్షులు కట్ల సైదులు, కోల కర్ణాకర్, యాటకారి మహేష్ ముదిరాజ్, కోదాడ నియోజకవర్గ అధ్యక్షులు మూసి శ్రీనివాస్ ముదిరాజ్, మూసి మట్టయ్య ఆత్మకూర్ ఎస్ మండల అధ్యక్షులు కృష్ణ ముదిరాజ్, పరమేష్, నాగయ్య, వెంకన్న, బైరబోయిన సైదులు, కే .సీతారాం, ఎన్. శేఖర్, పాండవుల కృష్ణ, పిట్టల నాగరాజు, చొప్పరి శోభన్, నీలం సురేష్, జిల్లాల కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ బ్లాక్ ఉపాధ్యక్షుడిగా సందీప్

పాలకవీడు : కాంగ్రెస్ నేరేడుచర్ల బ్లాక్ ఉపాధ్యక్షుడిగా, పాలకవీడు మండలానికి చెందిన వెచ్చ సందీప్‌ను నియమించినట్లు బ్లాక్ అధ్యక్షుడు సప్పిడి నాగిరెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు బ్లాక్ ఉపాధ్యక్షుడి నియామకం చేపడుతున్నట్టు తెలిపారు.. ఈ మేరకు నియామక పత్రం పత్రం అందజేసి మాట్లాడారు. పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్త కృషి చేయాలన్నారు.. అయన వెంట పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ చేయకపోతే బీజేపీని బొందపెడతాం

నవతెలంగాణ-చివ్వెంల

ఎస్సీ వర్గీకరణ చేయకపోతే తెలంగాణ రాష్ట్రంలో బిజెపిని బొంద పెడతామని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఎర్ర వీరస్వామి అన్నారు.మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఈ నెల 18 వ తేదీ నుంచి 22 వరకు జరిగే పార్లమెంట్ సమావేశాల్లోనే వర్గీకరణ బిల్లును ప్రవేశ పెట్టి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ శనివారం మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో 6 వ రోజు రిలే నిరాహార దీక్ష కొనసాగించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు యర్ర వీరస్వామి,మండల ఇన్‌చార్జి బొడ్డు విజయ్, మండల కన్వీనర్లు -చెరుకుపల్లి సతీష్,మొలుగూరి సునీల్, మండల నాయకులు కొంగల సతీష్,సిరపంగి లింగస్వామి , మొలుగూరి రాజు,బచ్చలి జ్యోతిబాబు, మొండి కత్తి లింగయ్య, బొల్లికొండ మహేష్, మొలుగూరి వెంకన్న, నాగరాజు, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడు మల్లారెడ్డి ఘననివాళి

నవతెలంగాణ-అర్వపల్లి

మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వర్ధమానుకోట గ్రామానికి చెందిన ఉపాధ్యాయులు సైరెడ్డి మల్లారెడ్డి శుక్రవారం సాయంత్రం మృతి చెందారు.ఆయన భౌతికాయంపై జడ్పిటిసి దావుల వీరప్రసాద్ యాదవ్ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. జిల్లా పరిషత్ ఉన్న పాఠశాలలో విద్యార్థుల సందర్శనార్థం ఆయన భౌతికదేహాన్ని ఉంచారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు జిల్లా ప్రసాద్ తోటి ఉపాధ్యాయులు పాఠశాలకు చిన్న విద్యార్థిని విద్యార్థులు భౌతిక దీపంపై పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన భౌతికదేహాన్ని సొంత గ్రామమైన వర్ధమానుకోటకు తీసుకెళ్లారు. వీరితో పాటు నివాళులు అర్పించిన వారిలో స్థానిక సర్పంచ్ బైరబోయిన సునీత రామలింగయ్య,ఎంపీటీసీ కనుకు పద్మ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడికి మాతృవియోగం

నవతెలంగాణ-సూర్యాపేటరూరల్

సూర్యాపేట మండలపరిధిలోని హనుమాతండాకు చెందిన బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ధరావత్ కరుణాకర్ మాతృ మూరిధరావత్ పింప్ల(70) శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందారు.వారి పార్థీవదేహానికి నివాళులర్పించి ఆంతిమయాత్రలో పాల్గొన్నారు.మృతి పట్ల జెడ్పీటీసీ జీడిభిక్షం, వైస్ఎంపీపీ రామసాని శ్రీనివాసనాయుడు సంతాపం తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మామిడి తిరుమలేష్,ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు ధరావత్ శంకర్‌నాయక్, హనుమతండా బీఆర్ఎస్ నాయకులు వెంకన్న, రవి, నారాయణ, గ్రామసర్పంచ్ కవిత, శంకర్‌నాయక్,ఎడ్లపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు మాజీ సర్పంచ్ కుంట్ల సుదర్శన్‌రెడ్డి, రాంరెడ్డి, ఉపసర్పంచ్ యాదగిరిరెడ్డి, పంతంగి శ్రీను, భీష్మా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ దీక్షకు కాంగ్రెస్ మద్దతు

నేరేడుచర్ల : ఈ నెల 18 నుండి 22 వరకు నిర్వహించే పార్లమెంట్ సమావేశంలో ఎస్‌సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి ఆమోదింపజేయాలని డిమాండ్ చేస్తూ పట్టణంలోని చౌరస్తా వద్ద ఎమ్మార్పీఎస్,ఎంఎస్ పి దీక్షలు శనివారం నాలుగవ రోజు చేరుకున్నాయి.ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొణతం చినవెంకటరెడ్డి పూలమాలలు వేసి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంజమురి పున్నయ్య, వుత్కురి సైదులు, వల్లదాసు శ్రీను, సిద్దపంగ నవీన్, రామకృష్ణ, సోములు, వెంకన్న, బిక్షం, మట్టయ్య, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల పట్ల ప్రభుత్వ మొండి వైఖరి వీడాలి



నవతెలంగాణ- నార్కట్‌పల్లి :గ్రామపంచాయతీ కార్మికులు మరో పోరాటానికి సిద్ధం కావా లి అని సిఐటియూ జిల్లా. కార్యదర్శి. చింతపల్లి బయన్న పేర్కొన్నారు. నార్కట్ పల్లి మండల గ్రామ పంచాయతీ. కార్మికులు. ఎంపీడీవో ఆఫీస్ ముందు ధర్నా చేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గత 34 రోజులు సమ్మె చేసిన సందర్భంగా. మంత్రి ఇచ్చిన హామీ మేరకు తాత్కాలికంగా సమ్మె విరమించారు . కానీ మంత్రి ఇప్పటివరకు. హామీలను పట్టించుకునే పరిస్థితి లేనందు అన్నారు. ఇప్పటికైనా . సమస్యలను పరిష్కరించాలని . డిమాండ్ చేశారు. లేనియెడల. సమ్మెకు పోయే పరిస్థితి వచ్చిందని . గ్రామపంచాయతీ కార్మికులు మరో పోరాటానికి సిద్ధం కావాలని. అవసరం అనుకుంటే. మళ్లీ సమ్మెకు పోయి పోరాటాలను ఉధృతము చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు అదేవిధంగా 27వ తారీకు జరిగే కలెక్టరేట్ ముట్టడికి అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొనాలనీ కోరారు ఈ కార్యక్రమంలో సిఐటి జిల్లా ఉపాధ్యక్షులు నరకుడు బిందెల నరసింహ మండల అధ్యక్షులు మంద ఎల్లయ్య బుచ్చి రాములు, కాశయ్య, పూలమ్మ, శ్యామల సిబ్బంది పాల్గొన్నారు

మునుగోడు: గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సిఐటియు మండల కన్వీనర్ వరికుప్పల ముత్యాలు మండిపడ్డారు . శనివారం మండలంలోని మండల పరిషత్ కార్యాలయం వద్ద గ్రామపంచాయతీ కార్మికులు ప్రభుత్వ మొండి వైఖరికి నిరసిస్తూ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎంపీడీవో భాస్కర్ కు అందజేశారు ఈ సందర్భంగా వరికుప్పల ముత్యాలు మాట్లాడుతూ గ్రామ పంచాయతీల లో పనిచేస్తున్న ఉద్యోగ కార్మికులందరికీ పిఆర్సి సిఫార్సులకు అనుగుణంగా ఇచ్చిన జీవో 60 ప్రకారం వేతనాలు పెంచాలని కార్మికులకు గుదిబండగా మారిన మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో గ్రామ పంచాయతీ కార్మికులు పారిశుద్ధ్యం నర్సరీ ,మంచినీటి,సరఫరా వీధి దీపాల నిర్వహణ, పన్నుల వసూలు,ఆఫీస్ నిర్వహణ తదితర కేటగిరీలలో ఎంతో కష్టపడి పనిచేస్తున్నారని వీరి పట్ల మాత్రం ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ ప్రదర్శిస్తోందని విమర్శించారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పల్లె ప్రగతి డంపింగ్ యార్డ్ తదితర కార్యక్రమాల్లో జీపి కార్మికులు కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం నియమించిన పి ఆర్ సి కమిటీ సిఫారసుల ప్రకారం జీవో నెంబర్ 60 ఇచ్చిందని దీనికనుగుణంగా కేటగిరీల వారీగా 15600 ,19500, 22750 వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సర్పంచ్, జడ్పిటిసి, ఎంపిటిసి లకు కూడా వేతనాలు పెంచిన ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులతో మాత్రం వెట్టిచాకిరి చేయిస్తుందని అన్నారు.మల్టీ పర్పస్ విధానం తీసుకొచ్చి సెలవులు పని గంటలతో నిమిత్తం లేకుండా బానిసలుగా పని చేయిస్తూ వేతనాలు పెంచకుండా ఉద్యోగ భద్రత లేకుండా వేధింపులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం వేతనాలు పెంపు ప్రకటన చేయకపోతే నిరవధిక సమ్మె చేస్తామని హెచ్చరించారు. మండల అధ్యక్షులు రెడ్డి మల్ల యాదగిరి, ప్రధాన కార్యదర్శి ఎర్రగోని లింగయ్య, కోశాధికారి నందిపాటి జలంధర్, పెద్దమ్మ, కొండోజు సత్యనారాయణ, మండలి శివశంకర్,అరుణ, సంపూర్ణ,అండాలు, సుజాత, దశరథ,లక్ష్మి,యాదయ్య,అంజయ్య, బిక్షం, మొదలగు గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

న్యాయవాద వృత్తిలో రాణించాలి

నవతెలంగాణ-నల్లగొండకలెక్టరేట్

న్యాయవాద విద్యను పూర్తి చేసుకున్న విద్యార్థులు న్యాయవాద వృత్తిలో రాణించాలని మహాత్మా గాంధీ యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ డాక్టర్ చొల్లేటి గోపాల కృష్ణ రెడ్డి సూచించారు. శనివారం స్థానిక మహాత్మా గాంధీ యూనివర్సిటీ పరిధిలోని అరోరా లీగల్ సైన్సెస్ ఇనిస్టూట్ లో 2015-16, 2016-17 బ్యాచ్ కు సంబంధించిన విద్యార్థులు యూనివర్సిటీ అధికారులు, కళాశాల యాజమాన్యం, కళాశాల ప్రిన్సిపాల్ సహకారంతో న్యాయవిద్యను పూర్తి చేసుకున్న సందర్భంగా మహాత్మా గాంధీ యూనివర్సిటీ లో పరువులు ఉన్నతాధికారులను కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ఎంజియూ వైస్ ఛాన్స్ లర్ డాక్టర్ చొల్లేటి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో న్యాయ విద్యకు మంచి డిమాండ్ ఉందన్నారు. అనంతరం విద్యార్థులు రిజిస్ట్రార్ డాక్టర్ కృష్ణారావు, ఓ ఎస్ డి, డాక్టర్ అల్వాల రవి, సి ఓ ఈ డాక్టర్ మిర్యాల రమేష్ ని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో న్యాయ విద్యార్థులు సురిగి వెంకటేశ్వర్లు గౌడ్, బొల్ల వెంకట్ ముదిరాజ్, కత్తుల విజయ్ కుమార్, తుమ్మలూరి వెంకటరెడ్డి, కేశ బోయిన శంకరయ్య ముదిరాజ్, జిట్ట నగేష్, లోడె విష్ణుమూర్తి, నిమ్మల వెంకట్ రెడ్డి, సంతి సురేష్ కుమార్, ఖమ్మంపాటి సైదయ్య, ఊట్కూరు సైదులు, రమావత్ రమేష్ నాయక్, భద్రంరాజు రవీందర్, పల్లా పరమేష్, బత్తిని కురుమయ్య, కే. బాలరాజు పాల్గొన్నారు.



నాంపల్లిని రెవెన్యూ డివిజన్ చేయాలి

నవతెలంగాణ-నాంపల్లి

నాంపల్లి మండలాన్ని రెవెన్యూ డివిజన్ చేయాలి అని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కుంభం కృష్ణారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. నాంపల్లి మండలాన్ని రెవెన్యూ డివిజన్ చేయడానికి అన్ని అర్హతలు కలిగి ఉందని పాత తాలూకా కేంద్రంగా ఉన్నటువంటి నాంపల్లి ఇప్పడమే సరైన న్యాయమని చండూరు రెవిన్యూ డివిజన్లో నాంపల్లి మండలాన్ని కలుపుద్దని అవసరమైతే దేవరకొండలోనే కొనసాగించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి, సిపిఐ మండల కార్యదర్శి సుదనబోయిన రమేష్, బిజెపి మండల అధ్యక్షుడు పూల వెంకటయ్య, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు గిరి రమ, గిరి స్వామి, పెద్దిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, గాదెపాక వేల్పాద్రి, కొండయ్య, హనుమంతు, సింగిల్ విండో డైరెక్టర్ బేల్కీ సత్తయ్య, డోలు దెబ్బ మండల్ నాయకులు పన్నాల మల్లయ్య, బి ఎస్ పి మండల నాయకులు పెరుమళ్ల రాంబాబు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బుషిపాక నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

నవతెలంగాణ-నాంపల్లి

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని మునుగోడు శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. మండలంలో రూ.4.35 కోట్లతో బీటీ రోడ్డు నిర్మాణానికి, 33 కెవి సబ్ స్టేషన్ ఏర్పాటుకు శంకుస్థాపన లిపంచాయతీరాజ్ సబ్ డివిజన్ ఆఫీస్ ప్రారంభించిన అనంతరం సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల రైతు బంధు సమితి కన్వీనర్ ఏడుదొడ్ల రవీందర్ రెడ్డి, దేవత్ పల్లి సర్పంచ్ కుందారపు రమేష్, ఎంపీటీసీ రామావత్ సుజాత, ముష్టిపల్లి సర్పంచ్ గుండాల అంజయ్య, ఎంపీటీసీ రమావత్ బుజ్జి, జిల్లా రైతుబంధు సమితి డైరెక్టర్ బొల్లంపల్లి వెంకటేశ్వర్లు, పంచాయతీరాజ్ డి ఈ రఘుపతి, ఏ ఈ సతీష్ రెడ్డి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కే శేషు కుమార్, ఎలక్ట్రిసిటీ కన్స్ట్రక్షన్ డి ఈ సుధీర్ కుమార్, ఏడీఈ సుజాత, ఏఈ బాల్ రెడ్డి, నాంపల్లి ఏ డి ఈ సాగర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గుమ్మడపు నరసింహారావు, ప్రధాన కార్యదర్శి కోరె యాదయ్య, రామాంజనేయులు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కుంభం కృష్ణారెడ్డి, మండల అధికార ప్రతినిధి పోగుల వెంకటరెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు మునగాల సుధాకర్ రెడ్డి, మాల్ మార్కెట్ డైరెక్టర్లు నడింపల్లి యాదయ్య పాల్గొన్నారు.

ప్రజా పోరాటాలకు నిరంతరం స్ఫూర్తి

నవతెలంగాణ-త్రిపురారం

తెలంగాణ సాయుధ పోరాట చరిత్ర నేటి ప్రజా పోరాటాలకు నిరంతరం స్ఫూర్తినిచ్చిందని ఎంసీపీఐయూ డివిజన్ కార్యదర్శి పోతుగంటి కాశి అన్నారు. శనివారం త్రిపురారం మండల కేంద్రంలో జరిగిన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల్లో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో. ఐ కే ఫ్ రాష్ట్ర అధ్యక్షులు వస్కుల మట్టయ్య ఎం సీ పి ఐ యూ జిల్లా కార్యదర్శి సైదమ్మ ,ఎంసిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు గోపి ,ఏ ఐ కే ఫ్ జిల్లా అధ్యక్షులు మోహన్ నాయక్ , ఎం సి పి ఐ యూ నాయకులు వస్కుల కిరణ్, రామంజి జ్యోతి ,గుడుగుంట్ల మారయ్య ,గడ్డి వీరయ్య ,వల్లమల్ల ఆశీర్వాదం పాల్గొన్నారు

పోలీస్ గ్రీవెన్స్ డే వాయిదా

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్

వినాయక చవితి సందర్భంగా ప్రతి సోమవారం నిర్వహించే పోలీస్ గ్రీవెన్స్ డే వాయిదా వేసి మంగళ వారం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ అపూర్వరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పిర్యాదు దారులు ప్రకటనను గమనించి సోమవారానికి బదులుగా మంగళవారం యస్.పి కార్యాలయానికి రావాలన్నారు.

వినాయక వేడుకల్లో నిబంధనలు పాటించాలి

నవతెలంగాణ- మర్రిగూడ

గణపతి నవరాత్రి ఉత్సవాలను నిబంధనలు పాటిస్తూ శాంతియుతంగా జరుపుకునేలా ప్రతి ఒక్కరు సహకరించాలని సర్కిల్ ఇన్స్పెక్టర్ నవీన్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాలలో ఏర్పాటు చేసే వినాయకుని మండపాలకు ఆయా శాఖల అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. మండపాలలో విద్యుత్ సరఫరా కోసం విద్యుత్ శాఖ అధికారుల అనుమతి తీసుకోవాలని కోరారు.

కానిస్టేబుల్‌ను నియమించాలని వినతి

నవతెలంగాణ- చిట్యాల టౌన్

చిట్యాలలో జాతీయ రహదారిపై నిత్యం జరుగుతున్న ప్రమాదాలను నివారించేందుకు ఒక పోలీసు కానిస్టేబుల్‌ను నియమించాలంటూ సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్యలు కోరారు. ఈ సందర్భంగా చిట్యాల ఎస్సై ఇరుగు రవికి శనివారం వినతి పత్రం అందజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ, మండల రూరల్ కార్యదర్శి అరూరి శ్రీను, మండల నాయకులు నారబోయిన శ్రీనివాసులు, శీలా రాజయ్య, రుద్రారపు పెద్దులు, ఆక్కెనపల్లి నాగయ్య, ఐతరాజు యాదయ్య, గోధుమగడ్డ మల్లారెడ్డి, మహిళా సంఘం నాయకురాలు జిట్ట రమాదేవి, జ్యోతి, లక్ష్మి పాల్గొన్నారు.

కైరళి పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ పట్టణంలోని బంగారుగడ్డలో గల కైరళి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో విద్యార్థులు శనివారం ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. పాఠశాల చెందిన విద్యార్థినీ విద్యార్థులు 60 స్టాల్స్ ను ఏర్పాటు చేసి వెజ్, నాన్ వెజ్ వంటకాలతో పాటు ఫ్రూట్ జ్యూస్ లను సైతం స్టాల్స్ లలో ప్రదర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ అహ్మద్ మాట్లాడుతూ ముఖ్య అతిథులుగా విచ్చేసిన కౌన్సిలర్ ఫర్హానా మోహిజ్, డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలు, బిఆర్ఎస్ నాయకులు వజ్రం, జనమైత్రీ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ మునీర్ లు హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు వరలక్ష్మి, రాజేష్, రేష్మ, రేణుక విజయలక్ష్మి, స్పోకెన్ ఇంగ్లీష్ టీచర్ మంజుల, రహేమున్నీసా, జ్యోస్నీ సరిత నవీన, జకీయా, రమాదేవి, సల్మా, నసీమా, అంజుమ్, ఇష్రాత్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ ధర్నాకు బీజేపీ మద్దతు

నవతెలంగాణ -పెద్దవూర

అంగన్వాడీ సమస్యలను పరిష్కారిష్కరించాలంటూ హాలియాలో గత ఆరు రోజులుగా అంగన్వాడీ టీచర్లు సమ్మె చేస్తున్నారు. ఇట్టి సమ్మెశిబిరాన్ని బీజేపీ కాంటెస్టెంట్ ఎమ్మెల్యే కంకణాల నివేదితరెడ్డి చేరుకొని వారికి మద్దతు తెలిపి వారి సమస్యలపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో హాలియా టౌన్ ప్రెసిడెంట్ నంద్యాల ప్రవీణ్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు, పునీత్, ఎస్సీ మోర్చ అధ్యక్షులు రాజేష్, అనిల్, ఇజాస్, రాకేష్, అంబటి మణెమ్మ ప్రసన్న లక్ష్మి పరవిన్, సుగుణమ్మ శాంతమ్మ, నారాయణమ్మ,యాదమ్మ తదితర అంగన్ టీచర్లు పాల్గొన్నారు.

మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ

నవతెలంగాణ-నాగార్జున సాగర్

నందికొండ మున్సిపాలిటీ హిల్ కాలనీ లోని మూడో వార్డు లో వినాయక చవితి సందర్భంగా మట్టితో తయారు చేసిన వినాయక విగ్రహాలను ఇంటింటికి కౌన్సిలర్ శిరీష మోహన్ నాయక్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో తయారు చేసిన విగ్రహాలను వాడి పర్యావరణాన్ని కలుషితం చేయొద్దని సూచించారు.ఈ కార్యక్రమంలో వారి వెంట భవాని, నవరత్నకుమారి,లక్ష్మి, నరసింహారావు(చిన్ని) మధుసూదన్,సూర్యలక్ష్మణ్, అనిల్ కుమార్,నాగమ్మ, లక్ష్మయ్య,రాములు మరియు మున్సిపాలిటీ సిబ్బంది నిరంజన్, రామారావు, శివ పాల్గొన్నారు.

ఘనంగా ఎస్‌డబ్ల్యూఎఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ నల్గొండ కలెక్టరేట్

ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ సిఐటియు 45వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఆ యూనియన్ నల్గొండ డిపో గౌరవాధ్యక్షులు సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య యూనియన్ జెండాను ఆర్టీసీ డిపో ముందు శనివారం ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రీజియన్ అధ్యక్షులు కందుల నరసింహ, డిపో కార్యదర్శి బోడ స్వామి, సీనియర్ నాయకులు ఎస్ కె. నన్నేసాహెబ్, హమాలీ ఫెడరేషన్ జిల్లా నాయకులు కత్తుల యాదయ్య, సిఐటియు జిల్లా నాయకులు గంజి నాగరాజు, రీజియన్ నాయకులు శ్యామ్ సుందర్, నరసింహయ్య, ఆర్టీసీ పోర్టర్స్ అధ్యక్షులు కట్టా శంకరయ్య గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

బాబు అరెస్టుపై కేసీఆర్ స్పందించకపోవడం బాధాకరం

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

టీడీపీ జాతీయాధ్యక్షుడు చంద్రబాబు నాయుడు అరెస్టుపై తెలంగాణ సీఎం కేసీఆర్ స్పందించకపోవడం బాధాకరమని నల్లగొండపార్లమెంటు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కసిరెడ్డిశేఖర్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. చంద్రబాబును ఏపీ సీఎం జగన్ అక్రమంగా అరెస్టు చేస్తే తెలంగాణ సీఎం కెసిఆర్ కనీసం ఖండించకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా జగన్ మోహన్ రెడ్డి చంద్రబాబు నాయుడు పై అక్రమ కేసులను ఎత్తివేసి ప్రజలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని లేనట్లయితే వచ్చే ఎన్నికల్లో ఆయనకు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ మండలం లెంకలపల్లి గ్రామానికి చెందిన పగిళ్ల సత్యనారాయణ కు 52000 రూపాయలు, కలిమెర యాదయ్యకు 28000 రూపాయలు, అయితగోని శ్రీలత భర్త బిక్షం కు 20000 రూపాయల సీఎం సహాయనిధి చెక్కులను శనివారం బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి అయితగోని వెంకటయ్య గౌడ్ ఆధ్వర్యంలో బాధితులకు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు రేణుకుంట్ల నరేందర్,బిఆర్ఎస్ నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

గ్రామసభ ద్వారా లబ్దిదారులను ఎంపిక చేయాలి

నవతెలంగాణ-తుంగతుర్తి

దళితబంధు పథకాన్ని పార్టీలకతీతంగా అర్హులను గ్రామసభ ద్వారా ఎంపిక చేయాలని బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కొండగడుపుల నవీన్, మండల అధ్యక్షులు కొమ్ము జయరాజులు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు దళిత బంధు పథకంలో అర్హులైన వారందరికీ దళిత బంధు పథకం వర్తింపజేయాలని కోరుతూ ధర్నా నిర్వహించారు .అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎంపీడీవో భీమ్ సింగ్ నాయక్ అందజేశారు .ఈ మేరకు ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజాధనాన్ని దుర్వినియోగ పరుస్తూ టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకే ఇస్తున్నారని ఆరోపించారు. గతంలో తిరుమలగిరి మండలంలో దళిత బంధు పైలట్ ప్రాజెక్టులో కొన్ని వేల కోట్ల స్కాం జరిగిందన్నారు . స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఒక ఛానెల్లో చెప్పారని గుర్తు చేశారు. దళిత బంధు బీఆర్ఎస్ కార్యకర్తలకే ఇవ్వడాన్ని వ్యతిరేకించారు. ప్రతి గ్రామంలో గ్రామసభ నిర్వహించి అర్హులను ఎంపిక చేయాలని బహుజన సమాజ్ పార్టీ తరపున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ తుంగతుర్తి మండల ప్రధాన కార్యదర్శి ఇడుమల శివకుమార్, బీఎస్పీ మండల కార్యదర్శి చింతకుంట్ల. ఆదిత్యా,మరికంటి లింగయ్య,మరికంటి నాగరాజు, పాల్వాయి రేణుక, చింతకుంట్ల మనమ్మ, మరికంటి నిర్మల, మిట్ట గడుపుల గోపాల్ పాల్వాయి పుల్లమ్మ పాల్గొన్నారు.

గణేశ్‌నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలి

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మండల ప్రజలు గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని మండల ఎస్సై వై.ప్రసాద్ మండల యువజనులకు, గణపతి నిర్వహణ సంఘాలకు పులుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలకు తిరుమలగిరి మండలంలో పటిష్టమైన పోలీసు భద్రత ఉంటుందని గణేష్ మండపాల నిర్వాహకులు పోలీసులకు సహకరించాలని, నియమ నిబంధనలు పాటించాలని గణేష్ మండపాల వద్ద డిజే లకు అనుమతి లేదని గణేష్ మండపాల, విగ్రహాల ఏర్పాటుకు ఆన్లైన్ లో అప్లై చేసుకోవాలని, గణేష్ మండపాల ఏర్పాటు స్థలం పబ్లిక్ స్థలం అయితే గ్రామపంచాయతీ మున్సిపాలిటీ తీసుకోవాలని ప్రైవేట్ స్థలం అయితే యజమానుల పర్మిషన్ తీసుకోవాలన్నారు. అదేవిధంగా విద్యుత్ శాఖ అనుమతి తీసుకోవాలన్నారు గణేష్ మండపాల వద్ద నిర్మాణ కమిటీ సభ్యులు ఉండాలన్నారు. ప్రతి రాత్రి ఇద్దరు లేదా ముగ్గురు గణేష్ మండపాల వద్ద ఉండాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులకు ఎప్పటికప్పుడు సహకరిస్తూ ఉండాలన్నారు.

అర్హులైన పేదలందరికీ సంక్షేమపథకాలు అందించాలి

నవతెలంగాణ-తుంగతుర్తి

రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం ప్రజా ఉద్యమాల ఫలితంగా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన మూలంగా గృహలక్ష్మి, బిసి బంధు, దళిత బంధు,డబల్ బెడ్ రూమ్,పథకాలను తీసుకురావడం జరిగింది అని సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలో న్యూడేమోక్రసి సబ్ డివిజన్ కార్యదర్శి బొడ్డు శంకర్ శనివారం అన్నారు. జిల్లాలో గృహలక్ష్మి పథకానికి 48752 మంది అర్హత సాధించినట్లు అధికారులు చెబుతున్నారు.కానీ నియోజకవర్గానికి 3000 ఇండ్లు ఇస్తే 12000 వేలు వస్తాయి. కానీ మిగతా 36752 మంది పరిస్థితి ఏమిటి అన్నారు. ఇవి కూడా అర్హులకు కాకుండా ఆర్థికంగా ఉన్నవారికి అధికార పార్టీ కార్యకర్తలకు ఇస్తున్నారు. పేదల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన పథకాలను అనర్హులకు ఇవ్వడం వలన పేదలు, పేదలుగా మిగిలిపోతున్నారు. అలాగే గ్రామాలలో గర్షణలు జరిగే ప్రమాదం ఉంటుంది. సంక్షేమ పథకానికీ కేటాయించిన నిధులు ప్రజలు చెల్లించన పన్నులే, కాబట్టి గృహలక్ష్మీ,బీసీ బంధు,దళిత బంధు, పథకాలను అర్హులైన ప్రజలందరికీ ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ పథకాలను అమలు చేసే దానిలో రాజకీయ నాయకుల జోక్యం లేకుండా అధికారులు చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పి డి ఎస్ యు సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పోలేబోయిన కిరణ్, డివిజన్ కార్యదర్శి సంపేట కాశయ్య , అరుణోదయ డివిజన్ అధ్యక్షులు తడకమళ్ల సంజీవ, కాశీం తదితరులు పాల్గొన్నారు.

సాయుధ పోరాట వారోత్సవాలను ప్రభుత్వమే నిర్వహించాలి

నవతెలంగాణ-తుంగతుర్తి

తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను తెలంగాణ ప్రభుత్వమే నిర్వహించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 11 నుంచి 17 వరకు సాయుధ పోరాట ఉత్సవాలలో భాగంగా ఈరోజు శనివారం నాడు తుంగతుర్తి నియోజకవర్గం లోని వెంపటి గ్రామంలో దాయం రాజిరెడ్డి గారి విగ్రహానికి సిపిఐ పార్టీ తుంగతుర్తి నియోజకవర్గ ఇన్చార్జి ఎల్లంల యాదగిరి గారితో కలిసి సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లుగారు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు మల్లేశ్వరి, జిల్లా రైతు సంఘం గౌరవాధ్యక్షులు మురగుండ్ల లక్ష్మయ్య, తుంగతుర్తి మండల కన్వీనర్ పాల్వాయి పున్నయ్య, తోట్ల ప్రభాకర్,రాజారాం,ఆకుల లింగయ్య, కోట రామస్వామి, కుటుంబ సభ్యులు దాయం సుజాత, ఝాన్సీ రాజిరెడ్డి, నాయకులు ఎండి ఫయాజ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి

నవతెలంగాణ-భువనగిరిరూరల్

విద్యాశాఖలో భాగంగా సమగ్ర శిక్షలో కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న ఒప్పంద ఉద్యోగులు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 16వ రోజుకు చేరగా శనివారం కోయ దొర వేషధారణతో కలెక్టర్ కార్యాలయం ముందు వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా జేఏసీ ప్రధాన కార్యదర్శి దొమ్మాట భాస్కర్ మాట్లాడుతూ గత 16 సంవత్సరాలుగా విద్యా శాఖలో క్రియాశీలకంగా పనిచేస్తున్న ఉద్యోగులకు కనీస వేతనం ఇవ్వకుండా నిర్లక్ష్యం చేసిందని ఈ నిర్లక్ష్య ధోరణి సరికాదన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని లేనిపక్షంలో శాంతియుతంగా నిరసన చేస్తున్న ఈ పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రంలో 2020 సంవత్సరంలో నియమించిన పిఆర్సి కమిటీ ఇచ్చిన నివేదికను అమలు చేయకపోవడం వల్ల సమగ్ర శిక్షలో పనిచేస్తున్న ఒప్పంద ఉద్యోగులకు అతి వేతనాలు అందుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్లానింగ్ అప్రూవల్ బోర్డ్ ప్రకారం ప్రతి సంవత్సరం వేతనంలో పెరుగుదల ఉన్న సమగ్ర శిక్ష ఉద్యోగులకు కడుపునిండేదనీ తెలంగాణ ప్రభుత్వంలో అటు పీఆర్సీ కమిటీ నివేదిక అమలకు నోచుకోక ఇటు పిఏబి ప్రకారం జీతాలు పెరగక కుటుంబాలను సాదుకోలేని స్థితిలో సమగ్ర శిక్ష ఉద్యోగులు ఉద్యమ బాట పట్టారన్నారు.ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం యాదాద్రి జిల్లా కమిటీ నాయకులు శ్రావణ్, రవి, స్వామి, ప్రసాద్, తిరుపతి, యాదగిరి, మోహనా చారి, శ్రీనివాస్ కవిత, చైతన్య సునీత లు పాల్గొన్నారు.

చంద్రబాబునాయుడు క్షేమం కోసం పూజలు

నవతెలంగాణ-రామన్నపేట

తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు క్షేమంగా ఉండాలని త్వరగా విడుదల కావాలని కోరుతూ మండలంలోని వెల్లంకి టిడిపి గ్రామ శాఖ ఆధ్వర్యంలో శనివారం గ్రామంలోని శివాలయంలో తెలుగుదేశం నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ రైతు సంఘం రాష్ట్ర నాయకులు తాళ్లపల్లి సత్తిరెడ్డి మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును అక్రమంగా అరెస్ట్ చేసి, ఇబ్బందులకు గురి చేయడం సరికాదన్నారు. ఇప్పటివరకు ఎలాంటి మచ్చలేని నాయకుడు, దేశ రాజకీయాలను శాసించే అధినాయకుడు ఆరోగ్యంగా ఉండాలని, త్వరగా బయటికి రావాలని శివుడికి పూజలు చేసినట్లు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోచబోయిన నర్సింహా, నకిరేకంటి గణేష్, పోచబోయిన మల్లేష్, కాట్రేగు సంజీవ, తాటిపముల రాజుగౌడ్, కుర్మా మహేందర్, గణేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు యూరియా పంపిణీ చేయాలి

నవతెలంగాణ-వలిగొండ రూరల్

వలిగొండ మండలంలోని వ్యవసాయ కోఆపరేటివ్ సొసైటీ యూరియా కేంద్రంలోని యూరియా నిల్వలను జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి. వీరారెడ్డి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా యూరియా పంపిణీ చేయాలని, యూరియా నిల్వ పంపిణీ పై జాగ్రత్తలు తీసుకోవాలని, కొరత లేకుండా ముందస్తు చర్యలతో సిద్ధంగా ఉండాలని వ్యవసాయ అధికారి అంజని ని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ పి. శ్రీనివాసరెడ్డి, వలిగొండ సొసైటీ చైర్మన్ సుర్కంటి వెంకట్ రెడ్డి, ఏఈఓ మల్లేష్, సీఈఓ అమరేందర్ ఉన్నారు.

సెక్రెటరీ చంద్రశేఖర్ సేవలు ప్రశంసనీయం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ సెక్రెటరీగా కూర. చంద్రశేఖర్ గత రెండున్నర సంవత్సరాలుగా మార్కెట్లో రైతులకు సేవలు చేయడం ప్రశంసనీయమని ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ మోత్కుపల్లి జ్యోతి ప్రవీణ్ అన్నారు. ఆలేరు మార్కెట్ కమిటీ కార్యాలయంలో శనివారం పదోన్నతిపై ఖమ్మం జిల్లా , మధిర కి బదిలీపై వెళ్తున్న సెక్రటరీ చంద్రశేఖర్ ని, మార్కెట్ కమిటీ సభ్యులు శాలువా ,పూలమాలలతో ఘనంగా సన్మానించారు. సందర్భంగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోరెడ్డి. శ్రీనివాస్, మార్కెట్ డైరెక్టర్లు పాషికంటి. శ్రీనివాస్,పత్తి. వెంకటేష్,కుండె.సంపత్, భూసాని. వెంకటేష్, మోతీరాం, పాలకవర్గ సభ్యులు, రైతు నాయకులు జూకంటి. ఉప్పలయ్య నంద. ఐలయ్య, మార్కెట్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆలేరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని ధర్నా

నవతెలంగాణ-రాజపేట

ఏడెనుకాల ఉన్న ప్రాంతాలు రెవెన్యూ డివిజన్‌లుగా ఏర్పడుతుంటే,ఎన్నో ఏళ్లుగా ఆలేరును రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయలేదని, వెంటనే చేయాలని కోరుతూ శనివారం రాజపేట ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి రెవెన్యూ డివిజన్ సాధన కమిటీ ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.అనంతరం గాంధీ సెంటర్‌లో నిరసన తెలిపారు.ఈ కార్యక్రమంలో ో జర్నలిస్టుల మండల అధ్యక్షులు ఉప్పల రమేష్ ,రేగు శ్రీశైలం,బండి సిద్ధులు, చీర మహిపాల్, యూసాప్, కంకల మల్లేష్, శంకర్, ఎర్ర మల్లేష్, నీలం అర్జున్, కుండె నాగరాజు, నవీన్ ప్రశాంత్, మన్యం కిష్టయ్య, ఆలేరు రెవెన్యూ డివిజన్ సాధన పోరాట కమిటీ కన్వీనర్ పసుపునూరి వీరేశం కో కన్వీనర్ మెరిగాడు చంద్రశేఖర్, ,బేజాడి కుమార్ , నీలం వెంకటస్వామి,ఎస్డి సలీం, కళ్లెపు అడవయ్య, తుంగ కుమార్, పద్మ సుదర్శన్, బాంబే రవి, మెరిగాడి శ్రీశైలం, కామిటికారి అశోక్ ,సముద్రాల సత్యం తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన బిల్లులు వెంటనే చెల్లించాలి

చౌటుప్పల్‌రూరల్:స్థానిక ఎంపీడీవో కార్యాలయం ముందు మధ్యాహ్న భోజన వంట కార్మికులు శనివారం రిలే నిరాహార దీక్షలు చేపట్టారు.మధ్యాహ్న భోజన వంట కార్మిక మండల అధ్యక్షురాలు యు.వరలక్ష్మి మాట్లాడుతూ మాకు గతంలో ఈఎస్ఐ, పీఎఫ్ ఇస్తానని ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్.మంజుల,డి.మమత,అనిత, విజయ,శోభ,సంధ్యారాణి,రుక్మిణి పాల్గొన్నారు.

ఛలో తుక్కుగూడా

భువనగిరి:మహేశ్వరం నియోజకవర్గంలోని తుక్కుగూడలో రాజీవ్‌గాంధీ ప్రాంగణంలో పది లక్షల మంది జనంతో నిర్వహిస్తున్న విజయభేరి బహిరంగ సభను విజయవంతం చేయాలని భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి పంజాల రామాంజనేయులు గౌడ్ పిలుపునిచ్చారు. శనివారం భువనగిరి పట్టణంలోని పార్టీ కార్యాలయం ఇందిరా భవన్ లో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ చేతుల మీదుగా రాబోవు కాంగ్రెస్ ప్రభుత్వంలో చేయబోయి పథకాలను కార్యక్రమాలను ఐదు గ్యారంటీ స్కీములను విడుదల చేయనున్నామన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బర్రె జహంగీర్, ఎలిమినేటి కృష్ణారెడ్డి, బండారు ఆగమయ్య గౌడ్, శ్రీనివాస్ గౌడ్, దర్గాయి హరిప్రసాద్, గోద రాహుల్, పాల్గొన్నారు.

భూవివాదంలో వ్యక్తిపై గొడ్డలితో దాడి

- ప్రాణాపాయ స్థితిలో ఆస్పత్రికి తరలింపు

నవతెలంగాణ-నాంపల్లి

భూవివాదంలో ఒక వ్యక్తిపై గొడ్డలితో దాడి చేసిన ఘటన నాంపల్లి మండలంలోని చిట్టెంపహాడ్ గ్రామంలో శనివారం జరిగింది. గ్రామస్తులు తెలిపిన సమాచారం ప్రకారం చిట్టెంపహాడ్ గ్రామానికి చెందిన బుషిపాక సంజీవ అనే వ్యక్తికి అదే గ్రామానికి చెందిన ముమ్మడి రవీందర్ రెడ్డి అనే వ్యక్తికి కేవలం 15 గుంటల భూమికి సంబంధించిన వివాదం నెలకొన్నది. అట్టి భూమి బుసిపాక సంజీవ పేరుతో ఉండడంతో అట్టి భూమికి ఫెన్సింగ్ ఏర్పాటు చేయడానికి కడీలు తీసుకొని కూలీలతో కలిసి వెళ్ళాడు. ఫెన్సింగ్ కడీలు పాతడానికి ప్రయత్నిస్తుండగా ముమ్మడి రుక్మారెడ్డి కుమారుడైన రవీందర్ రెడ్డి కూలీలతో ఘర్షణ పడుతుండగా సంజీవ నివారించే ప్రయత్నం చేయగా తీవ్ర కోపంతో రగిలిపోతున్న అతను తన చేతిలో ఉన్న మారణాయుధంతో ఒక్కసారిగా మెరుపు వేగంతో సంజీవ గొంతుపై దాడి చేశారు. ఒక్కసారిగా దాడి జరగడంతో అక్కడ ఉన్న కూలీలకు ఏమి చేయాలో తెలియకుండా పోయింది. ప్రాణాపాయ స్థితిలో ఉన్న అతనిపై మరోసారి దాడి చేసి హతమార్చడానికి ముమ్మడి రవీందర్ రెడ్డి మారణాయుధంతో ప్రయత్నిస్తుండగా పక్కనే ఉన్న కూలీలు అతని వద్ద ఉన్న ఆయుధాన్ని తొలగించే ప్రయత్నంలో గ్రామానికి చెందిన మరో ఇద్దరికి గాయాలయ్యాయి. దాడి చేసిన వ్యక్తి దగ్గరలో ఉన్న అతని నివాసానికి వెళ్లిపోవడం జరిగింది. సంఘటన సమాచారం తెలుసుకున్న గ్రామస్తులు కొందరు తీవ్రంగా గాయపడి రక్తస్రావం లో ప్రాణాపాయ స్థితిలో ఉన్న సంజీవను వెంటనే మాల్ కేంద్రంగా ఉన్న పీపుల్స్ హాస్పిటల్ కు తరలించారని తెలిసింది. ఈ విషయంపై నాంపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ వివరణ:

నాంపల్లి మండలంలోని చిట్టెంపాడు గ్రామానికి చెందిన బుషిపాక సంజీవ పై అదే గ్రామానికి చెందిన ఒక వ్యక్తి దాడి చేయగా తీవ్రంగా గాయపడిన అతన్ని బంధువులు యాచారం మండలంలోని మాల్ పీపుల్స్ హాస్పిటల్ కి చేర్చి ప్రథమ చికిత్స అందించారని నాంపల్లి సిఐ అనంతుల నవీన్ కుమార్ తెలిపారు. తాను ఆసుపత్రికి వెళ్లి విచారించడం జరిగిందని, భార్యా పిల్లలతో మాట్లాడామని ఇప్పటివరకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని, మెరుగైన చికిత్స కోసం హైదరాబాదులోని హస్తినాపురంలో గల మమత హాస్పిటల్ కు తరలించి చికిత్స అందజేస్తున్నారని ఆయన తెలిపారు. సంఘటనపై ఫిర్యాదు తీసుకొని దర్యాప్తు చేసి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకుంటామని సీఐ నవీన్ కుమార్ వివరించారు.

మట్టి వినాయకుల పూజిద్దాం-పర్యావరణాన్ని కాపాడుదాం

నవతెలంగాణ-భూధాన్‌పోచంపల్లి

పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయకులను పూజించాలని ఎంపీడీవో బాలశంకర్ అన్నారు.శనివారం పురపాలక కేంద్రంలోని శాంతినికేతన్ పాఠశాలకు చెందిన విద్యార్థులు మట్టి వినాయకులను తయారుచేసి వినాయక విగ్రహాలను ప్రభుత్వ కార్యాలయాలు మండల పరిషత్ కార్యాలయం,తహసీల్దార్ కార్యాలయం, పోలీస్‌స్టేషన్, మున్సిపల్, విద్యుత్ కార్యాలయాలతో పాటు చుట్టుపక్కల వారికి అందజేశారు.ఈకార్యక్రమంలో కరస్పాండెంట్ ప్రధానోపాధ్యాయులు ఎడ్ల తిరుమలరెడ్డి కటిక రెడ్డి దామోదర్ రెడ్డి ఉపాధ్యాయులు శ్యామల లలిత సుధా సంధ్య శారద రవళి అంకిత సునీత సంతోష. విద్యార్థులుచందన బన్నీ తేజస్విని. లాస్య అక్షయ చందు ఫణిందర్.తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజాదర్బార్

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నామని, రాష్ట్ర ప్రభుత్వ విప్పు ,ఆలేరు శాసన సభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు.ఆలేర్ పట్టణంలో శనివారం క్యాంపు కార్యాలయం ఆవరణలో ప్రజాధర్బార్ నిర్వహించారు. నియోజకవర్గం లోని పలు గ్రామాల నుండి వచ్చిన వినతులను స్వీకరించి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ, సంబంధిత అధికారులను ఆదేశించారు.లబ్ధిదారులకు ప్రోసిడింగ్ పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలేరు పురపాలక సంఘం చైర్మన్ వస్పరి. శంకరయ్య, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేశం, వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శనివారం కార్మికులు తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాలుగు రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం స్పందించకపోవడం దురదృష్టకరమన్నారు. గత ఎనిమిది నెలలుగా పెండింగ్లో ఉన్న వేతనాలను చెల్లించాలన్నారు. మధ్యాహ్న భోజనం ఖర్చులు, జీతాలు చెల్లించడంలో ప్రభుత్వం చేస్తున్న నిర్లక్ష్యానికి నిరసనగా నాలుగు రోజుల నుంచి సమ్మె చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మధ్యాహ్నం భోజన కార్మిక సంఘం నాయకులు మంజుల,అనిత,లింగమ్మ,వరలక్ష్మి,మమత, విజయ,శోభ,సంధ్యారాణి సమన్వయ సమితి చైర్మెన్ కొల్పుల్లఅమరేందర్, రాజు,ప్రిన్సిపాల్ శ్వేతారెడ్డి, అశోక్ పాల్గొన్నారు.